వాసంత్ గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ | : fb.com/vaartha

9-8-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 191 పేజీలు: 10+4 వెల: 6.50

epaper.vaartha.com WWW.VAARTHA.COM

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam


# రాజధానిలో ఛార్లెస్ స్క్వాబ్

## కొత్తగా టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు

## డల్లాస్‌లో సిఎం రేవంత్‌రెడ్డితో కంపెనీ ప్రతినిధుల చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు8:** ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్క్వాబ్ కంపెనీ హైదరాబాద్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. భారత్‌లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం విశేషం. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి,మంత్రి శ్రీధర్‌బాబుతో ఈ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటీవ్‌లు డెన్నిస్ హోవార్ట్,రామ బొక్కా సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు.తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు చార్లెస్ స్క్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించినట్లు తెలిపింది. ఈ కంపెనీ

>>2



డల్లాస్‌లో చార్లెస్ స్క్వాబ్ ప్రతినిధులను సన్మానిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు



# హాకీలో కాంస్యం గెలిచిన భారత్

## స్పెయిన్‌పై 2-1 తేడాతో విజయం

## రెండు గోల్స్‌తో కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌సింగ్ కీలక పాత్ర

## హాకీ జట్టుకు ప్రధాని మోడీ, పంజాబ్ సిఎం అభినందనలు

## భారత్‌కు లభించిన నాలుగో పతకం

**పారిస్, ఆగస్టు 8:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టు కాంస్య పతకం సాధించింది. గురువారం జరిగిన కాంస్యపతక పోరులో 2-1తో స్పెయిన్‌పై గెలుపొందింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్‌సింగ్ (30వ నిమిషం, 33వ నిమిషం)రెండు గోల్స్ చేసి భారత్ విజయంలో

>>2

## రెజ్లర్ పంఘాల్‌పై మూడేళ్లు నిషేధం

అక్రెడిటేషన్ వివాదంపై భారత్‌కు రావాల్సిందిగా ఆదేశించిన ఐఓఎ

ఆటలో



అభిలాష బిస్త్



శ్రీనివాస్‌రెడ్డి



శివధర్‌రెడ్డి



షికా గోయల్



సౌమ్యమిశ్రా

# ఐదుగురు ఐపిఎస్‌లకు డిజిలుగా పదోన్నతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు8:** తెలంగాణ పోలీస్ శాఖలో సీనియర్ అధికారులు పదోన్నతులు పొందారు. ఐదుగురు సీనియర్ ఐపిఎస్ అధికారులకు డీజీ హోదా లభించింది. అదనపు డీజీలుగా ఉన్న సీనియర్ ఐపిఎస్ అధికారులు శివధర్‌రెడ్డి,సౌమ్యమిశ్రా,షికా గోయల్,అభిలాష బిస్త్, కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డిలకు ప్రభుత్వం డీజీలుగా పదోన్నతి కల్పించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేరుతో గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ బి.శివధర్‌రెడ్డితో పాటు సీఐడీ చీఫ్ షికా గోయల్,జైళ్ల శాఖ చీఫ్ సౌమ్య మిశ్రా, తెలంగాణ పోలీస్ అకాడమి డైరెక్టర్ అభిలాష బిస్త్ అవే స్థానాల్లో కొనసాగుతారని ఆదేశాల్లో సిఎస్ పేర్కొన్నారు. వీరంతా పదోన్నతులు పొందిన తర్వాత ఆవే స్థానాల్లో బాధ్యతలు తీసుకున్నారు. ఇంటెలిజెన్స్ డీజీగా బాధ్యతలు తీసుకున్న తర్వాత బి.శివధర్‌రెడ్డి

>>2

# వక్ఫ్ బిల్లు జెపిసికి..

## సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన ఇండియా కూటమి పార్టీలు

## ఉభయ సభల్లో భారీగా నిరసనలు

## సచార్ కమిటీ నివేదిక మేరకే సవరణలు: మంత్రి కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** వక్ఫ్ చట్టాల్లో కీలకమార్పులు తెచ్చేందుకు రూపొందించిన సవరణ బిల్లుపై గురువారం లోక్‌సభ, రాజ్యసభల్లో భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఇండియా కూటమి పార్టీలన్నీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించడంతో చివరకు ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపిస్తామని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఈబిలుపై విపక్షాలనుంచి తీవ్రనిరసన వ్యక్తం అయింది. దీనిపై సభలో చర్చను ప్రారంభించారు. ఈ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, మతపరమైన విభజనకు దారితీస్తుందని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ముస్లింల ఆస్తుల్ని లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనిని తాము అంగీకరించేదే లేదని ఇండియా కూటమినేతలు మండిపడ్డారు. విపక్షాల ఆరోపణలను మంత్రి కిరణ్ రిజిజు తోసిపుచ్చారు. సచార్ కమిటీ నివేదిక మేరకు బిల్లును రూపొందించాం. బిల్లుపై దేశవ్యాప్తంగా సంప్రదింపులు జరిపామని, దీనివల్లమతపరమైన స్వేచ్ఛకు ఎలాంటి ఆటంకం ఉండదని, ఇతరుల హక్కుల హరిస్తున్నదనే ప్రశ్న

>>2

బంగ్లా తాత్కాలిక సారథిగా యూనస్ ప్రమాణం

2లో

బెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్ కన్నుమూత

5లో

జపాన్‌లో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు జారీ

7లో






డల్లాస్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులు

# రాజధానిలో ఛార్లెస్ స్క్వాబ్

>> విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్శించనుంది.

**ఇప్పటి వరకు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు కుదిరిన ఒప్పందాలు 10**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం అమెరికా పర్యటన విజయవంతంగా సాగుతోంది. ఈ మేరకు పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఆగస్టు 8వ తేదీ వరకు(ఇప్పటి వరకు) కుదిరిన ఒప్పందాలు 10 వరకు ఉన్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. కాగ్నిజెంట్: అమెరికా తర్వాత హైదరాబాద్‌లో అతిపెద్ద క్యాంపస్ ఏర్పాటుకు సన్నద్ధం, దాదాపు 15000 ఉద్యోగాలు లభించే అవకాశాలు, వాల్ష్ కార్రా హోల్డింగ్స్: డబ్ల్యుఈ-హబ్‌లో 5 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టగా, అభివృద్ధి చెందుతున్న తెలంగాణ స్టార్టప్‌లలో 100 మిలియన్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు. ఆర్సీసియం: దాదాపు 500 హై-ఎండ్ టెక్ ఉద్యోగాలు ఇచ్చేందుకు సన్నద్ధం, స్వచ్ఛ్ బయో: రూ.1000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంఓయు, 500 మందికి ఉద్యోగాలు లభ్యం, ట్రైజిన్ టెక్నాలజీస్: హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ డెవలప్‌మెంట్, డెలివరీ సెంటర్, దాదాపు 1000 ఉద్యోగాలు లభ్యం, హెచ్‌సిఏ హెల్త్‌కేర్: నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటు, కార్నింగ్: హైదరాబాద్‌లో గ్లాస్ ట్యూబింగ్ ఫెసిలిటీ కేంద్రంలో వచ్చే ఏడాదిలో (2025) వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం, వరల్డ్ బ్యాంక్: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం, సహకారం అందించేందుకు వరల్డ్ బ్యాంక్ ముందుకు వచ్చింది. వివింట్ ఫార్మా: హైదరాబాద్‌లో రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. దాదాపు 1000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. చార్లెస్ స్క్వాబ్: హైదరాబాద్‌లో భారత దేశంలోనే మొదటి టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు అమెరికాలో సిఎం రేవంత్ రెడ్డి బృందంతో ఒప్పందం కుదుర్చుకుంది.

**నేటి నుంచి కాలిఫోర్నియాలో పర్యటనలు**

ఇప్పటి వరకు న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, డల్లాస్, టెక్సాస్ ప్రాంతాలలో సిఎం రేవంత్‌రెడ్డి బృందం పర్యటనలు విజయవంతంగా ముగించుకున్నారు. ఇప్పుడు కాలిఫోర్నియా ప్రాంతంలోకి అడుగు పెడుతున్నారు. అక్కడ పలు పెద్ద కంపెనీల సీఈవోలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు సాధించేందుకు పలు ఒప్పందాలు చేసుకోనున్నారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకారం పొందడంతో పాటు, రాష్ట్రంలో ఫార్మా, టెక్నాలజీస్ రంగంలో పెట్టుబడులు సాధించే లక్ష్యంగా ఆయన అమెరికాలో పర్యటిస్తున్నారు.

**డల్లాస్‌లో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి**

డల్లాస్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ నివాళులు అర్పించారు. ఆయనతో మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు.

## కాలిఫోర్నియాలో సిఎం రేవంత్‌కు ఘన స్వాగతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు8:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు బృందానికి అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో ఘనస్వాగతం లభించింది.

హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అక్కడి పెట్టుబడిదారులను, వాణిజ్య బృందాలను సిఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించనుంది. ఈమేరకు సిలికాన్ వ్యాలీలో పలు పెద్ద కంపెనీల ప్రతినిధులతో రెండు, మూడు రోజుల పాటు అక్కడే ఉండి చర్చలు, సమావేశాలు నిర్వహించనున్నారు.

## హాకీలో కాంస్యం గెలిచిన భారత్

>> కీలకపాత్ర పోషించాడు. దీనితో ఈ ఒలింపిక్స్‌లో భారత పతకాల సంఖ్య నాలుగుకు చేరింది. తొలి క్వార్టర్స్‌లో ఇరుజట్లు గోల్ చేయలేకపోయాయి. రెండో క్వార్టర్ ఆరంభంలో 18వ నిమిషం స్పెయిన్ ఆటగాడు మార్క్ మిరల్లెస్ పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చాడు. దీనితో ఆజట్టు ఆధిక్యంలోకి వెళ్లింది. 29వ నిమిషంలో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. దానిని హర్మన్‌ప్రీత్‌గోల్‌గా మలిచేందుకు ప్రయత్నించినా స్పెయిన్ గోల్‌కీపర్ అడ్డుకున్నాడు. వెంటనే మరో పెనాల్టీ కార్నర్ లభించగా భారత్ సద్వినియోగంచేసుకుంది. ఈసారి హర్మన్‌ప్రీత్ ఎలాంటి పొరపాటుచేయకుండా బంతి గోల్‌పోస్ట్‌లోకి పంపి స్కోరును 1-1తో సమం చేసాడు. మూడో క్వార్టర్ మొదలైన కాసేపటికే పెనాల్టీ కార్నర్‌తో హర్మన్‌ప్రీత్ మరో గోల్‌చేసాడు. దీనితో భారత్ 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింద. ఇ తర్వాత మూడు పెనాల్టీ కార్నర్‌లు సాధించినా ఇండియా వాటిని గోల్స్‌గామలచలేకపోయింది. మ్యాచ్ మరో నిమిషంలో ముగుస్తుందనడా స్పెయిన్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. భారత గోల్‌కీపర్ శ్రీజేష్ దానిని అద్భుతంగా అడ్డుకున్నాడు. 60వ నిమిషంలో ప్రత్యర్థికి మరో పెనాల్టీకార్నర్‌రాగా సద్వినియోగం చేసుకోలేదు. ఒలింపిక్స్‌లో 52ఏళ్ల తర్వాత భారత్ వరుసగా రెండు కాంస్యపతకాలు సాధించింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లోను భారత్ కాంస్యం గెలిచింది. అంతకుముందు 1968, 1972లో టీమిండియా కంచుపతకం సాధించిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌తో అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపుపలికిన శ్రీజేష్ భారత్ గెలిచిన అనంతరం ఉద్వేగానికి లోనయ్యాడు. ఆనందంతో గోల్‌పోస్టు ఎక్కి సంబరాలు చేసుకున్నాడు. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌సింగ్ ఆతడిని తన భుజాలపై ఎత్తుకునిమైదానం అంతా కలియతిరిగాడు. ఇతర ఆటగాళ్లుకూడాశ్రీజేష్‌ను అభినందించారు. కాగా గెలిచిన టీమిండియా జట్టును ప్రధాని నరేంద్రమోడీ అభినందించారు. భారత్‌ప్రతిష్టను ఇనుమడింపచేసారన్నారు. పంజాబ్‌ముఖ్యమంత్రి కాంస్యం గెలిచిన హాకీ టీమ్‌కు 50 లక్షల నగదు రివార్డును ప్రకటించారు.

## ఐదుగురు ఐపిఎస్‌లకు డిజిలుగా పదోన్నతులు

>> గవర్నర్ జిష్ణుదేవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకు ముందుమ పదోన్నతులు పొందిన వారంతా డిజిపి డాక్టర్ జితేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## బంగ్లా తాత్కాలిక సారథిగా యూనస్ ప్రమాణం

**ఢాకా, ఆగస్టు 8:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం కొలువుదీరింది. ప్రభుత్వ సారథిగా నోబెల్ పురస్కార గ్రహీత మహ్మద్ యూనస్(84) ప్రమాణస్వీకారంచేసారు. అధ్యక్ష కార్యాలయం బంగభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దేశ అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్ యూనస్‌తో ప్రమాణంచేయించారు. రిజర్వేషన్లపై విద్యార్థులు నిరసనలు హింసాత్మకంగా మారడం, సైనిక పాలన చేపట్టడం షేక్ హసీనా దేశం వీడి వెళ్లిన తర్వాత తాత్కాలికప్రభుత్వం ఏర్పాటుకు అనుగుణంగా అడుగులు పడ్డాయి. ముందురోజు అర్థరాత్రి ఫ్రాన్స్ నుంచి ఢాకాకు చేరుకున్న యూనస్ అధ్యక్ష కార్యాలయానికి వెళ్లడంప్రమాణ స్వీకారంచేయడం చకచకా జరిగిపోయాయి. చిట్టగాంగ్‌లో 1940లో జన్మించినయూనస్ ఒక సామాజిక కార్యకర్త, బ్యాంకర్, ఆర్థికవేత్త, 2012నుంచి 2018వరకూ స్కాట్లాండ్‌లోని గ్లాస్కో కాలెడోనియన్ విశ్వవిద్యాలయానికి కులపతిగా ఉన్నారు. చిట్టగాంగ్ వర్సిటీలో ఆర్థికశాస్త్ర ఆచార్యునిగాపనిచేసారు. పేదల అభ్యున్నతికోసం మైక్రోఫైనాన్స్ బానయంక్ ద్వారా లక్షలమంది ప్రజలను పేదరికంనుంచి బయటపడేసిన ఘనత సాధించారు. అందుకుగాను 2006లో నోబెల్ శాంతిబహుమతి అందుకున్నారు. హసీనా సర్కారుతో ఘర్షణపడినందున ఆయనపై డజన్లకొద్దీకేసులు నమోదయ్యాయి. ఒకే కేసులో ఆరునెలల జైలుశిక్ష పడింది. ఆయనతోపాటు తాత్కాలికప్రభుత్వంలో 16 మందిని సలహా మండలికి నియమించారు. సలాహ్ ఉద్దీన్ అహ్మద్, ఆశిఫ్‌నజ్రుల్, అదిలుర్ రెహమాన్‌ఖాన్; హసన్ ఆరిఫ్, తౌహీద్ హుస్సేన్, సైదా రిజ్వానా హసన్, మహ్మద్ నహీద్ ఇస్లామ్, ఆసిఫ్ మహ్మద్, బ్రిగేడియర్ జనరల్ ఎం శఖావత్ హుస్సేన్, సుప్రదీప్ చక్మా, ఫరీదా అఖ్తర్, బిధన్‌రంజన్‌రాయ్, ఎఎఫ్‌ఎం ఖలీద్ హసన్, నూర్‌జహాన్ బేగమ్, షర్మిన్‌ముర్షిద్, ఫరూక్ ఈ ఆజమ్‌లను సలహా మండలి సభ్యులుగా ఎంపికచేసారువీరు కూడా గురువారం ప్రమాణస్వీకారాలుచేసారు.



ప్రమాణం అనంతరం యూనస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దేశ అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్



గురువారం తిరువనంతపురంలో కేరళ సిఎం పినరయ్ విజయన్‌కు వయనాడ్ బాధితుల సహాయార్థం కోటి రూపాయల చెక్కును అందజేసిన మెగాస్టార్ చిరంజీవి

# వక్ఫ్ బిల్లు జెపిసికి..

>> ఉత్పన్నం కానేకాదన్నారు. ఇప్పటివరకూ హక్కులులేనివారికి ఈబిల్లుతోప్రయోజనం కలుగుతుందన్నారు. వక్ఫ్‌బోర్డులను మాఫియా ఆక్రమించిందని చాలా మంది ఎంపిలు చెప్పారు. కొందరు ఎంపిలు వ్యక్తిగతంగా ఈ బిల్లుకు మద్దతిస్తున్నట్లు తెలిపారు. కొన్ని పార్టీల సిద్ధాంతపరంగా మద్దతు ఇవ్వలేమని చెప్పాయి. వక్ఫ్‌బోర్డులో వివిధ మతాల సభ్యులుండాలనిమేంఎక్కడా చెప్పలేదన్నారు. పార్లమెంటు సభ్యుడు మాత్రం బోర్డులో ఉండాలని చెపుతున్నామని కిరణ్‌రిజిజు అన్నారు. ఏకపక్షంగా బిల్లును తెచ్చారన్న విమర్శల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. 2014 తర్వాత వక్ఫ్‌బోర్డుచట్టంపై ప్రజలనుంచి అభిప్రాయాలు స్వీకరించామని ఎంతోమంది ప్రజలతోమాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే ఈబిల్లును తెచ్చామన్నారు. అనేకమంది ముస్లిం పెద్దలు, ముస్లిం సంస్థలను కలిసి వారి సమస్యలు అభిప్రాయాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా బిల్లు తెచ్చామని కేంద్రమంత్రి చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా ప్రజల నుంచి అభిప్రాయసేకరణ జరిపామన్నారు. ఎవరినీ సంప్రదించకుండా బిల్లు తెచ్చామనడం సరికాదని రిజిజు వెల్లడించారు. ఢిల్లీ, పాట్నా, లక్నో జమ్ముకాశ్మీర్‌లలో సమావేశాలునిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. ఎపి, అస్సాం, బీహార్, ఢిల్లీ, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము, కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ఇలా అన్ని రాష్ట్రాలనుంచి ముస్లిం సంస్థల ప్రతినిధులు వచ్చి వక్ఫ్‌బోర్డులో అక్రమాలు అవినీతి, అవకతవకలపై ఫిర్యాదులుచేసారని, వక్ఫ్‌బోర్డును కాపాడటంతోపాటు ఇప్పటివరకూ అవకాశాలు లేని ముస్లిం సమాజం అవకాశాలు పొందే విధంగా సవరణలు తీసుకువస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ బిల్లును వ్యతిరేకించే వ్యక్తులను సామాన్య ముస్లింలు గుర్తుంచుకుంటారని, ముస్లిం సమాజం క్షమించదన్నారు. ఓటుబ్యాంకు రాజకీయాలకోసం కొన్ని పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకించడం సరికాదన్నారు. ప్రతిసభ్యుడు ఈ బిల్లుకు మద్దతు తెలపాలని రిజిజు కోరినా విపక్షాలు మాత్రం ససేమిరా అంగీకరించలేదు. విపక్షాల అభ్యంతరాలు తీవ్రస్థాయిలో ఉండటంతో ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీకమిటీకి పంపిస్తున్నట్లు తెలిపారు. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత జవాబుదారీతనం పెంచాలని పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరిచేసేవిధంగా ఈకొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్‌చట్టంలో సుమారు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్లమేరకే ఈమార్పులుచేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. కొత్త బిల్లు అమలులోకి వస్తే జిల్లా కలెక్టర్లు రూపొందించిన వాస్తవ అంచనా విలువలమేర వక్ఫ్‌బోర్డులు తమ ఆస్తులను తప్పనిసరిగా నమోదుచేయించుకోవాల్సి ఉంటుంది. బిజెపి సర్కారు ఎప్పటినుంచో ఈ సవరణల గురించి ఆలోచిస్తున్నదని సరైన నిర్ణయం కాదనిఅఖిలభారత ముస్లిం పర్సనల్ లా బోర్డు గతంలోనే ఈ బిల్లును వ్యతిరేకించింది. బిల్లుపై చర్చలోమాట్లాడిన కిరణ్‌రిజిజు తిరుచిరాపల్లి జిల్లాలో 1500 ఏళ్లనాటి సుందరేశ్వర్ దేవాలయం వక్ఫ్‌భూమిలో ఉందని ఆరోపిస్తున్నారని, మొత్తం గ్రామం వక్ఫ్‌బోర్డు ఆస్తి అని కూడా ప్రకటించారని ఇదేమైనా ఊహించామా అని అన్నారు. అలాగే సూరత్‌మున్సిపల్ కార్పొరేషన్ కేంద్ర కార్యాలయం వక్ఫ్‌ఆస్తిగా ప్రకటించారని ఆయన ఆశ్చర్యం వ్యక్తంచేసారు. అన్ని మతాలను గౌరవిస్తామని, ఈ అంశాన్ని ఒక మతానికి సంబంధించిన అంశంగా చూడకూడదని రిజిజు అన్నారు. 1976లోనే ఒక సర్వేనివేదిక వచ్చిందని, వక్ఫ్ నిర్వహణను క్రమబద్ధీకరించాలని కూడా సూచించిందన్నారు. షియా, సున్నీ బోహ్రా, ఆగఖాని ఇతర వెనుకబడిన తరగతులు ముస్లింలలో ఉన్నారని వారికి సైతం ఈ బోర్డుల్లో ప్రాతినిధ్యం ఉండాలన్నారు. బిల్లుపై కాంగ్రెస్ సభ్యుడు కెసి వేణుగోపాల్‌మాట్లాడుతూ ఇది అత్యంత ప్రమాదకరమైన బిల్లు అన్నారు. ఎస్పీచీఫ్ అఖిలేష్ యాదవ్‌మాట్లాడుతూ వక్ఫ్ బోర్డుల్లోముస్లిమేతరులను చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జెడియుకి చెందిన రాజీవ్‌రంజన్‌మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డులు పారదర్శకంగాపనిచేసేందుకే ఈ బిఉల్లను తెచ్చారన్నారు. 1984లో సిక్కు వ్యతిరేక దాడుల్లో వేలాది సిక్కులను ఎవరు చంపారని ఆయన ప్రశ్నించారు.



గురువారం పార్లమెంటు వద్ద విపక్షనేత రాహుల్ గాంధీ, కెసి వేణుగోపాల్ తదితరులు

## అప్పుడు అడవులను రక్షించారు.. ఇప్పుడు ధ్వంసం చేసేవారే హీరోలు

### సినిమాల పరిస్థితిపై వాఖ్యానించిన ఎపి డి.సిఎం పవన్

**విజయవాడ, ఆగస్టు8, ప్రభాతవార్తప్రతినిధి:** సినిమాల్లో అడవులను సంరక్షించే వాళ్ళను హీరోలుగా చూపించే వారని, ఇప్పుడు ధ్వంసం చేసే వారిని కథానాయకులుగా చిత్రీకరిస్తున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇప్పుడు సినిమాల్లో వింతైన పరిస్థితులున్నాయన్నారు. తాను చలనచిత్ర పరిశ్రమ నుంచి వచ్చానని, రాజకీయాల్లో రాణిస్తున్నారన్నారు. పర్యావరణ హితాన్ని అందరు కోరుకోవాలన్నారు. ఆ దిశలోనే చలనచిత్ర మాధ్యమం ఉండాలన్నారు. గురువారం బెంగుళూరు పర్యటనల్లో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సినిమాల్లో విద్రోహక పరిస్థితులను హీరోయిజం నేపథ్యంగా చూపిస్తున్నారన్నారు. ఇది బాధకరమైన విషయంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు, పర్యావరణ పరిరక్షణ కోసం అడవులను విస్తృతం చేసుకోవాలన్నారు. ఆ దిశలో తమ ప్రయత్నాలు ఉంటాయన్నారు. అడవుల పరిరక్షణ, ఎర్రచందనం స్మగ్లింగ్ తదితరాల నియంత్రణ చర్యల్లో భాగంగానే తాను కర్ణాటక ముఖ్యమంత్రిని, అటవీ శాఖామంత్రిని కలిసినట్లు తెలిపారు. ఎర్రచందనం అక్రమ నేపథ్యంగా నిర్మించిన చిత్రంలో ఒక మెగా హీరో నటించి, మంచి విజయాన్ని అందుకున్న నేపథ్యంలో పవన్ వ్యాఖ్యలు తీవ్ర సంచలనాలకు దారితీసాయి.

## వారం - వర్జ్యం

తేది : 09-08-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
పంచమి రా.3.14,
హస్త రా.2.43,
వర్జ్యం ఉ.9.04-10.52,
దు.ఉ.8.31-9.22, 2) మ.12.47-1.38
శుభసమయం : ఉ.11.00-11.40,
సా.5.36-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఇంటా బయటా కొంత వరకు అనుకూలంగా వుంటుంది. కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. సంఘంలో గౌరవం పొందుతారు.

**మిథునం:** ముఖ్యమైన విషయాలలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. వస్తు, వస్త్రా లాభాలు.

**కర్కాటకం :** ప్రత్యర్థులపై ఆధిపత్యం సాధిస్తారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి. వివాహ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**కన్య :** రుణాలు కొంతవరకు తీరుతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**తుల :** నూతన విద్యావకాశాలు లభిస్తాయి. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధ పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్నివిధాలుగా అనుకూలంగా వుంటుంది.

**మకరం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలు.

**కుంభం:** ముఖ్యమైన పనులు సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సుంకిశాల ఘటనతో హైదరాబాద్ తాగునీటి సరఫరాకు ఆటంకం లేదు

### -జలమండలి వివరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు8:** హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చడం కోసం నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి కృష్ణ జలాలను తరలించేందుకు సుంకిశాల పంప్‌హౌజ్ నిర్మాణం చేపట్టారు. సొరంగంలోకి సాగర్ జలాలు రాకుండా రక్షణ కోసం రిటెయినింగ్ వాల్ నిర్మించారు. ఇటీవల నాగార్జునసాగర్‌కు భారీ వరద వచ్చి చేరడంతో రక్షణ గోడ ఒత్తిడికి గురై ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనపై జలమండలి స్పందిస్తూ బోర్డు స్థాయిలో ఉన్నత ఇంజనీర్లతో విచారణ కమిటీని వేశామని తెలిపింది. విచారణ సభ్యులుగా జలమండలి ఈడీ, రెవెన్యూ డైరెక్టర్, ప్రాజెక్టు డైరెక్టర్ ఉంటారని తెలిపింది. కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఈ ఘటన వల్ల మార్చిలోగా పూర్తి చేయాలనే లక్ష్యం మరో 2 నెలలు ఆలస్యం జరిగే అవకాశం ఉందని తెలిపింది. ఈ ఘటన వల్ల హైదరాబాద్ నగరానికి తాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకం కలగదని, ప్రస్తుత సరఫరా వచ్చే ఏడాది వరకు యథావిధిగా కొనసాగుతుందని తెలిపింది. ప్రస్తుత నీటి లెవల్ తగ్గిన తర్వాతే దెబ్బతిన్న సైడ్ వాల్ భాగాన్ని పునర్మించాల్సి ఉంటుందని, దీని యొక్క మొత్తం ఖర్చు సదరు నిర్మాణ సంస్థ భరిస్తుందని తెలిపింది. ఈ పునర్నిర్మాణ పనులుకు సుమారు రూ.20 కోట్ల వరకు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపింది. ఈ ఘటన ఆగస్టు 2న సుమారు ఉదయం 7 గంటల సమయంలో జరగడం వల్ల డిపార్ట్‌మెంట్ సైట్ ఇంజనీర్లు సంఘటనా స్థలంలో లేరని, ఈ విషయం బోర్డు ఇంజనీర్లకు తెలిపిన వెంటనే డైరెక్టర్ సమీక్షించి ఏజెన్సీకి తగిన సూచనలు చేశామని జలమండలి పేర్కొంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 656226
2nd Prize Rs.7000/- 73429
3rd Prize Rs.3500/-
05491 23452 23732 25022 27750
54923 58559 75187 87483 90094
4th Prize Rs.200/-
0065 0723 1830 1975 2180
3325 4714 6969 8970 9973
5th Prize Rs.100/-
1627 1971 1972 3557 6638
7056 7408 7703 7970 8878
6th Prize Rs.50/-
0186 1227 3054 4052 6017 8270
0347 1365 3087 4113 6137 8301
0403 1497 3206 4195 6144 8411
0438 1687 3236 4256 6154 8424
0546 2095 3256 4301 6621 8501
0549 2115 3261 4448 6635 8590
0592 2141 3344 4525 6655 8655
0604 2153 3364 4531 6825 8894
0621 2175 3431 4593 6838 9107
0622 2279 3592 4750 7239 9382
0699 2413 3602 4877 7427 9387
0721 2608 3651 4903 7516 9409
0741 2645 3730 5302 7528 9434
0811 2731 3744 5482 7628 9744
0894 2841 3772 5688 7902 9847
0948 2916 3905 5924 8016
1133 2980 4003 5966 8031

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 427389
2nd Prize Rs.7000/- 95515
3rd Prize Rs.3500/-
00918 08372 08896 13348 19640
24003 31489 33482 47124 84981
4th Prize Rs.200/-
0523 0668 1375 1771 2372
3526 3796 5191 6595 8943
5th Prize Rs.100/-
0588 0741 0789 1562 3411
3467 4342 5408 9034 9332
6th Prize Rs.50/-
0076 1685 3360 4435 7199 8777
0081 1724 3405 5000 7594 8851
0086 1734 3626 5227 7675 8906
0201 1762 3717 5283 7735 8948
0250 1828 3744 5339 7759 9018
0362 1878 3790 5594 7762 9106
0544 2023 3812 5681 7788 9137
0700 2024 3820 5702 8023 9259
0715 2124 3905 5928 8034 9375
0777 2178 3976 6097 8042 9620
0785 2202 4047 6213 8050 9719
0922 2289 4092 6266 8059 9761
1150 2505 4326 6590 8241 9832
1299 2569 4331 6593 8292 9856
1415 2805 4362 6682 8343 9869
1445 3050 4396 6955 8539
1616 3239 4403 7077 8551

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 632748
2nd Prize Rs.7000/- 25737
3rd Prize Rs.3500/-
05639 10314 15298 38447 38674
41284 63806 70020 86608 98971
4th Prize Rs.200/-
0610 1587 2362 4875 4899
5177 5813 5943 7414 9991
5th Prize Rs.100/-
0837 2240 3996 4855 5928
6065 7911 8104 9102 9408
6th Prize Rs.50/-
0031 2175 3627 5685 7086 8602
0133 2207 3678 5693 7229 8678
0148 2356 3748 5731 7373 8961
0229 2402 3817 5736 7408 9033
0443 2498 3826 5966 7419 9167
0459 2562 3907 5980 7458 9192
0630 2825 4064 6017 7769 9252
0673 2836 4097 6082 7807 9278
0752 2898 4224 6089 7915 9346
0794 2979 4233 6355 7985 9398
1214 3040 4236 6562 8045 9403
1347 3057 4367 6688 8077 9703
1352 3060 4439 6802 8162 9846
1502 3159 4763 6895 8197 9862
1620 3204 4772 7025 8302 9921
1845 3376 5363 7061 8373
2162 3395 5494 7062 8526

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 459956
2nd Prize Rs.7000/- 11755
3rd Prize Rs.3500/-
08267 13173 28912 36096 48419
54257 63060 63424 66531 78946
4th Prize Rs.200/-
0536 5139 5958 6846 7042
7184 7456 7705 8128 9390
5th Prize Rs.100/-
1165 2737 3815 4093 4259
5409 5454 5949 6938 8113
6th Prize Rs.50/-
0162 1534 2319 4169 6464 8493
0432 1562 2609 4296 6473 8616
0436 1621 2643 4490 6508 8718
0453 1683 2726 4677 6666 8849
0620 1738 2897 4873 6726 8976
0728 1758 3122 4874 6757 8983
0865 1775 3125 5047 6968 8989
0938 1901 3179 5189 7045 9102
1109 1950 3196 5304 7112 9183
1146 2111 3277 5718 7243 9190
1154 2140 3357 5865 7357 9219
1160 2160 3367 6100 7387 9648
1194 2219 3713 6137 7454 9817
1227 2286 3805 6299 7525 9878
1255 2291 3982 6371 7540 9964
1480 2295 4045 6394 8046
1528 2316 4084 6395 8403

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 258634
2nd Prize Rs.7000/- 54127
3rd Prize Rs.3500/-
21119 22894 25107 28142 33760
34858 47201 50623 52483 67703
4th Prize Rs.200/-
0503 3396 4432 4461 4623
5285 6437 6532 7809 9370
5th Prize Rs.100/-
0173 1414 2319 3001 3821
5384 6267 7707 9592 9796

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 774311
2nd Prize Rs.7000/- 27701
3rd Prize Rs.3500/-
10854 29689 30078 34839 40331
58783 61755 62606 73063 75629
4th Prize Rs.200/-
0392 2553 4055 5198 5765
5829 6535 7877 8003 9536
5th Prize Rs.100/-
0928 1850 3099 5908 6524
6780 7890 8103 8819 9603

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 173409
2nd Prize Rs.7000/- 25865
3rd Prize Rs.3500/-
14258 18537 29341 38864 41200
58482 72235 75550 86145 87371
4th Prize Rs.200/-
0958 1828 2855 3329 4490
5768 6775 7688 8382 8815
5th Prize Rs.100/-
2923 3322 4481 5283 5622
7553 7863 8022 9281 9541
6th Prize Rs.50/-
0097 1287 2911 4994 7228 9260
0111 1477 3045 5220 7334 9323
0150 1483 3261 5249 7388 9392
0229 1568 3278 5556 7628 9493
0236 1583 3293 6027 7826 9526
0357 1639 3372 6054 7945 9557
0432 1657 3491 6143 7967 9695
0543 1757 3519 6165 8115 9698
0681 1762 3580 6222 8552 9761
0738 1801 3649 6432 8563 9779
0782 1839 3821 6487 8565 9889
0871 2042 3878 6655 8566 9892
0907 2127 3908 6714 8782 9896
1002 2149 3948 6796 8821 9907
1068 2347 3974 7113 9058 9980
1204 2504 4034 7196 9091
1240 2812 4640 7227 9112

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 437566
2nd Prize Rs.7000/- 15219
3rd Prize Rs.3500/-
08949 13545 14683 24688 32669
48024 53922 72976 76357 80283
4th Prize Rs.200/-
2126 2558 4091 4359 4983
5390 6322 7486 8450 8539
5th Prize Rs.100/-
0487 1058 2073 2457 3599
5293 6042 6760 7041 9218
6th Prize Rs.50/-
0259 1941 3180 4998 6590 7861
0288 1955 3210 5035 6596 8028
0308 1961 3359 5063 6917 8239
0316 2223 3368 5197 7027 8386
0425 2300 3474 5252 7221 8930
0607 2301 3578 5269 7342 9111
1135 2392 3585 5347 7391 9225
1301 2420 3772 5481 7458 9312
1329 2612 4058 5504 7467 9448
1524 2651 4122 5824 7511 9477
1529 2694 4335 5866 7555 9642
1537 2782 4402 5935 7630 9732
1547 2896 4407 6060 7723 9741
1706 2968 4410 6129 7798 9835
1830 2970 4481 6140 7840 9964
1863 3011 4673 6300 7841
1918 3023 4788 6354 7853

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 685580
2nd Prize Rs.7000/- 96661
3rd Prize Rs.3500/-
17464 17779 28411 39348 41363
52423 63244 63868 74753 85857
4th Prize Rs.200/-
0266 0474 0704 2733 2852
4163 7402 8101 8887 9412
5th Prize Rs.100/-
0033 2282 3665 3993 5543
5787 8578 9183 9570 9797
6th Prize Rs.50/-
0000 1575 3019 4430 6415 8734
0027 1611 3086 4619 6475 8943
0161 1768 3122 4707 6482 8944
0251 1842 3318 4711 6642 9034
0319 1914 3446 4900 6759 9059
0326 1948 3451 5025 6772 9184
0459 2032 3735 5136 6937 9277
0480 2052 3739 5269 6947 9323
0776 2055 3826 5350 7086 9392
0826 2139 3836 5381 7196 9710
0927 2145 3860 5448 7210 9841
0998 2345 3917 5487 7337 9865
1148 2450 4165 5782 7397 9897
1221 2573 4201 5856 7576 9978
1259 2737 4204 6169 8169 9993
1360 2833 4274 6401 8331
1422 3001 4370 6403 8562

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 449318
2nd Prize Rs.7000/- 51881
3rd Prize Rs.3500/-
16649 27488 38358 48787 51553
62572 62854 73744 84475 95421
4th Prize Rs.200/-
0463 1534 1762 4178 4754
6074 6796 6975 7890 9896
5th Prize Rs.100/-
0617 1631 1769 2642 3181
6261 8195 8250 8253 8647
6th Prize Rs.50/-
0262 2176 3784 5299 6346 7858
0301 2182 3895 5500 6575 7907
0316 2345 3920 5534 6670 8043
0339 2488 4303 5547 6815 8337
0387 2493 4346 5725 7039 8514
0468 2553 4380 5734 7210 8677
0577 2591 4435 5752 7241 8868
0780 2748 4477 5780 7281 8896
0834 2877 4589 5994 7335 9520
0982 2901 4624 6023 7356 9538
1051 2911 4687 6048 7451 9564
1170 2976 4827 6105 7485 9616
1480 3313 4867 6133 7567 9617
1500 3419 4901 6192 7635 9887
1734 3471 5011 6193 7645 9960
2161 3602 5040 6205 7695
2166 3636 5109 6216 7826

6th Prize Rs.50/-
0040 1416 3422 5612 7041 8878
0052 1502 3432 5690 7095 8926
0065 1619 3445 5748 7151 8947
0099 1654 3571 5806 7431 8982
0191 1729 3659 5849 7507 9022
0500 2098 3782 5910 7509 9029
0505 2166 3902 5924 7606 9056
0589 2245 4023 5956 7626 9225
0736 2268 4125 6171 7647 9340
0851 2352 4487 6345 8030 9416
0861 2491 4535 6385 8064 9441
0941 2882 4591 6496 8086 9518
0955 2924 4706 6541 8208 9545
1016 2986 4887 6558 8315 9620
1190 3081 4922 6769 8408 9850
1202 3149 5273 6917 8579
1396 3166 5575 7013 8690

6th Prize Rs.50/-
0070 1445 3273 4956 6227 8133
0138 1572 3453 4996 6258 8216
0301 1843 3526 5202 6548 8325
0369 1888 3539 5222 6552 8329
0424 1902 3588 5244 6556 8352
0496 2069 3633 5542 6648 8441
0506 2141 3799 5576 6679 8577
0620 2185 3868 5613 6972 8627
0742 2216 3911 5655 7045 9096
0891 2457 4159 5730 7318 9375
1186 2470 4170 5772 7677 9398
1198 2595 4191 5824 7704 9588
1219 2722 4304 5832 7784 9704
1253 2843 4427 5865 7787 9724
1257 2858 4703 5924 7882 9847
1342 3131 4749 5976 7893
1412 3140 4816 5984 7932



## స్పీకర్ హక్కులపై అఖిలేష్ వ్యాఖ్యలు..

### నిప్పులు చెరిగిన కేంద్రమంత్రి అమిత్‌షా!

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** లోక్‌సభలో స్పీకర్ హక్కులను కాలరాస్తున్నారంటూ ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి అమిత్‌షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే లోక్‌సభలో కేంద్ర మంత్రి అమిత్‌షా సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మధ్య మాటల యుద్ధం నడిచింది. స్పీకర్ హక్కులకు భంగం కలిపస్తున్నారంటూ అఖిలేష్ చేసినవ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీశాయి.'లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హక్కులతో పాటు ప్రతిపక్ష ఎంపీ హక్కులను కాలరాస్తున్నారు.మీ హక్కులను లాక్కుంటున్నారు. మీ తరఫున మేము పోరాడేందుకు సిద్ధంగాఉన్నాం' అని అఖిలేష్‌యాదవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్పందించిన అమిత్‌షా ఆయన వ్యాఖ్యలను ఖండించారు. ఇది సభాపతిని అమానించడమేనంటూ నిప్పులు చెరిగారు. స్పీకర్ హక్కులకు ప్రతిపక్షాలు పరిపక్షకులు కాదంటూ మండిపడ్డారు. సభలో అఖిలేష్‌యాదవ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను అది స్పీకర్ పదవిని అమానించడమే అవుతుంది. ప్రతిపక్ష ఎంపీలు స్పీకర్ హాక్కుల పరిరక్షకులు కాదు.మీరు ఇలాంటి వ్యాఖ్యలు చేయకండి అంటై షా ధ్వజమెత్తారు. అనంతరం ఇదే అంశంపై స్పీకర్ బిర్లా స్పందించారు. స్పీకర్ ఉద్దేశించిన ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదంటూ అఖిలేష్‌కు సూచించారు. కాగా కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వక్ఫ్ చట్టం సరవణ బిల్లును ప్రవేశపెట్టింది. అనంతరం దీనిపై సభలో చర్చప్రారంభించారు.

## ఎల్ఐసి నికరలాభం రూ.10,461 కోట్లు

### గత యేడాదికంటే 13.67శాతం వృద్ధి

### సిఇఒ ఎండి సిద్ధార్థ్ మొహంతి వెల్లడి

**ముంబయి, ఆగస్టు 8:** జీవితబీమా సంస్థ జూన్‌మాసంతో ముగిసిన త్రైమాసికంలో నికరలాభం 10,461 కోట్లు ఆర్జించినట్లుప్రకటించింది. కొత్తప్రీమియంల ద్వారా కూడా 11,892 కోట్లు ఆర్జించామని, గత ఏడాది ఇదే కాలంలో 9.61శాతం ఉన్న వృద్ధి ఈ ఏడాది 13.67శాతం సాధించినట్లు ఎల్ఐసి వెల్లడించింది. ఇక రెన్యువల్‌ప్రీమియంద్వారా మొత్తం 55,300 కోట్లు ఆర్జించిన ఎల్ఐసి మొత్తం ఇండివిడ్యుయల్ ప్రీమియం రూపంలో 67,192 కోట్లు ఆర్జించినట్లు వివరించింది. ఒకగ్రూప్ మొత్తం బిజినెస్‌ప్రీమియం 46,578 కోట్లు ఆర్జించామని, 30.87శాతం వృద్ధిని నమోదుచేసినట్లు తేలింది. ఇక పాలసీలపరంగా గత ఏడాది ఇదేకాలంలో 32,16,301 పాలసీలు నమోదుచేస్తే ఈ సారి 35,65,519 పాలసీలు చేయించారని, 15.66శాతం వృద్ధిరేటు ఉన్నట్లు వివరించింది. వ్యక్తిగత పాలసీలపరంగా చూస్తే 10.86శాతం వృద్ధిలో ఉంది. కొత్త వ్యాపారం నికరంగా 1610 కోట్లు ఉంది. స్థిరాస్థి విలువలు మొత్తం 53,58,781 కోట్లుగా ఉందని, గత ఏడాది ఇదే త్రైమాసికం కంటే 16.22శాతం వృద్ధిని నమోదుచేసింది. ఇక వ్యయనిష్పత్తిపరంగాచూస్తే గత ఏడాది 12.85శాతం ఉంటే ఈసారి గణనీయంగా తగ్గించగలిగామని, 11.87 శాతంకు దిగివచ్చినట్లు వెల్లడి అయింది.

98 బేసిస్‌పాయింట్లు తగ్గినట్లు ఎల్ఐసి సిఇఒ ఎండి సిద్ధార్త్ మొహంతి వెల్లడించారు. మార్కెట్ వాటా ప్రస్తుతం 61.42 శాతంనుంచి ఈ ఏడాది 64.42 శాతానికి పెరిగిందని అంతకు ముందు త్రైమాసికంలో అయితే 58.87శాతంగా ఉందని ఆయన తెలి పారు. పాలసీదారుల నిధులనుంచి పెట్టుబడులు మొత్తంలో రిటర్నులు 8.54 శాతంగా ఉన్నాయి. ఇక కొత్త బిజినెస్ విలువలు కూడా పెరిగాయి. 1302 కోట్ల నుంచి 1610 కోట్లకు పెంచుకోగలిగామని మొహంతి వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం
**జిల్లా మార్కెటింగ్ కార్యాలయము, వికారాబాద్**
నెం. DMO/VKB/52/2024-25 **బహిరంగ వేలము ప్రకటన** తేది: 07.08.2024
వ్యవసాయ మార్కెట్ కమిటీ వికారాబాదు పరిధిలో గల సమస్త ప్రజలకు మరియు వ్యాపారస్తులకు తెలియచేయునది ఏమనగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వికారాబాద్ కూరగాయల మార్కెట్ ముందు భాగములో గల కమర్షియల్ దుకాణముల సముదాయ మందలి దుకాణము నెం (2) జనరల్ కేటగిరిలో నెల వారి అద్దెకు ఇచ్చుటకు ఆన్‌లైన్ వేలము తేది: 22.08.2024 రోజున ఉదయం 11:30 గం॥ వ్యవసాయ మార్కెట్ కార్యాలయములో నిర్వహించబడును. ఇట్టి వేలములో పాల్గొనదలిచినవారు కార్యాలయములో రూ.1000/- చెల్లించి దరఖాస్తు ఫారం తేది: 12.08.2024, 13.08.2024, 14.08.2024 తేదిలలో సాయంత్రం 5:00 గం॥ లోపున పొందవలెను. పూర్తిచేసిన దరఖాస్తు ఫారంతో పాటుగా రూ.50,000/- DD Secretary Agricultural Market Committee, Vikarabad పేరున తీసి తేది: 19.08.2024 సాయంత్రం 5:00 గం॥ లోగా కార్యాలయములో సమర్పించవలెను. ఇట్టి విషయములో పూర్తి వివరముల కొరకు కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
ఆన్‌లైన్ వేలము తేది: 22.08.2024 రోజు ఉదయం 11: 30 గం॥ వ్యవసాయ మార్కెట్ కార్యాలయము నందు నిర్వహించబడును. ఆన్‌లైన్ వేలమునకు సంబంధించిన అన్ని అంశములను తిరస్కరించుటకు, వేలమును వాయిదా వేయుటకు కాని పూర్తిగా రద్దు చేయు అధికారము మార్కెట్ కమిటీ అధికారులకు మరియు శ్రీయుత సంయుక్త సంచాలకులకు మార్కెటింగ్ శాఖ, హైదరాబాద్ వారికి కలదు.
సం/- జిల్లా మార్కెటింగ్ అధికారి, వికారాబాద్ జిల్లా
DIPR.No.2696-PP/CL/Advt/1/2024-25, తేది: 08.08.2024

आईआरईएल (इंडिया) लिमिटेड
**IREL (ఇండియా) లిమిటెడ్**
(పూర్వపు ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్)
రేర్ ఎర్త్స్ డివిజన్, కోచి, కేరళ, ఇ-మెయిల్: purchase-red@irel.co.in
CIN: U15100MH1950GOI008187
An ISO 9001:2015, ISO 14001:2015 & ISO 45001:2018 Company
Azadi Ka Amrit Mahotsav
**టెండర్ ప్రకటన**
IREL (ఇండియా) లిమిటెడ్, రేర్ ఎర్త్స్ డివిజన్ ఈ దిగువ ఐటమ్/పని వివరణకు టెండర్ కోరుతోంది:

| ఐటమ్/పని వివరణ | GEM పోర్టల్‌లో టెండర్ యొక్క లభ్యత |
| --- | --- |
| ICP-OES యొక్క కమీషనింగ్ మరియు స్థాపన, సరఫరా | 09.08.2024 మ.14.00 గం.లు |

వివరాలకు ఈ క్రింది వెబ్‌సైట్లు దర్శించండి:
gem.gov.in, www.irel.co.in/tender-information
https://eprocure.gov.in/cppp
పై టెండర్‌లకు ఏ సవరణ/పొడిగింపు ఏవైనా పై వెబ్‌సైట్స్‌లో మాత్రమే ఉంచబడును.
తేది: 09.08.2024
CBC 48145/12/0002/2425 సం/- CGM & Head, RED

**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD-2**
1st Floor, Triveni Complex Hotel Palace Heights Building ,
Abids at Hyderabad
O.A. No. 299 OF 2024
Summons under sub-secton (4) of Section 19 of the Act, read with Sub - Rule (2A) of rule 5 of the Debts Recovery Tribunal (Procedure) Rules, 1993.
Union Bank of India
Vs
Mr Vemula Srinivas and another
To , 1) **Ms.Vemula Srinivas and another,** rep by Its Prop Mr Vemula Srinivasa Rao, s/o Late Sri Thirupathaiah Vemula, Flat No. 401, Sai Durga Nilayam, H. No. 8-3-315/C4, Yousufguda, Maruti Nagar, Hyderabad, T.S - 500045.
2) **Mrs. Rama Devi Vemula,** w/o Vemula Srinivas Rao, Flat No. 401, Sai Durga Nilayam, H. No. 8-3-315/C4, Yousufguda, Maruti Nagar, Hyderabad, T.S - 500045. .......... Defendants.
SUMMONS / SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION
Whereas, O.A. No.299 of 2024 is listed before Registrar. DRT-2 on 05-08-2024.
Whereas the Honourable Tribunal-2, is pleased to issue summons/ notice through substituted service by publication, on the said Application U/s 19 (4) of the Act, the above O.A filed against you for recovery of debt of Rs.92,59,469/- In accordance with Sub-section (4) of the Section 19 of Recovery of Debts Due to the Banks and Financial Institutions Act, 1993. you the defendants are directed as under :
i. To show cause with in thirty days of the service of the summons to you, why relief prayed should not be granted;
ii.To disclose particulars of the assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the Original Application;
iii. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application pending hearing and disposal of the Application for attachment of the properties;
iv. You shall not be transferred by way of sale, lease or otherwise except in the ordinary course of his business any of the assets over which security interest created and / or other assets and properties specified or disclosed under serial no. 3A of the Original Application without prior approval of the Tribunal;
v. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or Financial Institutions holding security interest over such assets,
You are also directed to file written statement with a copy thereof furnished to the Applicant and to appear before the Registrar, Debts Recovery Tribunal-2, On - 11-09-2024 at 10-30 A.M, failing which the Application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the **06th Day of August 2024**.
Signature of the Officer Authorized to issue summons.
Debts Recovery Tribunal-II, Hyderabad .

# 2047 లక్ష్యాలను చేరుకోవడంలో ఖనిజ రంగం కీలకం

### సవాళ్లను అధిగమిస్తూ పరిష్కార మార్గాలతో ముందుకెళ్దాం

### గనుల రంగంపై జాతీయ సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** భారతదేశం 2047 నాటికి సంకల్పించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో మన ఖనిజ రంగం పాత్ర అత్యంత కీలకమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం తీసుకునివచ్చిన సంస్కరణల కారణంగా బొగ్గు, గనుల రంగంలో సానుకూల మార్పులు కనబడుతున్నాయన్నారు. ఢిల్లీలో ఎంజిఎంఐ ఆధ్వర్యంలో గనుల రంగంపై జరిగిన జాతీయ సదస్సులో విశిష్టఅతిథిగా కేంద్రమంత్రి పాల్గొన్నారు. గనుల రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, వాటిని పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణల గురించి వివరించారు. భారతదేశపు తలసరి విద్యుత్ వినియోగ ప్రపంచ సగటుతో పోల్చుకుంటే మూడోవంతుగా ఉందన్న కేంద్రమంత్రి భారతదేశంలో పెరుగుతున్న పారిశ్రామికీకరణ, అభివృద్ధి కారణంగా రానున్న రోజుల్లో ప్రపంచ సగటున భారత్ చేరుకోవడం ఖాయ మన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని భారత దేశంలో విద్యుదుత్పత్తిని పెంచేందుకు బొగ్గు ఉత్పత్తిని పెం చాల్సి న అవసరం ఉందన్నారు. భారతదేశంలో గనుల తవ్వకం విషయంలో మొదటి దశ అయిన ఎక్స్‌ప్లోరేషన్ ప్రక్రియలో రిస్క్ తీసుకునేందుకు కంపెనీలు ముందుకు రావడం లేదన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈఎక్స్‌ప్లోరేషన్ ప్రక్రియలో 50శాతం ఖర్చును భరించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింద న్నారు. గనుల రంగంలో ఆత్మనిర్భరత సాధించేందుకు ఇలాంటి నిర్ణయాలు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. బలమైన, సమర్థవంతమైన గనుల రంగాన్ని ఏర్పాటు చేసుకోకుండా, భారతదేశం ఆత్మనిర్భరత సాధించడం సాధ్యంకాదన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాటలను గుర్తుచేస్తూ ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం అన్ని సాధ్యమైన చర్యలు చేపడుతోందన్నారు. యుపిఏ ప్రభుత్వంలో గనుల కుంభకోణాన్ని దృష్టిలో ఉంచుకుని పారదర్శకమైన పద్ధతిలో వేలం విధానాన్ని మోడి ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నారు. ఇటీవల



జాతీయ సదస్సులో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ కేంద్ర ప్రభుత్వం క్రిటికల్ మినరల్ మిషన్ ఆఫ్ సోర్ మినరల్ బ్లాక్ వేలం వంటి సంస్కరణలు తీసుకుని వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. దీని ద్వారా కీలకమైన ఖనిజాల విషయంలో దిగుమతులపై ఆధారపడాల్సి న అవసరం తగ్గుతుందన్నారు. దీనికి తోడుగా విదేశాల్లోని గనులను లీజుకు తీసుకునే విషయంలో ప్రగతి సాధించామన్నారు. భారతదేశంలో కోకింగ్ కోల్ దిగుమతిని తగ్గించేందుకు మిషన్ కోకింగ్ కోల్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. 2030 నాటికి 140 మిలియన్ టన్నుల కోకింగ్ కోల్ ఉత్పత్తి ఈ మిషన్ లక్ష్యమన్నారు. అభివృద్ధికి ఖనిజాల ఉత్పత్తికి ప్రాధాన్యమిస్తూనే పర్యావరణ పరిరక్షణపైన ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఖనిజాభివృద్ధిలోన ప్రైవేటు రంగం పాత్ర కీలకమన్నారు. క్లీన్ ఫ్యూయల్‌ను ప్రోత్స హించే దిశగా కోల్ గ్యాసిఫికేషన్, కోల్ బెడ్ మిథేన్ గ్యాసెస్‌ను ఎక్స్‌ట్రాక్షన్, కోల్ నుంచి హైడ్రోజన్ ఎక్స్‌ట్రాక్ట్ చేయడం, కార్బన్ క్యాప్చర్ అండ్ స్టోరేజ్ తదితర మిషన్‌లలో ప్రైవేటు రంగం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దుబే, గనులశాఖ కార్యదర్శి విఎల్ కాంతారావు, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శులు కోల్ ఇండియా చైర్మన్ పిఎం ప్రసాద్, ఎంజిఎంఐ అధ్యక్షులు డా.వీరారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం ఆయా సంస్థల సిఈఓలు, చైర్మన్లతో జరిగిన సమావేశంలో గనుల రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలు, తీసుకురావాల్సి న సంస్కరణలు తదితర అంశాలను కిషన్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంచేపట్టిన పనుల కారణంగా వచ్చిన సానుకూల మార్పులను కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. అందరి సహకారంతో భారతదేశాన్ని గనుల, ఖనిజాల రంగంలో ఆత్మనిర్భన్‌గా మార్చేందుకు కృషి చేస్తామన్నారు.

## సరిహద్దు ప్రాంతాల రైతుల విజ్ఞప్తి

# ఎపిలోని బ్యాంకు రుణాలూ మాఫీ చేయండి

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను కూడా మాఫీ చేయాలని రాష్ట్రానికి చెందిన సరిహద్దు ప్రాంతాల రైతులు సర్కార్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్రానికి చెందిన గద్వాల్, సూర్యాపేట్, ఖమ్మం తదితర జిల్లాలకు చెందిన పలువురు రైతులు సరిహద్దు ప్రాంతాల్లోని కర్నూలు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లోని వివిధ బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం రుణ మాఫీ విషయంలో కేవలం తెలంగాణలోని బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను మాఫీ చేస్తోంది. కానీ ఇక్కడి రైతులు సరిహద్దు రాష్ట్రాల్లో తీసుకున్న పంట రుణాలను మాత్రం మాఫీ చేయడం లేదు. ఈ నేపథ్యంలో తమ రుణాలను కూడా మాఫీ చేయాలని తెలంగాణకు చెందిన పలువురు రైతులు కోరుతున్నారు. ఈ విధంగానే గద్వాల్ జిల్లాలోని అలంపూర్ తదితర మండలాల రైతులు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాల్లోని బ్యాంకుల్లో తీసుకున్న తమ పంట రుణాలను మాఫీ చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు చెందూరు, పలెల్పగుడు, ఇటిక్యాల, జల్లాపూర్, పుల్లూరు, బోరవెల్లి, జింకలపల్లి, అలంపూర్‌కు చెందిన రైతులు జిల్లా కలెక్టరును కలిసి వినతిపత్రం సమర్పించారు. దశాబ్దాలుగా ఈ ప్రాంత సరిహద్దు గ్రామాల రైతులు తమ పొలాలను సాగు చేసేందుకు కర్నూలు తదితర ప్రాంతాల్లోని వివిధ బ్యాంకుల నుండి పంట రుణాలు పొందారు. ఇలా ఒక్క గద్వాల జిల్లాలోని వివిధ గ్రామలకు చెందిన దాదాపు 400 మంది రైతులు కర్నూలు జిల్లాలోని బ్యాంకులు పంట రుణాలు తీసుకున్నారు.



ఏమైనా సాధించడానికి మీ వద్ద సమయం అంటూ ఉండదు. అందుకే సమయాన్ని కల్పించుకోవాల్సి ఉంటుంది.

-చార్లెస్ బక్స్టన్

# 'సహకారా'నికి తూట్లు పొడవొద్దు

అప్పిచ్చువాడు, వైద్యుడు, ఎప్పుడు ఎడతెగక పారు యేరున్, ద్విజుడుము చొప్పడిన ఊర నుండున్ చొప్పడకున్నట్టి ఊరు చొరకుము సుమ తీ అంటూ కొత్త ప్రదేశాలలో స్థిరపడాలనే వారికి సుమతీ శతకకారుడు కొన్ని స్పష్టమైన సూచనలు చేశా రు. అందులో మొట్టమొదటిది అప్పు. అప్పుకు అంతటి ప్రాధాన్యం ఇచ్చారు ఆనాటి పెద్దలు. ఆరోగ్యం, నీరు కంటే అప్పిచ్చువారికే అగ్రతాంబూలం ఇచ్చారు. ఇది కొత్తగా వచ్చింది కాదు, కొత్తగా చెప్పేది కాదు. ఎంతో అనుభవంతో కాచివడబోసి సుమతీశతకకారుడు వెల్లడించిన సుమతీశతక నీతి ఇది. పూర్వీకుల నుంచి గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే ఉంది. రాజుల కాలంలో కానీ, ఆ తర్వాత కానీ గ్రామంలో అవసరాన్ని బట్టి రుణసహాయం అందించేవారు. ఆనాడు లాభాపేక్ష ఉండేదికాదు. రైతులు, అప్పులు ఇచ్చేవారి మధ్య అవినాభావ సంబంధం ఉండేది. ఎంతో మానవతా విలువలు ఉండేది. ఒకరినొకరు ఆదుకోవాలనే తపన, ఆరాటం ఉండేవి. కానీ దిగజారుతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధిక వడ్డీలు, అపరాధ వడ్డీలు అంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతు అవసరాలను ఆసరాగా తీసుకొని 'నాగు'లంటూ పంటకాలానికి బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం చోటు చేసుకున్నది. ఈ నాగులు, అపరాధవడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీన్ని నుంచే వెట్టిచాకిరి ఆవిర్భవించింది. ఒక దశలో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి కూడా ఇదొక సమస్యగా రూపాంతరం చెందింది. అప్పుల భారం భరించలేక అప్పులు ఇచ్చేవారి దౌర్జన్యాలను ఎదిరించలేక అసలు వ్యవసాయానికే మంగళం పాడే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అటు వడ్డీవ్యాపారులను కట్టడి చేయలేక, ఇటు రైతులను ఆదుకోలేక ఆనాటి బ్రిటిష్ పాలకులు సతమతమయ్యారు. ఎన్నో కమిటీలు, సుదీర్ఘ అధ్యయనాల అనంతరం గ్రామీణ పరిస్థితులను అర్థం చేసుకొని 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజుపట్టాభి సీతారామయ్య వంటి పెద్దలు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకు స్థాపించారు. మరి కొంత కాలానికి అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాల రుణాలు ఇచ్చే భూ తనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కృష్ణాజిల్లా గుడ్లవల్లూరులో 1925 అక్టోబరు31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణ రంగంలో రుణవసతి కల్పించడంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. అందరు రైతులకు కాకపోయినా కొందరికి కొంతమేర ఈ బ్యాంకులు ఊరట కల్పించాయి. ఈ వ్యవస్థను నీరుగార్చేందుకు అప్పట్లోనే కొందరు భూస్వాములు, వడ్డీ వ్యాపారులు ఎవరి వంతు వారు కృషి చేశారు. అయినా అది రైతుల విశ్వాసం చూరగొంటూ అంచలంచెలుగా ఎదిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం వచ్చింది. రైతుల కష్టాన్ని వడ్డీ,చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు పెత్తందార్లకు ఇది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. ఆనాడు వడ్డీ వ్యాపారులు డబ్బు వసూలు చేయడంలో ఎంతటి కర్కశంగా వ్యవహరించేవారో ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటారు. మొత్తం మీద సహకార వ్యవస్థ గ్రామీణ రంగంలో ఆ బాధలు తప్పిపోయాయనే రైతులు ఆనందించారు. అంచలంచెలుగా ఎదిగి వేలాది కోట్ల రూపాయలు అప్పులు ఇచ్చేస్థాయికి సహకార రంగం చేరుకున్నది. మరెన్నో రైతు సహకార సంఘాలు ఆవిర్భవించి దేశానికి ఆదర్శంగా నిలిచాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముల్కనూరులో ఏర్పడిన సొసైటీ కార్యకలాపాలను చూసేందుకు బ్రిటన్ లాంటి దేశాల నుండి నిపుణలు వచ్చి అధ్యయనం చేసి వెళ్లారంటే అర్థం చేసుకోవచ్చు. కానీ ఈ వ్యవస్థలో రాజకీయాలు ప్రవేశించడంతో క్రమేపి క్షీణ దశ ఆరంభమైందని చెప్పొచ్చు. ఎన్నోసహకార సంఘాల ఆర్థిక పరిస్థితి అంతకంతకు దిగజారిపోయింది. నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. కొన్ని సహకార సంఘాలు తమ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఎంతో పవిత్ర ఆశయంతో ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థ రాజకీయ జోక్యంతో కనుమరుగౌతుందేమోననే అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సహకార చట్టంలో ఎన్ని మార్పులు చేశారో చెప్పలేం. భూములున్న రైతులే కాదు. భూములు లేనివారిని కూడా సభ్యులుగా చేర్చుకున్నారు. ఓట్ల కోసం ఇష్టానుసారంగా సభ్యత్వాన్ని పెంచారు. 'ఒకరి కోసం అందరు, అందరి కోసం ఒకరు నిలిచి' అన్న సహకార స్ఫూర్తికి ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటిని అధిగమించేందుకు సహకారరంగాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర పాలకులు ఇటీవల కాలంలో కొన్నిచర్యలు చేపట్టారు. కేంద్రప్రభుత్వం 2021లో సహకార రంగంకోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసింది. గత రెండేళ్లలో తెలంగాణ, తమిళనాడు, కేరళ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాంచల్, మహారాష్ట్రల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార రుణసంస్థల కంప్యూటరీకరణ చేపట్టారు. ఏదిఏమైనా కోట్లాది మందికి సేవలందిస్తున్న సహకార రంగంలో రాజకీయ జోక్యం తగ్గించి పటిష్ఠతకు రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్రపెద్దలు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

మంచి కార్యం తలపెట్టిన వాడికి దృఢచిత్తము, సింహబలము వాటంతట అవే సమకూరుతాయి.



థామస్ ఫుల్లర్

అశాంతికి మూలం మనిషిలో ముదిరిన స్వార్థం. శాంతికి మూలం ప్రేమ.



జెఫర్సన్

# కులగణనపై కుంటిసాకులెందుకు?

*తమిళనాడులో జయలలిత ప్రభుత్వం రిజర్వేషన్లు 69శాతానికి పెంచి పార్టీలకతీతంగా తమిళనాడుకు చెందిన అందరూ ప్రజాప్రతినిధులతో ఢిల్లీకిపోయి పివి నరసింహారావు ప్రధానిగా ఉన్నకాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి తమిళనాడు రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్డ్‌లో చేర్చింది ఫలితంగా తొమ్మిదవ షెడ్యూల్‌లోని అంశాలను న్యాయస్థానాలు ప్రశ్నించజాలవు. ప్రతి రాష్ట్రంలో తమిళనాడు తరహా ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించి 9వ షెడ్యూల్డ్‌లో ఉంచితే కనీసం రాష్ట్రస్థాయిలోనైనా ఒబిసిలకు న్యాయం జరుగుతుంది. ప్రభుత్వం దేశవ్యాప్త సమగ్ర కులగణన చేసి ఏ కులంవారు ఎంత అనేది లెక్కతేల్చి రాజకీయ ఆర్థిక ప్రాతినిధ్యం కల్పించినప్పుడే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది.*

**డాక్టర్ కావలి చెన్నయ్య**

బ్రిటిష్ పాలనలో గల సమైక్య భారతదేశంలో జనాభా లెక్కలు మొట్టమొదటిసారి 1827-28లో ఢాకా పట్టణ జనాభాను గణించడం జరిగింది. అదే సమయంలో బెనారస్‌లో కూడా జనగణన జరిగింది. బ్రిటిష్ భారత ప్రభుత్వంలో జనాభాలెక్కలు 10సంవత్సరాలకు ఒకసారి చొప్పున విలియం హంటర్, హెర్బర్ట్‌రిస్లే, హెడ్గర్ ట్రస్ట్స్, జెహెచ్ హట్టన్‌ల ఆధ్వర్యంలో జరిగాయి. వీరు కులాలపై పరిశోధన చేసిన సామాజిక శాస్త్రవేత్తలు. మొదటి జనగణన 1881లో మొట్టమొదట కాశ్మీరు తప్ప దేశవ్యాప్తంగా కులగణన శాస్త్రీయంగా జరిగింది. రెండవ జనగణన 1891లో కేవలం జనాభా లెక్కించడం జరిగింది. మూడవ జనగణన 1901లో విస్తృతస్థాయిలో విశ్లేషణ చేసి కులవృత్తుల వివరాలు సేకరించడం జరిగింది. నాలుగవ జనగణన 1911 దీంట్లో క్రిస్టియన్ల జనాభాను కూడా లెక్కించడం జరిగింది. ఐదవ జనగణన 1921లో కులం,తెగలు, జాతుల వివరాలుకూడా లెక్కించడమైంది. ఆరవ జనగణన 1931లో ఎస్సీ,ఎస్టీ, బిసి, భాష, మతం, వయస్సు నిర్ధారణ చేశారు. నిజానికి కులగణన డిమాండ్ ఇప్పటిదే కాదు. 1950లో మొదలైంది. కానీ అప్పటి ప్రధాన మంత్రి జవహార్‌లాల్ నెహ్రూ 1951 జనాభా లెక్కల్లో ఒబిసిలను లెక్కించడానికి ఒప్పుకోలేదు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలు మేరకు ఎస్సీ,ఎస్టీ జనగణన చేసి వారికి వారి జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించారు. కనుకనే 1947 నుండి ఎస్సీలు, 1950 నుండి ఎస్టీలు రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారు. 1953- 1955 మధ్య కాకా కాలేల్కర్ నివేదిక ప్రకారం దేశంలో 2399 ఒబిసి కులాలున్నాయి. అందులో 837 కులాలు అత్యంత వెనుకబడి ఉన్నాయి. కాలేల్కర్ కమిషన్ స్త్రీలను కూడా ఒబిసిలుగా పరిగణించాలని చెప్పింది. 1979లో ప్రధాన మంత్రి మొరార్జీదేశాయ్ జనతా పార్టీప్రభుత్వం సామాజికంగా ఆర్థికంగావెనుకబడిన తరగతులకోసం అప్పటి ఎంపి బిందేశ్వర్ ప్రసాద్ మండల్ నేతృత్వంలో కమిషన్ వేయబడ్డది. 1980న మండల్ కమిషన్ నివేదిక సమర్పించబడ్డది. ఈనివేదిక ప్రకారం దేశంలో ఒబిసిలు 52 శాతంపై మాటే. వీరికి విద్యా ఉద్యోగరంగాలలో 27శాతం రిజర్వేషన్ కల్పించాలని సిఫారసు చేసింది. కానీ కమిషన్ వేసిన ప్రభుత్వం అధికారం కోల్పోయింది. మండల కమిషన్ సిఫారసులకు వ్యతిరేకంగా ఉన్నత వర్గాల వారు దేశవ్యాప్త ఉద్యమాలు చేశారు. దీనిని మండల వర్సెస్ కమండల్ ఉద్యమం అంటారు. తర్వాత వచ్చిన ఇందిరా గాంధీ ప్రభుత్వం రాజీవ్ గాంధీ ప్రభుత్వం మండల్ కమిషన్ నివేదికను పక్కన పెట్టారు. 1990 ఆగస్టులో విపిసింగ్ ప్రభుత్వం మండల కమిషన్ సిఫారసులను అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఎట్టకేలకు 1992 నుండి కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలలో ఒబిసిలకు 27శాతం రిజర్వేషన్ అమలుపరచడం మొదలైంది. కొన్ని జాతీయ ప్రాముఖ్యమున్న సంస్థలునేటికీ ఒబిసిలకు రిజర్వేషన్లు అమలు చేయడం లేదు. 2011-12లో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక రాజకీయ ఆర్థిక కులగణన చేసింది కానీ వివరాలు ఇప్పటివరకు బయటకు రాలేదు. 2018లో బిజెపి ప్రభుత్వ హోమ్ మినిస్టర్ రాజ్‌నాథ్ సింగ్ కులగణన చేపడతామన్నారు కానీ నేటికది కలగా మిగిలిపోయింది. విశేషమేమంటే ఇదే బిజెపి పార్టీ ప్రభుత్వం కులగణన చేయడం కుదరదని 2021 సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టుకు తెలియచేసింది. 2022లో ఉదయపూర్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కులగణనకు మద్దతుగా నిర్ణయం తీసుకున్నది. సమాజ్‌వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, జనతాదళ్ యునైటెడ్ డిఎంకే,వైసిపి, తెలుగుదేశం, బహుజన్ సమాజ్ పార్టీ, తెలంగాణ భారత రాష్ట్ర సమితి, మొదలగు పార్టీలు కులగణనను సమర్థిస్తున్నాయి. బిజెపి, కొన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. కులగణన చేయకుండా ప్రభుత్వ పథకాలు కావచ్చు, చట్టసభల సభ్యత్వం కావచ్చు. ఉన్నత ఉద్యోగాలు కావచ్చు. అందరికీ చేరుతాయని అనడం



నమ్మశక్యం కాదు. నేడు దేశంలో ఆర్థిక,సామాజిక రాజకీయాలు మొత్తం కులం చుట్టే తిరుగుతున్నాయి. కులంలో నిగూఢంగా దాగిఉండి ప్రభావం చూపే సామాజిక హోదా, గౌరవ మర్యాదలు, ఆధిపత్యం, ఆధిక్యత అణచివేత, పేదరికం కులాన్ని రోజురోజుకు బలపరుస్తూ ప్రతిరంగాన్ని శాసిస్తున్నది. కులగణన, మండల కమిషన్ నివేదిక ప్రకారం దేశంలో 3743 పైగా కులాలు ఒబిసి జాబితాలో ఉన్నాయి. కానీ కేంద్రప్రభుత్వం ఇచ్చే ఒబిసి రిజర్వేషన్ల ప్రకారం 2479 కులాలు మాత్రమే నమోదు చేయబడ్డాయి. అంటే ఇంకా వివిధ రాష్ట్రాల్లో ఒబిసిలకు కల్పిస్తున్న రిజర్వేషన్ల పట్టికలోని కులాలు 3150. కేంద్రం 3743 ఒబిసి కులాలకు, వివిధ రాష్ట్రాలు 3150 బిసి కులాలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. ఇంకా 1260 బిసి కులాలకు రాష్ట్రాలు రిజర్వేషన్స్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. కులగణన చేయడం వలన ఏ కులంలో ఎందరు ఉన్నారు కచ్చితమైన లెక్క తెలుసుకొని వారి వారి జనాభాకనుగుణంగా రిజర్వేషన్ ఫలాలు, ప్రభుత్వ పథకాలు దక్కేటట్లు చూడవచ్చు. సామాజిక అసమానతలను దూరంచేయడానికి, అట్టడుగువర్గాలను ఉద్ధరించడానికి, వనరుల పంపిణీ సక్రమంగా జరగడానికి, కులాల సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక పరిస్థితులను తెలుసుకొని వారిపై దృష్టి కేంద్రీకరించి వారిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం. స్థిరనివాసం లేకుండా సంచార జీవితం గడిపే కులాలవారి లెక్కలు సేకరించి జనజీవ స్రవంతిలో కలిసేటట్లు చేయవచ్చు. నేటికీ సంచార జీవితం గడుపుతున్న కులాలు ప్రభుత్వ ఫలాలను అందుకోలేకపోతున్నవి. ఇలాంటి కులాలను లెక్కించకుండా గుర్తించకుండా అలాగే వదిలేస్తేవారు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. ఒబిసిలలో కొన్ని కులాల వరకు సంచార జీవితం గడుపుతూ విద్యలేక విత్తం లేక ఊరూరా తిరుగుతూ చాలీచాలని బతుకు వెళ్లదీస్తూ కనీసం వారికిగుర్తింపు చిరునామా కూడా లేదు. ఏ ఊర్లో ఉంటారో అదే వారికి చిరునామా. కనీసం వారికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు కూడా లేదు. కులాల వారీగా జనగణన జరపడం వలన వీరిసంఖ్య ఎంత అనితెలుస్తుంది. అప్పుడు ప్రభుత్వం సరైన ప్రోత్సాహం ఇచ్చి జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చి వారిని అభివృద్ధి చేయవచ్చు. దేశంలో ఒబిసిలు సుమారుగా 75 కోట్లకుపైమాటే. కులాలవారీగా సరైన లెక్కలు లేనందున ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగం ఎరుగని, శాసనసభ సభ్యత్వం దక్కని, పార్లమెంటు మెట్లెక్కని వేల కులాలెన్నో చీకటిలోనే మగ్గిపోతున్నాయి. కొన్ని కులాల వారికి అసెంబ్లీ పార్లమెంటులో అడుగుపెట్టి ఉండవచ్చు. కానీ ఆకులంమొత్తం అభివృద్ధి చెందినట్లు కాదు. కులగణనను వ్యతిరేకించేవారి వాదన మరోలా ఉంది. కులాలను లెక్కించడం వలన కుల వ్యవస్థ బలపడి కులానికి, కులానికి మధ్య విభజనకు దారి తీస్తుంది. సమాజంలో సామాజిక విభజనలు ఎక్కువై దేశవ్యాప్తంగా వైరుధ్యభావనలు ఏర్పడవచ్చు. భిన్నత్వంలో ఏకత్వం దెబ్బతినవచ్చు. కులానికి,దాని ఉపకులానికి మధ్య వైరుధ్యాలు ఏర్పడి ప్రభుత్వం నుండి లబ్ధిపొందే విషయంలో వారికి వారే కలహించుకునే అవకాశం ఉన్నది. కులాలను లెక్కించడం వలన ప్రతి కులం జనాభా ఎంత అనేది తెలుస్తుంది. అప్పుడు తక్కువ జనాభా ఉన్న ఉన్నత వర్గాలు ఎక్కువ జనాభా కలిగి ఉన్న ఎస్సీ,ఎస్టీ,బిసి ప్రజలను పాలిస్తున్నట్లు యావత్తు ప్రపంచానికి తెలిసిపోతుంది. ఈ మధ్యనే బీహార్‌లోని నితీష్‌కుమార్ ప్రభుత్వం రాష్ట్రమంతా సమగ్ర కులగణన చేసి ఎస్సీ,ఎస్టీ, బిసిలకు ఇస్తున్న 50శాతం రిజర్వేషన్లు రాష్ట్రచట్టసభలలో బిల్‌పాస్ చేసి 65శాతానికిపెంచింది. కానీ పాట్నా హైకోర్టు రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని పెంచిన రిజర్వేషన్లు కొట్టివేసింది. కానీ కేంద్రం 2019లో తాను అనుకున్న వెంటనే అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించింది. వీరికి రిజర్వేషన్ కల్పించడానికి శాస్త్రీయంగా జనాభా లెక్కలు చేయలేదు. మరి ఏ ప్రాతిపదికన పదిశాతం రిజర్వేషన్ కల్పించినట్లు. దేశ జనాభాలో సగానికిపైగానున్న బిసిలకు 27 శాతం రిజర్వేషన్ ఉంటే ఉన్నత వర్గాల వారి జనాభాకు సమానంగా 10శాతం రిజర్వేషన్ కల్పించా రు. ఫలితంగా పోలీసుల కంటే తక్కువ మెరిట్ వచ్చిన ఈ డబ్ల్యూఎస్ కోటాకింద విద్య,ఉద్యోగ రంగాలలో స్థానం కల్పించబడుతుంది. తమిళనాడులో జయలలిత ప్రభుత్వం రిజర్వేషన్లు 69శాతానికి పెంచి పార్టీలకతీతంగా తమిళనాడుకు చెందిన అందరూ ప్రజాప్రతినిధులను తీసుకొని ఢిల్లీకి పోయి పివి నరసింహారావు ప్రధానిగా ఉన్న కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి తమిళనాడు రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్డ్‌లో చేర్చింది ఫలితంగా తొమ్మిదవ షెడ్యూల్‌లోని అంశాలను న్యాయస్థానాలు ప్రశ్నించజాలవు. ప్రతి రాష్ట్రంలో తమిళనాడు తరహా ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించి 9వ షెడ్యూల్డ్‌లో ఉంచితే కనీసం రాష్ట్రస్థాయిలోనైనా ఒబిసిలకు న్యాయం జరుగుతుంది. ప్రభుత్వం దేశవ్యాప్త సమగ్ర కులగణన చేసి ఏ కులంవారు ఎంత అనేది లెక్కతేల్చి రాజకీయ ఆర్థిక ప్రాతినిధ్యం కల్పించినప్పుడే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది. ●

# జి.ఒ117రద్దు చేస్తేనే ప్రాథమిక విద్యకు ప్రయోజనం

**వాసిలి సురేష్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత విద్యాసంవత్సరం 2024-25లో అనేకపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. దీనికి కారణాలు అనేకం ఉన్నాయి. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు పెరగడం, ఉపాధ్యాయులపై ఒత్తిడి ఎక్కువగా ఉంటున్నది. దీంతో ఉపాధ్యాయులు బోధనకు అధిక సమయాన్ని కేటాయించలేకపోతున్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన విద్యాదీవెన, అమ్మఒడి వంటి సంక్షేమ పథకాలను వాటిని ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా వర్తింపచేయడంవల్ల అనేకమంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలల్లోకి తరలించారు. నిజంగా పేదవారికే అందవలసిన అమ్మవడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటి సంక్షేమ పథకాలు అనర్హులు కూడా లబ్ధిపొందారు. కారణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెల్లరేషన్ కార్డును అనర్హులు కూడా చాలా సులభంగా పొందగల్గుతున్నారు. తెల్లరేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుండడంతో అనర్హులు కూడా తెల్లరేషన్ కార్డులను అక్రమ మార్గంలో పొందుతున్నారు. కాబట్టి ప్రస్తుత ప్రభుత్వమైనా తెల్లరేషన్ కార్డులపై సమగ్రంగా పరిశీలించి అర్హులకు మాత్రమే ఉండేలాచేసి అనర్హుల తెల్లరేషన్ కార్డులను రుద్ద చేయాలి. ఇరవై అయిదు శాతం ఫ్రీ సీట్లను ప్రైవేట్ స్కూల్స్‌లో కల్పించడం జరుగుతున్నది. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపిస్తున్నారు. కాబట్టి ప్రస్తుత ప్రభుత్వం సరైన వసతులు, ప్రణామాలు లేని ప్రైవేట్ పాఠశాలలను మూసి వేయాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎక్కువ పాఠశాలల్లో టీచర్లు ఒకరు, ఇద్దరు లేదా కొన్ని చోట్ల ముగ్గురుంటున్నారు. దీనికికారణం తరగతులతో సంబంధం లేకుండా పిల్లల సంఖ్య నిష్పత్తితో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయడం జరుగుతున్నది. ఏకోపాధ్యాయ పాఠశాలలో ఒక్క టీచరే ఒకటి నుంచి అయిదు తరగతులలో బోధన నిర్వహించాల్సి వస్తుంది. అంతేగాక బోధనేతర పనులు అదనంగా చేయవలసి ఉంటుంది. ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న స్కూళ్లల్లో ఒక్కోటీచర్ కనీసం 2,3 తరగతులు చూడవలసి వస్తుంది. ఉపాధ్యాయులు ఎంతో ఓపికతో, ప్రణాళికతో పని చేయాల్సి ఉంటుంది. కానీ ఆ పని చేయనీయకుండా రోజుకో కొత్తకొత్త పనులు కేటాయిస్తూ ఉండటంతో తెలియని ఒత్తిడిని అధికారుల ద్వారా పొందుతున్నారు. దీంతో ఉపాధ్యాయుల మీద పని ఒత్తిడి అధికమవుతోంది. ప్రస్తుతం ఉపాధ్యాయుడు ప్రశాంతంగా తమ విద్యార్థులకు చదువు చెప్పలేని పరిస్థితి తయారైంది. కొంత మంది ఉన్నత అధికారుల వలన, స్కూళ్లలో అమలవుతున్న మౌలిక వసతులకల్పనలో సివిల్ వర్క్స్ పనుల వలన ఉపాధ్యాయులపై ఒత్తిడి ఎక్కువగా ఉంటున్నది. గతంలో అమ్మఒడి అనే పేరుతో పిల్లలకు నగదుపంపిణీ మొదలు చేసిందే పేదవారు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో మొదలైయింది. గతప్రభుత్వంలో విద్యాశాఖమంత్రి ఈపథకం ప్రభుత్వ విద్యార్థులకే అని చెప్పగానే ప్రభుత్వ స్కూల్స్ లో నమోదు బాగా పెరిగింది. కానీ దీనితో కంగారుపడిన ప్రైవేట్ యాజమాన్యాలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ప్రతితల్లికి అని ప్రకటనచేసింది. దాంతో ప్రభుత్వస్కూళ్లనుంచి విద్యార్థుల వలసలు మొదలయ్యాయి. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్య,వసతులు, యూనిఫామ్, బుక్స్, మధ్యాహ్నభోజనం అన్నిఇస్తున్నా అవివద్దని వేలాది, లక్షలాది రూపాయల ఫీజుల రూపంలో చెల్లిస్తూ ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నవారికి అమ్మఒడి లాంటి సంక్షేమ పథకాల నుంచి లబ్ధి అవసరమా? ప్రస్తుత ప్రభుత్వం ఇస్తామంటున్న తల్లికి వందనం ప్రభుత్వ స్కూళ్లలో చదివించే వారికి మాత్రమే అమలయ్యేలాచూడాలి. 117జీవో అమలు చేయడంవల్ల ఒకే కాంపౌండ్‌లోని 250మీటర్ల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలోని మూడు, నాలుగు ఐదు తరగతులు దగ్గరలో ఉన్నపాఠశాలలోకి కలిశాయి. దీంతో 15వేల పాఠశాలల్లో ఒకటి, రెండు తరగతులతో పాఠశాలల్లో చదువులు సవ్యంగా సాగటం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా 117 జీవో రద్దుచేసి ప్రతి ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదు తరగతులు ఉండేలా చూడాలి. ●

# ప్రజావాక్కు



## నగదు తీసుకోవడం సులువయేనా!

దేశంలో 2024 మార్చి నాటికి వివిధ బ్యాంకులలో క్లెయిమ్ చేయని డిపాజిట్లు మొత్తం రూ.78వేల కోట్లకు చేరింది. పలువురు ఖాతాదారులు వివిధ బ్యాంకుల్లో నగదు డిపాజిట్ రూపంలో జమచేసి వారసుని పేరు పెట్టకుండానే బాండ్లుతీసుకోవడం ఆతర్వాత మరణించడం, మర్చిపోవడం వంటి వివిధ కారణాలతో వాటిని తిరిగి క్లెయిమ్ చేసుకోలేకపోతున్నారు. ఈమొత్తం ప్రతియేడాది అంతకంతకు పెరిగిపోతుంది. ఈ సమస్యకు పరిష్కారం దిశగా కేంద్రం చర్యలు చేపట్టింది. ఇకపై ఒక్కో డిపాజిట్ ఖాతాకు ప్రస్తుతం ఉన్న ఒక నామినీకి బదులునలుగురు నామినీలను అనుమతించాలని కేంద్రం నిర్ణయించింది. ఇది అమలులోకి వస్తే డిపాజిట్ దారుడు మరణిస్తే వారసులు నగదు తీసుకోవడం సులువు కానుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## పుష్కరిణిని పరిశుద్ధంగా ఉంచాలి

అతి పవిత్ర జలాలతో ఏర్పరిచిన స్వామి సేవలకై నిర్దేశించబడినతిరుమల పుష్కరిణిని పరిశుద్ధంగాఉంచాలి. అందులో భక్తులకు స్నానాలు నిషేధించాలి. ఎందుకంటే ఆ నీరు గోదావరి, కృష్ణ,గంగానది,పెన్న తదితర జీవనదులలా నిరంతర ప్రవాహాలతో, పారేనీరుకాదు కాబట్టి ఎంతసబ్బులు వద్దన్నా వస్త్రాలు సర్ఫ్‌తో ఉతకవద్దన్నా పిల్లలు పెద్దలు పుష్కరిణిలో వారు ధరించిన వస్త్రాలతో మునిగి స్నానాలు చేయడం సమంజసంకాదు. వారు దిగిన గదులలో చక్కటి పంపునీటి సదుపాయం ఉంటుంది కదా. తిరుమలలో ప్రతి అణువూ పవిత్రమే. ప్రభుత్వం ఈ విషయంగా సముచిత నిర్ణయం ఆలోచించి తీసుకోవాలి.

-ఆర్.కె, హైదరాబాద్

## మంచినీళ్ల వ్యాపారం పేరిట అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్‌వాటర్ పేరిట కోట్లరూపాయల అక్రమ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు,నగరాలలో గుర్తింపులేని వాటర్ ప్లాంట్‌ల పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్ల వ్యాపారం నడుస్తుంది. ఒక్కో వాటర్ క్యాన్‌కి రూ.20నుండి రూ.30 వరకు వసూలుచేయడం జరుగుతుంది. మినరల్‌నీళ్లు తాగడంవల్ల కీళ్లనొప్పులు,అనారోగ్యం బారినపడుతున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## సంకీర్ణ ప్రభుత్వం

ఆఫీసులో బాస్‌కి ఉన్నంత స్వేచ్ఛమిగిలిన ఉద్యోగులకి ఉండదు. అలాగే స్కూల్ హెడ్మాస్టర్, ఇంటి పెద్ద, నాయకుడు, వీరి పట్ల వినయ విధేయతలు కనబరుస్తున్నా అణిగిమణిగి ఉండాలి. తాము ఏనిర్ణయం తీసుకున్నా ఏంచేస్తున్నా బాస్‌కి, హెడ్మాస్టర్‌కి,ఇంటిపెద్ద,నాయకుడికి తెలియచేయాలి. వారి అంగీకారం తీసుకోవాలి. కాదూ కూడదూ ఇష్టమొచ్చినట్టు ఉంటామంటే చేస్తున్న ఉద్యోగాలు పోతాయి. కుటుంబ సభ్యులు మరో విధంగా బాధపడవలసి ఉంటుంది. ప్రధాని మోడీ పరిస్థితి కూడా ఇలానేఉంది. ఆయన ఇప్పుడు,హెడ్మాస్టర్ కాదు. బాసూ కాదు. ఇంటిపెద్ద కాదు. సర్వస్వతంత్రుడుకాని నాయకుడు మాత్రమే. తెలుగుదేశం, జెడియు, మరికొన్ని చిన్న పార్టీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉన్నారు. తమకు వ్యతిరేకంగా ఏం చేసినా ఈ పార్టీ నాయకులు ఊరుకోరు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## చేనేత పార్కుల పథకాన్ని అమలు చేయాలి

చేనేతపార్కులను తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ప్రారంభించాలని ప్రధాని తలపెట్టిన ఈ పథకం విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరంఉంది. కాకతీయుల కాలం నాటికే ప్రసిద్ధి చెందిన వరంగల్ ధర్రీలు, పల్లవుల కాలం నాటికే ప్రసిద్ధి చెందిన కాంచిపట్టు లాంటివి చారిత్రక నేపథ్యాలుగా తోస్తుండగా భౌగోళికంగా ఉన్న కృష్ణ,కావేరి,సరయు, ఛాంబల్ నది తీరాలు పొడుగుపింజ పత్తి అంటే ఏడూ గింజల పత్తి పండించడానికి సహాయకారిగా ఆ భూములు నిలుస్తున్నాయి. అంతమాత్రమే కాదు తెలంగాణలోని పోచంపల్లి నుండి గద్వాల్ నారాయణ పేట వరకు అది ఒక చేనేత కారిడార్‌గా అభివృద్ధి చేయడానికి విస్తృతమైన అవకాశాలున్నగనిగా నిలుస్తుంది.

-భారత అవినాష్, జనగామ

## అవగాహన కల్పించాలి

మనిషి ఎవరైనా జీవిత కాలంలో కలిగితే ధనం లేక సేవను దానంచేయగలరు. లేదా మరణాంతరందేహంలోఏదైనా భాగం, లేదా పూర్తిదేహం దానంచేయడం ఒక అపూర్వత్యాగం. ప్రమాదాల్లో అవయవాలు దెబ్బతిన్న వారికి వేరొకరి అవయవం ద్వారా జీవించడం వైద్యుల ప్రతిభ, దానం చేసిన వ్యక్తి గొప్పతనం. సరైన సమయంలో దొరక్క ఎన్నో ప్రాణాలు పోతున్నా

-బి. రామకృష్ణ, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు



రామ కిష్టయ్య సంగనభట్ల

పంతొమ్మిది వందల ఎనభైరెండు ఆగస్టు తొమ్మిదిన జెనివాలో అటవీవనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26మందిస్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదివాసీల కోసం కూడా ఒక రోజు ఉండాలని ఐక్యరాజ్యసమితిని కమిటీ కోరగా, ఆదివాసుల సంరక్షణ చట్టాలకు ఐక్యరాజ్యసమితి ఆమోదం తెలిపింది. 1992నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనంచేసి విశ్లేషించింది. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతిసంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం యేటా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని 1994లో ప్రకటించింది. 1994 నుండి 2014 వరకు ఆ మధ్యకాలాన్ని ఆదివాసీలఅభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీలు అంతరించిపోతున్న తరుణంలో వారి సంరక్షణ దిశగా ఐక్యరాజ్యసమితి చర్యలు చేపట్టింది. 1997లో గిరిజనులకు ప్రత్యేక చట్టాలు,హక్కులను కల్పిస్తూ, ప్రపంచ దేశాల ప్రతినిధులను తీర్మానానికి ఆహ్వానించింది. 143 ఐరాస సభ్యదేశాలు ఓటింగ్‌లో పాల్గొనగా 125 దేశాల ప్రతినిధులు తీర్మానాన్ని ఆమోదించారు. 14 మంది తటస్థ వైఖరి తెలపగా, కేవలం నలుగురు వ్యతిరేకించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఈ సనాతన ప్రజలను కాపాడవలసిన బాధ్యతమనపై ఉన్నది. అందుకు ప్రతి దేశం కొత్త చట్టాలు రూపొందించడం, వాటిని అమలు చేయడం, తద్వారా జీవించే హక్కుతోసహా ఆధునిక మానవునికి గల అన్ని హక్కులూ వారికి ఇవ్వవలసి ఉన్నది అని 1994 డిసెంబర్ 23న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 49/214 తీర్మానంలో పేర్కొన్నది. అప్పటి నుంచి గిరిజన హక్కులు, వారికి ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీల గురించి అవగాహన కల్పించేందుకు యేటా ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. బతుకు పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళ



కళలాడుతుండేవి. సాటి మానవులుగా అనేక దేశాల్లో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు కూడా లేవు. ప్రపంచంలో సుమారు ఏడు వేల భాషలు ఉంటే అందులో ఆదివాసీ తెగలు మాట్లాడే భాషలే నాలుగు వేలుఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. నేడు అత్యధికులు మాట్లాడే, వాడే ఆరు భాషలు గతంలో అంతరించి పోయిన ఆదివాసీ తెగలు వాడినవే. నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్లు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ఆదివాసీలు, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. మనదేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించబడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం వేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాసప్రాంతాలలో ఉమ్మడి భూమిక హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2006లో చట్టంచేయబడింది. చట్టంప్రకారం అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వొచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లుకావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి, అటవీ ప్రాంతం నుంచి నెట్టివేయబడుతున్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టి హక్కూ లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారు. ఆదివాసీ తెగల వాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించిపోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకొని గిరిపల్లెలు నేటికీ ఉన్నాయి. విద్య,వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తాండాల్లో నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగడానికి నీటి సౌకర్యంకూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికీ పోడు భూముల సమస్య,అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభలద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసా చట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. ●

# ఉభయ సభల్లో ఫొగట్ అనర్హతపై రగడ



## ఛైర్మన్‌ను అవమానించారని జగదీప్ ధన్‌ఖడ్ వాకౌట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** రాజ్యసభలో ఒలింపిక్స్ క్రీడాకారిణి వినేష్ ఫొగట్‌పై చర్చకు అనుమతించకపోవడంతో ఇండియా కూటమి సభ్యులు లేవనెత్తిన నిరసనలకు నొచ్చుకున్న రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కొద్దిసేపు సభనుంచి నిష్క్రమించారు. ఒలింపిక్స్ క్రీడల్లో 100 గ్రాముల బరువు ఎక్కువ ఉన్నదని వినేష్ ఫొగట్‌పై నిర్వాహకులు అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రధాని నరేంద్రమోడీ నుంచి అఖిలపక్ష నాయకులు,ప్రజాప్రతినిధులు అందరూ కూడా తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ఫైనల్‌లో పసిడిపతకం సాధించే ఫొగట్‌పై అనర్హత వేటు వేయడం కుట్రపూరితమేనని విమర్శించారు.

రానురాను రాజకీయ రంగు పులుముకున్న ఫొగట్ వ్యవహారం గురువారం కూడా ఉభయ సభలను కుదిపేసింది. సభాధ్యక్షుడికి ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆయన అసహనం తెలిపారు. అంతకుముందు సభలో ఇండియా కూటమి సభ్యులు పసిడిపతకం సాధించే ఆస్కారం ఉన్న వినేష్ ఫొగట్‌పై జరి గిన బహిష్కరణ వేటుపై చర్చించాలంటూ ఇండియా కూటమి సభ్యులు పట్టుబట్టారు. ఫొగట్‌పై వేసిన అనర్హతవేటు అన్యాయమని ఈ అంశంపై చర్చించాలని పట్టుబట్టారు. అయితే ఉపరాష్ట్రపతి అందుకు అంగీకరించకపోవడంతో నిరసనలు, నినాదాలతో ఇండియాకూటమి సభ్యులు హోరెత్తించి సభనుంచి వాకౌట్‌చేసారు. సభలో కాంగ్రెస్ నేత మల్లిఖార్జున్‌ఖర్గే, టిఎంసి నేత డెరెక్ ఓబ్రెయిన్‌లు లేచి మాట్లాడబో తుండగా వారిని సైతం వారించారు. ఫొగట్‌కు జరిగిన అన్యాయంపై చర్చించాలంటూ ఇండియా కూటమి సభ్యులు పట్టుబట్టారు. పసిడిపతకం గెలిచే అవకాశాలు ఎన్నో ఉన్నాయని, అది గెలిస్తే కుస్తీపోటీల్లో మొట్టమొదటి పసిడి పతక విజేతగా ఆమె నిలిచేదని అన్నారు. డెరెక్ ఓబ్రెయిన్‌ను కూడా అలాగే అడ్డుకున్నారు. మీరు సభాధ్యక్ష స్థానంపై నినాదాలుచేస్తున్నారని, మీ వ్యవహార శైలి అత్యంత అధ్వాన్నంగా ఉందని మీచర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని, ఇలాగే కొనసాగితే నేను మీకు తలుపులు చూపించాల్సిందేనని ధన్‌ఖడ్ అన్నారు. దీనితో నిరసనలు పెద్దవిగా మారి విపక్ష ఎంపిలు వాకౌట్‌చేసారు. జాతిమొత్తం ఎంతో బాధపడుతోందని, కానీ విపక్ష ఎంపిలు సభాసాంప్రదాయాలు పాటించడం లేదని తీవ్రవ్యాఖ్యలుచేసారు. ముందురోజు కూడా ఇండియా కూటమి సభ్యులు లోక్‌సభ నుంచి వాకౌట్‌చేసారు.

క్రీడామంత్రి మన్సుక్ మాండవీయ ఇచ్చిన నివేదికపై వారు తీవ్రంగా మండిపడ్డారు. ఇదిలా ఉండగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ కూడా ఫొగట్‌పై అనర్హత వేటు వేయడాన్ని తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. 50 కిలోల బరువుకు సంబంధించి ఫొగట్ 100 గ్రాములు ఎక్కువ బరువు ఉండటంతో అనర్హత వేటు వేసారు. తీవ్ర వ్యాకులత చెందిన వినేష్ ఫొగట్ నాపై ఒలింపిక్స్ గెలిచిందని, కుస్తీ గెలిచిందని తాను ఓడిపోయానని వ్యాఖ్యలుచేస్తూ ఇక తాను రిటైర్‌మెంట్ తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఆమె రిటైర్మెంట్‌పై పలువురు క్రీడాకారులు, పలువురు నాయకులు పునరాలోచన చేయాలని, అధైర్యపడవద్దంటూ ఆమెకు సందేశాలు పంపించారు.



# బెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్ కన్నుమూత

## జ్యోతిబసు తర్వాత 11 యేళ్లు పాలించిన ముఖ్యమంత్రి

### వామపక్ష ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న నేత

**కొల్‌కత్తా,ఆగస్టు 8:** బెంగాల్ మాజీ మంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య(80)కన్ను మూశారు. కొంతకాలంగా శ్వాసకోశ సంబంధితన సమస్యలలో బాధపడుతున్నారు. గతేడాది న్యూమోనియా సోకడంతో పలు అనారోగ్య సమస్యలు తలెత్తాయి.అయితే గురువారం తీవ్ర అస్వస్థకులోనై బుద్ధదేవ్ మృతి చెందారు. భట్టాచార్యకు భార్య మీరా, కుమారుడు సుచేతన్ ఉన్నారు. మార్చి1, 1944న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన బుద్ధవేవ్.. కోల్‌కత్తాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో ఉన్నత చదువులు చదివారు. బెంగాల్ సాహిత్యం చదివిన ఆయన ఉపాధ్యాయుడిగా కెరీర్ మొదలు పెట్టారు.ఇక ప్రజాసేవే లక్ష్యంగా 1966లో రాజకీయాల్లోకి వచ్చి.. పలు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 1968లో జరిగిన వియత్నాం ఉద్యమానికి మద్దతు ఇచ్చారు.1977లో కాశీపర్-బెల్గాచియా నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. మొదటిసారే గెలవడమే కాదు.. సమాచార శాఖ మంత్రిగా పదవి కూడా చేపట్టిరు. 1982 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోసిపూర్ నియోజకవర్గం నుంచి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత 1984లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1987లో జాదవ్‌పూర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ సారికూడా మొదటిసారిమాదిరగానే సమాచారశాఖ మంత్రిగా పనిచేశారు.1991లో సమాచార శాఖతోపాటు సాంస్కృతిక వ్యవహారాలు,పట్టణాభివృద్ధి,మునిసిపల్ వ్యవహారాల శాఖలకు మంత్రిగా తన కర్తవ్యాలను నిర్వర్తించారు. అలా పార్టీకి విధేయుడిగా ఉండడంతోపాటు ఈయనపైన అవినీతి ఆరోపణలు కూడా ఉన్నాయని అప్పట్లో పెద్ద చర్చజరగడం ..కొన్ని నెలల వ్యవధిలోనే తిరిగి జ్యోతి బసు మంత్రివర్గంలో చేరారు.1996 ఎన్నికల్లో గెలిచిన తర్వాత జ్యోతిబసుకు అనారోగ్యంతో బాధపడుతుండదటంతో నాడు సీనియర్‌గా ఉన్న భట్టాచార్య డిప్యూటి సిఎం, హోం శాఖ కూడా బాధ్యతలు కూడా అప్పగించారు.2000లో బసు రాజకీయాలకు దూరమైన తర్వాత బుద్ధదేవ్ దశతిరిగింది.ఆ తర్వాత జరిగి 2006 అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం గెలుపులో ప్రధానపాత్ర పోషించారు. దీంతో రెండోసారి సీఎంగా ఎన్నికయ్యారు.

అలా జ్యోతిబసు తర్వాత ముఖ్యమంత్రిగా మంచి పేరు సంపాదించుకున్న భట్టాచార్జీ..నాడు తీసుకున్న కొన్ని నిర్ణయాలు,సంస్కరణలతో పార్టీ ఓటమిని చవిచూసింది.రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన్పటికీ సాధారణ జీవితాన్ని గడుపుతూ వచ్చారు. బాలీగంజ్‌లోని చిన్న ఇంట్లో నివసించడం, సిఎంగా కూడా ఇక్కడ్నుంచే విధులు నిర్వర్తించడం ఈయన స్పెషాలిటీ. ఆఖరికి అదే ఇంటిలోనే తుదిశ్వాస విడిచారు. రెండు దఫాలుగా సిఎంగా పని చేసిన భట్టాచార్య రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. జ్యోతిబసు తర్వాత రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లో ఈయన పేరు ఎక్కువగా వినిపించేది. 34 ఏళ్ల పాటు పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు పాలన సాగగా.. ఇందులో బుద్ధదేవ్ పాత్ర కీలకం.. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం సాధించినప్పుడు 2011 ఎన్నికలలో భట్టాచార్య సిపిఎంకు అన్నీ తానై ముందుకు నడిపించారు. ఈయన హయంలో జరిగిన సింగూర్ టాటా నానో వివాదం, నందిగ్రామ్ హింస ఎప్పటికీ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేరని చెబుతుంటారు. ఈ వివాదాల కారణంగానే పార్టీ నుంచి బయటికి పంపడం, కాంగ్రెస్‌లో చేరడం చకచకా జరిగిపోయాయి. ఇదిలా ఉంటే జనవరి 2022లో కేంద్ర మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను ప్రకటించగా.. అవార్డును తిరస్కరించారు.



# బంగ్లాలో అనిశ్చితికి పాకిస్థాన్ ఆజ్యం పోస్తోంది - హసీనా తనయుడు

**ఢాకా, ఆగస్టు 8:** బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ అనంతరం షేక్ హసీనా తిరిగి స్వదేశానికి వస్తారని ఆమె తనయుడు సాజీబ్ వాజెద్ జాయ్ పేర్కొన్నారు. బంగ్లాకు తిరిగి వచ్చిన తర్వాత క్రియాశీల రాజకీయాల్లో ఉంటారా? లేదా? అన్న విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. తల్లి షేక్ హసీనా దేశం విడిచివెళ్లిపోయిన అనంతరం నెలకొన్న పరిణామాలపై దేశంలో కొనసాగుతున్న అనిశ్చితికి పాకిస్తాన్ ఐఎస్ఐ ఆజ్యంపోస్తోందని ఆరోపించారు. తన తల్లికి రక్షణ కల్పించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు హసీనా తనయుడు సాజిద్ వాజెద్ పేర్కొన్నారు. అవామీలీగ్ పార్టీ భారత్‌కు అన్ని వేళలా స్నేహపూర్వకంగా కొనసాగుతోందని, బంగ్లాదేశ్‌లో ఆపార్టీ నేతలు సురక్షితంగా ఉండేందుకు, అక్కడ ప్రజాస్వామ్య పునరుద్ధరణకు అంతర్జాతీయ సమాజంపై భారత్ ఒత్తిడి తీసుకురావాలని విజప్తి చేశారు.

# రేపు వయనాడ్‌కు ప్రధాని మోడీ




## వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే జరుపనున్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ప్రకృతి సృష్టించిన భీభత్సంతో కేరళ వయనాడ్ జిల్లాలోని చూరల్మల, ముండక్క గ్రామాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టు 10న ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. అలాగే నిరాశ్రయులు తలదాచుకున్న పురావాస కేంద్రాలను ఆయన ఈ పర్యటనలో భాగంగా సందర్శిస్తారు. వయనాడ్‌లో చోటు చేసుకున్న ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోడీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో పాటు కేరళ, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన ఎంపిలు విజ్ఞప్తి చేసారు. అలాంటి వేళ ప్రధాని మోడీ వయనాడ్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన అనంతరం జాతీయ విపత్తుగా ప్రధాని మోడీ ప్రకటించే అవకాశముందని తెలుస్తోంది. వయనాడ్‌లో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగి పడడంతో మృతుల సంఖ్య 417కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని సమాచారం. అలాగే వందలాది మంది గల్లంతయ్యారు. వారికోసం నేటికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. 10 వేల మందికి పైగా నిరాశ్రయులు వివిధ పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్నారు. లోక్‌సభలో జీరో అవర్‌లో వయనాడు అంశంపై వాడి వేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ వయనాడ్ ప్రజలకు నష్ట పరిహారం ప్రకటించాలని మోడీ ప్రభుత్వాన్ని రాహుల్ డిమాండ్ చేశారు. ఈ విపత్తు సంభవించిన ప్రాంతాల్లో తాను పర్యటించారన్నారు. ఈ విపత్తులో మొత్తం కుటుంబం కుటుంబమే తుడుచుపెట్టుకుని పోయిందన్నారు. ఇక కొన్ని చోట్ల కుటుంబంలో ఒక్కరు మాత్రమే మిగిలారని చెప్పారు. అదీ కూడా ఇంట్లో పెద్ద వారు లేకుంటే చిన్నారుల్లో ఒక్కరే మిగిలి ఉన్నారని ఇటువంటి ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు.

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ ఇటీవల వయనాడ్ జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల కీలక ప్రకటన చేశారు. భారీ వర్షాలు, వరదలపై కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించామని చెప్పారు. కానీ కేరళ ప్రభుత్వం తమ హెచ్చరికలను బేఖాతరు చేసిందన్నారు. దీనిపై కేరళ సిఎం పినరయి రవి స్పందించారు. మోడీ ప్రభుత్వం ఎటువంటి హెచ్చరికలు జారీ చేయలేదన్నారు. ఆ క్రమంలో హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా కేరళ సిఎం ఖండించారు.

# ట్రంప్ ఓడిపోతే.. అశాంతి!

## అధికార మార్పిడి శాంతియుతంగా జరగదంటూ బైడెన్ ఆందోళన



**వాషింగ్టన్, ఆగస్టు 8:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విషయంలో అధ్యక్షుడు జో బైడెన్ ఆందోళన వ్యక్తం చేశారు. నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓడిపోతే కమలాహారిస్‌కు శాంతియుతంగా అధికారాన్ని దక్కనిస్తారన్న విశ్వాసం తనకు లేదని వ్యాఖ్యానించారు. ఒక అంతర్జాతీయ మీడియా ఇంటర్వ్యూలో ఈ సందేహం వ్యక్తం చేశారు. 2025 జనవరిలో అధికార మార్పిడి శాంతియుతంగా ఉంటుందా? అని అడిగిన ప్రశ్నకు బైడెన్ సమాధానమిస్తూ ట్రంప్ ఓడిపోతే, నాకు ఆ విశ్వాసం లేదు అని అన్నారు. 2021లో జనవరి 6న ట్రంప్ మద్దతుదారులు క్యాపిటల్ హిల్‌పై దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. జో బైడెన్ గెలుపును ధృవీకరించేందుకు కాంగ్రెస్ ఉభయ సభలు సమావేశమవగా వేలాది మంది ట్రంప్ మద్దతుదారులు ఈ ప్రక్రియను అడ్డుకునేందుకు యత్నించారు. బారికేడ్లు దాటుకుని, గోడలు ఎక్కుతూ భవనం లోపలికి దూసుకొచ్చాక వారిని అడ్డుకునేందుకు పోలీసులు కాల్పులు జరపగా పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు కొన్ని గంటల ముందు నాటి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ ప్రసంగం చేశారు. బైడెన్ తన ఓట్లు దొంగిలించి ఎన్నికల్లో గెలిచారని ఆరోపించారు. ఆ తర్వాతే తీవ్ర ఘర్షణలు జరగడం గమనార్హం. గత పరిణామాల నేపథ్యంలోనే బైడెన్ నుంచి స్పందన వచ్చింది. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వ రేసులో ఉన్న అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ మిచిగాన్‌లోని రోమోలస్‌లో నిర్వహించిన ర్యాలీలో పాలస్తీనా మద్దతుదారులు నిరసన గళం వినిపించారు. కమలా మేం ఊచకోతకు ఓటేయం అని నిరసించారు. ప్రజాస్వామ్యంపై నాకు నమ్మకం ఉంది. అందుకే నేనిలా మీ ముందు ఉన్నాను. ప్రతి ఒక్కరి గొంతునూ వినిపించాల్సిందే.

అయితే ప్రస్తుతం నేను మాట్లాడుతున్నాను అంటూ వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. అదే పనిగా నినాదాలు చేయడంతో ఆమె ఒకింత అసహనానికి గురయ్యారు. ట్రంప్ గెలుపును కోరుకుంటే అదే చెప్పండి. లేదా నేను మాట్లాడతాను అని స్పష్టం చేశారు. అధ్యక్ష రేసు నుంచి బైడెన్ వైదొలగడంతో హారిస్ బరిలో నిలిచిన సంగతి తెలిసిందే. ఆమె అభ్యర్థిత్వాన్ని డెమోక్రాట్లు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమెకు పార్టీ నుంచి అనుహ్య మద్దతు దక్కుతోంది. బరాక్ ఒబామా కూడా తన సహకారం ఉంటుందని తెలిపారు.

# రూ.25 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడిన ఇడి అధికారి


**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ముంబయి కేంద్రంగా ఉన్న ఆభరణాల వ్యాపారినుంచి 20 లక్షలు లంచం తీసుకుంటుండగా ఇడి అసిస్టెంట్ డైరెక్టర్‌ను సిబిఐ అధికారులు అరెస్టుచేసారు. ఈడీ జ్యూయెలర్ ఆవరణల్లో ఈనెల 3,4 తేదీల్లో విస్తృత స్థాయి తనిఖీలుచేసింది. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ డైరెక్టర్ సందీప్‌సింగ్ యాదవ్ జ్యూయలర్ కుమారుడిని అరెస్టుచేస్తామని బెదిరించి 25 లక్షలు డిమాండ్‌చేసారు. సంప్రదింపుల్లో ఈ మొత్తం 20 లక్షలకు తగ్గించినట్లు సిబిఐ వెల్లడించింది. కేంద్ర ప్రత్యక్ష పన్నులబోర్డు సిబిడిటి అధికారిగాకూడా పనిచేస్తున్న యాదవ్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఇదిలాఉంటే మరో సంఘటనలో సిబిఐ ముంబయి కస్టమ్స్ సూపరిటెండెంట్‌ను కూడా అరెస్టుచేసింది. అంతర్జాతీయ కొరియర్ టెర్మినల్ సహార్ ఎయిర్‌పోర్టు అంధేరిలో పనిచేస్తున్న ఆయన్ను 80వేలు లంచం డిమాండ్ చేసినందుకుగాను ఆయన్ను అరెస్టుచేసింది. ఒక విదేశీ దిగుమతి కన్సైన్‌మెంట్‌కు సంబంధించి ఆయన లంచం డిమాండ్‌చేయడంతో అరెస్టు అయినట్లు తేలింది. ఈ అధికారిపై గతనెలలోనే కేసు నమోదు చేసామని, ఫిర్యాది చైనానుంచి యంత్రాల విడిభాగాలను దిగుమతిచేసున్నాడని, వాటిని ముంబయి అంతర్జాతీయ కొరియర్ టెర్మినల్‌కు గతనెల 6వ తేదీ వచ్చాయని చెప్పారు. కస్టమ్స్ అధికారి దిగుమతి సుంకం సుమారు 2.80 లక్షలుచెల్లించాలని, అయితే సుంకం లేకుండా క్లియర్‌చేయాలంటే 1.40 లక్షలు చెల్లించాలని డిమాండ్‌చేసాడు. ఈ మొత్తం కూడా సుంకంలో 50శాంగా ఉంది. సంప్రదింపుల్లో లక్ష రూపాయలవరకూ వచ్చి తర్వాత 80 వేలకు సెటిల్‌చేసుకున్నట్లు తేలింది. అయినా కూడా ఫిర్యాదిదారుడులంచం ఇవ్వడం ఇష్టంలేక సిబిఐని సంప్రదించాడు. తన కార్యాలయంలోనే లంచం ఇస్తుండగా ఆతడిని అరెస్టుచేసారు.

# 73 లక్షల సిమ్‌కార్డులు రద్దుచేసాం

## పార్లమెంటులో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** మొబైల్ సిమ్ కార్డుల రీ వెరిఫికేషన్‌లో 73 లక్షల సిమ్‌కార్డులను రద్దు చేసినట్లు కేంద్రం ప్రకటించింది. అన్ని మొబైల్ రీకనెక్షన్లను వెరిఫై చేయాలని టెల్కోలకు డాట్ ఆదేశాలు జారీచేయడంతో ఈ వెరిఫికేషన్‌లో టెలికాం కంపెనీలు మొత్తం 73 లక్షల సిమ్ కార్డులు రద్దుచేసినట్లు కేంద్రం పార్లమెంటుకు వివరించింది. నకిలీ ఐడిలతోను, తప్పుడు వెరిఫికేషన్ పత్రాలతో సిమ్‌కార్డులు పొందేవారిని గుర్తించేందుకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించినట్లు కేంద్రం వెల్లడించింది. ఇప్పటివరకూ 81 లక్షల అనుమానిత మొబైల్‌కనెక్షన్లను డాట్ గుర్తించిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. వివరాలను ధృవీకరణలో విఫలమైన కంపెనీలు ఆ కనెక్షన్లను రద్దు చేసాయని, నకిలీ ఐడిలు లేదా అడ్రస్‌లతో తప్పుడు కనెక్షన్లుపొందినవారినిగుర్తించేందుకు డాట్ ఒక వ్యవస్థని రూపొందించి నట్లు కేంద్రం ప్రకటించింది. నకిలీ రుజువులతో సిమ్ కార్డులుయాక్టివేట్‌చేయడానికి సంబంధించిన ప్రశ్నకు కూడా మంత్రి వివరణ ఇస్తూ పాన్ ఇండియా ప్రాతిపదికన అన్ని ఆపరేటర్లలో ఒక వ్యక్తి కలిగి ఉండే మొబైల్ కనెక్షన్‌ల నిర్ణీత పరిమితిని మించి దాదాపు 16 లక్షలమంది చందాదారులు ఉన్నారని, సుమారు 1.92 కోట్ల మొబైల్ కనెక్షన్లు ఈవిధంగా ఉన్నట్లు తేల్చారు.

# సునీతా విలియమ్స్ 2025 ఫిబ్రవరి వరకు అంతరిక్షంలోనే!



**న్యూయార్క్, ఆగస్టు 8 :** వ్యోమనౌకలో సాంకేతిక లోపం కారణంగా అంతరిక్షంలో చిక్కుకున్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్ మోర్ మరికొన్ని నెలలపాటు అక్కడే ఉండాల్సి వస్తుందట. ఈ మేరకు నాసా తాజా అప్‌డేట్ ఇచ్చింది. మూడోసారి రోదసిలోకి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ సాంకేతిక కారణాలతో రోజుల తరబడి అక్కడే చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఆమె రాక ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది. మరో ఎనిమిది నెలల పాటు అంటే ఏడాది ఫిబ్రవరి వరకు ఆమె అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నాసా తాజాగా విడుదల చేసింది. 8 రోజుల మిషన్‌లో భాగంగా సునీత, విల్‌మోర్ జూన్6నబోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జూన్ 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగుప్రయాణం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. ఇంకా సరిదిద్దకపోవడంతో గత రెండు నెలలుగా వీరద్దరూ ఐఎస్ఎస్‌లోనే ఉండిపోయారు. ఈ క్రమంలోనే వ్యోమగాముల రాకపై నాసా ఓ అప్‌డేట్ ఇచ్చింది.'బోయింగ్ స్టార్‌లైన్ తిరిగి భూమ్మీద ల్యాండ్ అయ్యేందుకు సురక్షితంగా లేకపోతే వ్యోమగాలను తీసుకొచ్చేందుకు ఎంచుకున్న ఆప్షన్లలో ఒకటి 2025 ఫిబ్రవరిలోఉంది. అది కూడా స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ వ్యోమనౌకతో' అని నాసా పేర్కొంది. దీన్ని బట్టి చూస్తుంటే సునీత, విల్‌మోర్ మరో ఎనిమిది నెలల పాటు ఐఎస్ఎస్‌లోనే ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. వారిని తీసుకొచ్చేందుకు నాసా అన్ని ప్రణాళికలు సిద్ధంచేస్తోంది.స్పేక్స్ క్రూ-9 మిషన్‌లో భాగంగా ఇద్దరు వ్యోమగాములతో క్రూ డ్రాగన్‌ను పంపిచే అవకాశాలున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఈ ప్రయోగం ఉండొచ్చని సమాచారం. ఈ వ్యోమనౌకతో వచ్చే ఏడాది పిబ్రవరిలో సునీత, విల్ మోర్‌ను భూమ్మిదకు తీసుకురావాలని నాసా భావిస్తున్నట్లు సమాచారం. అయితే, విల్ మోర్‌ను భూమ్మిదకు తీసుకురావాలని నాసా భావిస్తున్నట్లు సమాచారం. అయితే, స్టార్‌లైనర్ లోనే వారిని తీసుకు రావాలాలేదా క్రూ డ్రాన్‌ను ఉపయోగించాలా ? అన్నదానిపై పై వచ్చేవారం నాసా నిర్ణయం తీసుకోనున్నట్లు అంతర్జాతీయా మీడియా కథ నాలు వెల్లడించాయి.

# ఆగస్టు 26న స్పేస్ఎక్స్ పోలారిస్ డాన్ ప్రయాణం



**న్యూయార్క్, ఆగస్టు 8:** స్పేస్ఎక్స్ మరో చారిత్రక ప్రాజెక్టుకు తెరతీసింది. అతి త్వరలోనే పోలారిస్ డాన్ పేరిట మరోమిషన్ ప్రారంభించనున్నట్లు ప్రకటించింది.ప్రైవేటు రంగం అంతరిక్ష సంస్థ స్పేస్ ఎక్స్ ఆగస్టు 26న చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. తొలిసారి అంతరిక్షంలో ప్రవేటు స్పేస్ వాక్ నిర్వహించనుంది.

ఈ ప్రాజెక్ట్‌కు పోలారిస్ డాన్‌గా పేరు పెట్టింది. నేడు ఈ విషయాన్ని ఆ ప్రాజెక్టు బృందం ట్విట్టర్‌లో ప్రకటించింది. ఈ ప్రాజెక్టు కింద నలుగురు వ్యోమగాములను స్పేస్ ఎక్స్‌క్రూ డ్రాగన్ క్యాప్సుల్ సాయంతో భూకక్ష్యలోకి పంపనున్నారు. ఇందుకోసం ఫ్లోరిడాలో నాసాకు చెందిన కెన్నడీ స్పేస్ సెంటర్‌లో ఫాల్కన్ -9 రాకెట్‌ను వినియోగించనున్నారు. అమెరికా ఎయిర్‌పోర్స్ మాజీ ఉద్యోగి స్కాట్ కిడ్ స్పేస్ ఎక్స్‌లో ఉద్యోగులు. ఈ మిషన్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్ర సమీపంలో ఆగదు. కానీ, భూమికి దాదాపు 700 కిలోమీటర్ల ఎత్తులోకి వ్యోమగాములను తీసుకెళ్లి.. భూ ప్రదక్షిణ చేయనుంది. గతంలో అపోలో మిషన్ల తర్వాత మరే ప్రాజెక్టులు మానవులు ఇంత ఎత్తులో తీసుకెళ్లలేదు ఇది కూడా ఓ రికార్డే. పోలారిస్ ప్రోగ్రామ్‌లో తలపెట్టిన మూడు మానవ సహిత యాత్రలో ఇది తొలిది. ఈ ప్రాజెక్టులో మొత్తం స్పేస్ ఎక్స్ పరికరాలను వినియోగిస్తున్నారు. మూడు యాత్రలకు ఇన్సాక్‌మన్ నిధులను సమకూరుస్తున్నారు.

2021 లో కూడా ఆయన స్పేస్ ఎక్స్ చేపట్టిన ఎర్త్‌ఆర్బిట్ ప్రాజెక్టులకు ప్రయోజకుడిగా ఉన్నారు. స్పెస్ ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ -9 రాకెట్ దశాబ్ద కాలంలో తొలిసారిగా జులైలో విఫలమైంది. దీంతో ఆ రెకెట్ ద్వారా ప్రయోగించిన 20 స్టార్ లింక్ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోలేకపోయాయి. ఇంటర్నెట్ సేవలకు సంబంధించిన ఆ శాటిలైట్లు తక్కువ ఎత్తులోనే ఉండిపోయాయి. రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన కొద్దిసేపటికే దాని ఎగువదశ ఇంజన్ నుంచి ఆక్సిజన్ లీక్ కావడం వల్ల ఇలా జరిగిందని స్పెస్ ఎక్స్ వెల్లడించింది.

# నేపాల్‌లో కుప్పకూలిన హెలికాప్టర్ ఐదుగురు మృతి

**ఖాట్మండు, ఆగస్టు 8:** నేపాల్‌లో తరచూ విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇటీవల జరిగినప్రమాదం మరువకముందే తాజాగా మరోప్రమాదం జరిగింది. నేపాల్ రాజధాని ఖాట్మండునుంచి సియాప్రుబెన్సికి వెళుతున్న ఓ హెలికాప్టర్ సువాకోట్ సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. మృతులను చైనాకు చెందిన వారుగా గుర్తించారు. గత ఏడాది యతి ఎయిర్ లైన్స్ విమానం పొఖారా విమానాశ్రయం వద్ద కుప్పకూలింది. ఈప్రమాదంలో 72మంది దుర్మరణం చెందారు.

# ధరల పెరుగుదలపై ఎంపిల నిరసన

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** పార్లమెంటు ఆవరణలో వివిధరాజకీయ పక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యులు కూరగాయల ధరల పెరుగుదలపై నిరసన ప్రదర్శననిర్వహించారు.గురువారం పార్లమెంటు ఆవరణలోనే ఎంపిలందరూ ఉల్లిగడ్డలతో తయారుచేసిన దండలను ధరించి ప్యాజ్‌కా దామ్ కమ్‌కరో అంటూ నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శనలునిర్వహించారు. ప్రధానినరేంద్రమోడీపై ధ్వజమెత్తుతు ఆర్జేడి ఎంపి మనోజ్‌ఝా మాట్లాడారు. ఎంఎస్‌పికి చట్టబద్ధత అనేది ఇపుడు అతిపెద్ద సమస్య అని ప్రభుత్వం ఒక క్రీడాకారిణికి ఖర్చులు పెట్టామని పార్లమెంటులో చెప్పడం సిగ్గుచేటు అని, అదే ప్రధానమంత్రి, కేబినెట్‌మంత్రులపై పన్నుల చెల్లించే ప్రజల సొమ్ము ఎంత ఖర్చుపెడుతున్నారో చెప్పాలని డిమాండ్‌చేసారు. థాకరే శివసేన ఎంపి ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఉల్లిగడ్డలరైతులు తమ ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని, ఇపుడు గుజరాత్‌లో ఉల్లిరైతులకు ఇచ్చినట్లే మహారాష్ట్ర ఉల్లిరైతులకు ఇచ్చిందని, దీనివల్ల ధరలు విపరీతంగాపెరిగాయని ఆరోపించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకూ ఎంఎస్‌పికి చట్టబద్ధత కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ఇందుకు సంబంధించి వక్ఫ్ బిల్లు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నోటీసు ఇచ్చారు. అలాగే హిబీ ఈడెన్‌కూడా ఈ బిల్లును వ్యతిరేకిస్తూ నోటీసు ఇచ్చామన్నారు. సమాజ్‌వాదిపార్టీ కూడా ఈ బిల్లును వ్యతిరేకిస్తోంది. ప్రతిపక్షం మొత్తం ఈ వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు సానుకూలం కానేకాదని, తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పార్టీ చీఫ్ విప్ కె.సురేష్ వెల్లడించారు.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 9, ఆగస్టు 2024

## రూ.17,056 కోట్ల కేటాయింపుతో గిరిజన సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చాం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మూలవాసులుగా, అమ్మలాంటి అడవికి తోడుండే భూమి పుత్రులుగా, కల్మషం లేని అనుబంధాలలకు ప్రతీకలుగా అదివాసీలు నిలుస్తారని,అలాంటి గిరిజనుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమాభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో తెలిపారు. రూ.17,056 కోట్ల కేటాయింపుతో బడ్జెట్‌లో గిరిజన సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చామన్నారు. గతంలో పేరుకు పంచాయితీలుగా మారినా పైసా నిధులు లేక నిర్లక్ష్యానికి గురైన గిరిజన గూడేల్లో రోడ్లు, విద్యుత్, వైద్యం, విద్య వంటి మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం సంకల్పించిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

## రుణమాఫీ మూడో విడతకు రూ.6 వేల కోట్లు

### నిధుల సర్దుబాటులో ఆర్థిక శాఖ నిమగ్నం

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో వారం రోజుల్లో మూడవ విడత రుణ మాఫీ అమలు చేసేందుకు సర్కార్ సిద్ధమవుతోంది. ఈ నెల 15వ తేదీన మూడవ విడత రుణ మాఫీని అమలు చేయనున్న దృష్ట్యా అందుకు నిధుల సేకరణపై ఆర్థిక శాఖ దృష్టిసారించింది. మూడవ విడత పంట రుణాల మాఫీకి దాదాపు 6 వేల కోట్ల రూపాయల మేర అవసరం ఉంటుందని అంచనా వేసింది. 1.50 లక్షల రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకూ బకాయిలున్న 6 లక్షల మంది రైతులకు రుణ మాఫీ అమలు చేయనుంది. ఈ నేపథ్యంలో ఆర్థిక శాఖ నిధులు సర్దుబాటు చేసే పనిలో నిమగ్నమైంది. గత నెల 23వ తేదీన 3 వేల కోట్ల రూపాయలు, 30వ తేదీన 1,000 కోట్ల రూపాయల మేర బహిరంగ వేలంలో బాండ్ల వేలం ద్వారా రిజర్వ్ బ్యాంకు నుండి అప్పు తీసుకొచ్చింది. తాజాగా ఈ నెల 6వ తేదీన మరో 3 వేల కోట్ల రూపాయలను బాండ్లను తనఖా పెట్టి మరల అప్పు తెచ్చింది. కాగా రుణ మాఫీ నిమిత్తం ఇప్పటికే రెండు విడతల్లో 17.91 లక్షల మంది రైతులకు 12,289 కోట్ల రూపాయల మేర నిధులు విడుదల చేసింది. తాజాగా మూడో విడత 2 లక్షల రూపాయల వరకూ రుణ మాఫీ చేయనుంది.


## నేడు కామన్ పిజి ఎంట్రన్స్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న యూనివర్సిటీలతోపాటు సాంకేతిక కోర్సులను అందిస్తున్న జేఎన్‌టీయూలోని పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024 పరీక్షల ఫలితాలను నేడు(శుక్రవారం) విడుదల చేయనున్నారు. ఫలితాలను నేడు మధ్యాహ్నం 3.30 గంటలకి తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నట్టు సీపీజీఈటీ-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జులై 6 నుంచి 16 వరకు సీపీజీఈటీ పరీక్షలు జరిగాయి. 41 పీజీ సబ్జెక్టులతోపాటు ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షలకి 73,342 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 64,765 మంది పరీక్షలకి హాజరయ్యారు. పరీక్షలకు దరఖాస్తులు చేసిన వారిలో 88.31 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. సీపీజీఈటీ-2024ని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాత వాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. వాటిలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌సీ, ఎంసీజే, ఎంఎల్ఐబీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, పీజీ డిప్లమా కోర్సులు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 294 కాలేజీల్లో 47,000 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## కాంగ్రెస్ మహిళా నేత ఫిర్యాదుతో బిఆర్ఎస్ నాయకుడిపై పోలీసు కేసు!

**తాండూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్దె శ్రీనివాస్‌చారితోపాటు మరికొందరిపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా నాయకురాలు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మున్సిపల్ కౌన్సిలర్ విజయాదేవికి సంబంధించి పట్టణంలోని ఆదర్శనగర్ పాతకుంట, సాయిపూర్ శివారులో సర్వేనెంబర్ 95, 96, 106, 107లో 1 ఎకరం 7 గుంటల భూమి ఉంది. ఈ భూమిపై బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌చారితోపాటు మరికొందరు వ్యక్తుల మధ్య వివాదం కొనసాగుతున్నది.

ఈ క్రమంలో ఈ నెల 2న విజయాదేవికి చెందిన భూమిలో పాతిన సిమెంట్ స్తంభాలు, పలకలను శ్రీనివాస్‌చారి, మంకాల ప్రవీణ్ కూలీలతో ధ్వంసం చేయించారని విజయాదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా దుర్భాషలాడుతూ చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారంటూ ఫిర్యాదు చేయడంతో పోలీసులు వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.



యుజి విద్యార్థుల ధర్నాలో ప్రసంగిస్తున్న బల్మూరి వెంకట్

## 100 శాతం యుజి విద్యార్థులకు అందుబాటులో హాస్టల్ సౌకర్యం

### తాత్కాలికంగా ఆందోళన విరమించిన విద్యార్థులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 8, ప్రభాతవార్త:** నిజాం కళాశాలలోని అమ్మాయిల హాస్టల్‌లో యూజీ విద్యార్థులకు మాత్రమే వసతి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ గత ఆరు రోజులుగా ఆందోళనలు చేస్తున్న విద్యార్థులకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హామీ మేరకు విద్యార్థులు ఆందోళనలను తాత్కాలికంగా వాయిదా వేశారు. గురువారం కళాశాలకు వచ్చిన బల్మూరి వెంకట్ వైస్-ప్రిన్సిపల్ ఇతర అధికారులతో చర్చలు జరిపారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ధర్నా చేస్తున్న విద్యార్థుల వద్దకు వచ్చి మాట్లాడారు. సెప్టెంబరు మాసం వరకు పిజి విద్యార్థుల అకాడమిక్ ఇయిర్ పూర్తి అవుతుందని, ఆ తరువాత పిజి విద్యార్థులను పింపించి వేసి హాస్టల్‌లో 100 శాతం యూజీ విద్యార్థులకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రెండు రోజుల్లో అధికారపూర్వకంగా సర్క్యులర్ వస్తుందని ఆయన తెలిపారు. ధర్నా చేస్తున్న విద్యార్థులు మాట్లాడుతూ సోమవారంలోగా ప్రభుత్వం 100 యుజి విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పిస్తూ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా వెంకట్ ప్రసంగం పూర్తికాగానే పిజి చదువుతున్న విద్యార్థులు వెంకట్‌ను ముట్టడించి తాము ఎక్కడి వెళ్లాలని ప్రశ్నించారు. కళాశాల ప్రాంగణంలోనే మరొక భవనం నిర్మిస్తే సమస్య పరిష్కారమవుతుందని విద్యార్థులు ఎమ్మెల్సీకి వివరించారు. ఈ విషయంపై ఓయూ విసితో చర్చించి సమస్యను పరిష్కారిస్తామని పిజి విద్యార్థులకు వెంకట్ హామీ ఇచ్చారు.

# కొత్త ఆర్ఓఆర్ చట్టం తీసుకొస్తాం

### దోషరహిత కొత్త చట్ట రూపకల్పనే ప్రభుత్వం ఆలోచన

### అఖిలపక్ష సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ధరణి మాదిరిగా తప్పులు జరగకుండా కొత్త చట్టం చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన అని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. కొత్త రెవెన్యూ చట్టంపై గురువారం ఫతేమైదాన్ క్లబ్‌లో ఆల్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ వరకు అందరి సలహాలు సూచనలు తీసుకుంటామన్నారు. ధరణిలో జరిగినవి మామూలు తప్పులు కావన్నారు. అన్ని సంఘాలు, పార్టీల నేతలో అభిప్రాయాలు సేకరించామన్నారు. బిఆర్ఎస్ వాళ్ల రెవెన్యూ అధికారులకు అయినా తమ అభిప్రాయాలు పంపాలన్నారు. రుణమాఫీ మామూలు నిర్ణయం కాదన్నారు. ధరణి సమస్యల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకోబోతుందన్నారు. ధరణి సమస్యల కారణంగా అనేక మంత్రి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దాదాపు 2లక్షల దరఖాస్తులను పరిష్కరించగలిగామన్నారు. ఆల్ పార్టీ మీటింగ్ తరువాత గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహిస్తే బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు రాలేదన్నారు. మీటింగ్‌కు రాకపోయినా పర్వాలేదు కనీసం మీ పార్టీ సలహాలు, సూచనలు రెవెన్యూ శాఖ సెక్రటరీకి రాతపూర్వకంగా అయినా పంపించి సహకరించాలన్నారు. ఇది ప్రజలకు ఉపయోగ పడే అంశం అన్నారు. అందరూ సహకరించాలన్నారు. గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కావద్దనే ప్రయత్నం అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రజల నిర్ణయం తీసుకునే ముందుకు వెళ్తుందన్నారు. ఆనాడు ఇందిరాగాంధీ భూస్వామి పద్దతి రాకూడని భూ పంపిణీ ప్రారంభించారన్నారు. బిఆర్ఎస్ హయాంలో భూముల విషయంలో తప్పులు జరిగాయన్నారు. 2018లో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడానికి పాస్ పుస్తకాలు ఇచ్చేశారన్నారు. తరువాత ఉద్దేశ్యపూర్వంగా ఈ భూములను నిషేదంగా ఉంచారన్నారు. మా ప్రభుత్వం ఈ భూములను సమీక్షించి కొత్త ఆర్ఓఆర్ చట్టం తీసుకురాబోతుందన్నారు. భూముల విషయంలో బిఆర్ఎస్ నేతలు చేసిన తప్పులను సరిదిద్దుకోమన్నారు. ఇందిరాగాంధీ ఏ భూస్వామి పద్దతిని తొలగించాలని అనుకున్నారో, ఆ పద్దతిని మళ్లీ తీసుకురావాలని బిఆర్ఎస్ నేతలు ప్రయత్నించారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేత సామరామ్మోహన్‌రెడ్డి, సిపిఎం నేత మల్లారెడ్డి, పశ్య పద్మ, పర్యావరణవేత్త దొంది నర్సింహారెడ్డి, మన్నె నర్సింహారెడ్డితో పాటు పలువురు నేతలు హాజరు అయ్యారు.

## రుణ మాఫీలో 30 వేల ఖాతాల్లో సమస్యలు

### 3,982 ఖాతాల్లో సొసైటీ కార్యదర్శులపై చర్యలు

### రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఎండి గోపి

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** పంట రుణాల మాఫీ పథకం అమలు చేసే విషయంలో ఇప్పటి వరకూ 30 వేల ఖాతాల్లో సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలంగాణ స్టేట్ కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) వెల్లడించింది. ఈ మేరకు అపెక్స్ బ్యాంక్ ఎండి డాక్టర్ బి కోపి ఒక ప్రకటనలో వీటి వివరాలను తెలిపారు. పంట రుణాల మాఫీలో భాగంగా తొలి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా దీనికి గాను 900 కోట్ల రూపాయలు, రెండో విడతగా 678 కోట్ల రూపాయలు తమ అపెక్స్ బ్యాంక్‌కు రుణ మాఫీ నిధులు జమ అయ్యాయని, వాటిని సంబంధిత అర్హులైన రైతుల బ్యాంకు ఖతాలకు విడుదల చేయడం జరిగిందన్నారు. వీటిని రాష్ట్రంలోని 9 జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డిసిసిబి), వాటికి సంబంధించిన 376 శాఖలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో (పిఎసిఎస్) అర్హులైన రైతుల జాబితాలను ప్రదర్శించినట్లు వివరించారు. అయితే రాష్ట్రంలోని 30 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో సాంకేతిక తదితర సమస్యలు ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. ఇటువంటి వాటిల్లో ప్రధానంగా రైతుల రుణాలకు సంబంధించిన ఖాతాలు మనుగడలో లేకపోవడంతో అవి మురిగిపోయాయని, అలాగే ఆధార్ వివరాలు మ్యాపింగ్ కాకపోవడం, బ్యాంకు ఖాతాలకు, ఆధార్‌లో నమోదు చేసిన సమాచారంతో పొంతన లేకపోవడం లాంటి సమస్యలు ఉన్నాయని వివరించారు. అదేవిధంగా పంట రుణాల మాఫీ విషయంలో జరిగిన అక్రమాల విషయంలో కూడా ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. రాష్టంలోని 157 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో మొత్తం 3,982 రైతుల ఖాతాల్లో ఉన్న పంట రుణాలు మాఫీ కాకపోవడానికి బాధ్యులైన కార్యదర్శులపై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రుణ మాఫీకి సంబంధంచి రైతుల నుండి తమకు ఫిర్యాదలు కూడా వచ్చాయని రాష్ట్ర కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఎండి గోపి తెలియచేశారు.

## తెలంగాణకు వస్తున్న పెట్టుబడులన్నీ వాస్తవమే: జయేశ్ రంజన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** తెలంగాణకు వస్తున్న పెట్టుబడులన్నీ వాస్తవమేనని ఐటి.పరిశ్రమల ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ పేర్కొన్నారు. పెట్టుబడుల సాధన కోసం అమెరికాలో సిఎం రేవంత్‌రెడ్డి బిజీగా ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి అమెరికాలో చేస్తున్న సమావేశాల విశ్వసనీయత మీద తెలంగాణ ప్రజలకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. అన్ని విషయాలు చెక్ చేసిన తర్వాతే సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణకు వస్తున్న పెట్టుబడులు అన్నీ బోగస్ అంటూ జరుగుతున్న ప్రచారంపై జయేశ్ రంజన్ స్పందించారు. ఈ మేరకు వీడియో రూపంలో వివరణ ఇచ్చారు. సిఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా పలువురు పారిశ్రామికవేత్తలను కలుసుకునాన్నరు. తెలంగాణకు పెట్టుబడులను ఆకర్శిస్తున్నారు. అయితే ఇవన్నీ బోగస్ కంపెనీలు అని విమర్శలు రావడంతో ఈ ప్రచారాన్ని జయేశ్‌రంజన్ ఖండించారు.

## ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల్లో వైద్య సేవలు నిరంతరం

### పారదర్శకంగా బదలీల ప్రక్రియ

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో రోగులకు వైద్య సేవలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. జీఓ 80 ప్రకారం దీర్ఘకాలంగా ఒకే చోట ఉద్యోగ విధులను నిర్వహిస్తున్న 40 శాతం ఉద్యోగుల సర్వీసును గుర్తించి వారిని బదిలీ చేయడం జరిగిందన్నారు. ఈ బదలీల వల్ల ఆసుపత్రుల పనితీరుకు రోగుల సంరక్షణ సేవలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా పారదర్శకంగా చేపట్టామన్నారు. సూపర్ స్పెషాలిటీ సేవలలో అత్యవసరతను పరిగణనలోనికి తీసుకుని స్పెషాలిటీ వైద్యులకు మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. వైద్యులు, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లను కాంట్రాక్టు పద్ధతిలో మార్చి జరిగిందన్నారు. వీటితోపాటు ఆగస్టు 9న సీనియర్ వైద్యులు, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లను కాంట్రాక్టు పద్ధతిలో నియమించుకోవడానికి మళ్లీ షెడ్యూల్ విడుదల చేశామన్నారు. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో తగిన సంఖ్యలో వైద్యులు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది రోగులకు సేవలు అందిస్తున్నారని వెల్లడించారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న డాక్టర్లు నర్సింగ్ ఆఫీసర్ల సంఖ్యను గత ఏడాదితో పోలిస్తే భారీ సంఖ్యలో పెంచామని తెలిపారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో సూపర్ స్పెషాలిటీ, బ్రాడ్ స్పెషాలిటీ సేవలు జీఓ 80 ప్రకారం నిర్వహించిన సాధారణ బదిలీలలో ఏరకమైన ప్రభావానికి గురికాలేదన్నారు. రోగులకు వైద్య సేవలను నిరాటంకంగా కొనసాగించడం జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి దామోదర వెల్లడించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో ఉత్తమ ఫలితాలు సాధ్యం

### మంత్రి సీతక్క

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి ఉత్తమ ఫలితాలు తీసుకురావడం కోసం తమ ప్రభుత్వం కృషి సాగిస్తోందని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ బాలోత్సవం సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల్లో 10/10 జీపిఎ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు భూపతి వెంకటేశ్వర్లు, ఎం.సోమయ్యల ఆధ్వర్యంలో జరిగింది. పురస్కారాలను ప్రదానం చేసిన అనంతరం మంత్రి సీతక్క మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాఠశాల, ఉన్నత విద్యావ్యవస్థను నిర్వీర్యంచేసిందని, విధ్వంసానికి గురైన విద్యావ్యవస్థను గాడిలో పెట్టడానికి సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీల ప్రక్రయి చేపట్టామని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి పేద వర్గాలకు చెందిన వారి పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



ప్రసంగిస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల్లో ప్రభుత్వ పాఠశాలలకు మంచి ఆదరణ ఉందని, ఎపేద ప్రజలు ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను తరలించాలని ఆమె సూచించారు. జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న పాఠశాలలను వెంటనే పూర్తి చేయడంతో పాటు నెహ్రూ బాలభవన్‌కు నిధులు కేటాయించాలని మంత్రిని నిర్వాహకులు కోరారు. అదే విధంగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.

## జిఓఎంఎస్ 33 సవరణను నిలిపివేయాలి

### వైద్య, ఆరోగ్యశాఖ మంత్రికి చాడ వెంకట్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జులై 17న జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 33 సవరణను రద్దు చేసి తెలంగాణ విద్యార్థులకి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహకి ఆయన గురువారం లేఖ రాశారు. ఎంబీబీఎస్ అడ్మిషన్లలో జీవో ఎంఎస్ నంబర్ 33కి జులై 17న అటాచ్ చేసిన అమెండ్‌మెంట్ వల్ల స్థానికత కోల్పోతున్న తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకి న్యాయం చేయాలని మంత్రికి రాసిన లేఖలో చాడ కోరారు. ప్రస్తుతం నీట్ తెలంగాణ ఎంబీబీఎస్ అడ్మిషన్లలో భాగంగా నోటిఫికేషన్ సమయంలో లేని నిబంధనను జులై 17న జారీ చేసిన జీవో 33లో అటాచ్ చేసి సవరించారని గుర్తు చేశారు. తెలంగాణలో పుట్టి, పెరిగి తెలంగాణలో నివసిస్తూ ఉన్న తెలంగాణ లోకల్ అభ్యర్థులకి దారుణమైన అన్యాయం జరుగుతుందన్నారు. ఇది స్థానికతలో ప్రధానంగా పరిగణించే రాష్ట్రపతి ఉత్తర్వులకి విరుద్ధంగా ఉందని.. ఇలా జరగడం వలన తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు 12 సంవత్సరాలు కష్టపడి చదివి ర్యాంకు సాధించిన వారికి అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుత జీవో ఎంఎస్ నంబర్ 33కి అమెండ్‌మెంట్ చేస్తూ 9 నుంచి 12వ తరగతి వరకు వరుసగా తెలంగాణలో చదివితేనే స్థానికులుగా పరిగణించబడతారని పేర్కొన్నారని లేఖలో తెలిపారు. విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని మంత్రికి రాసిన లేఖలో చాడ వెంకట్‌రెడ్డి కోరారు.

## నేడు సెట్విన్ ఛైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించనున్న గిరిధర్‌రెడ్డి

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఛైర్మన్‌గా ఎన్.గిరిధర్‌రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలను స్వీకరిస్తారని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాలరావు వివరించారు. శుక్రవారం మధ్యాహ్నం పన్నెండు గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొంటారన్నారు.

## బదలీలు, పదోన్నతుల అప్పీళ్లను తక్షణమే పరిష్కరించాలి

### అక్రమాలకు పాల్పడిన డిఇఒలపై చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వానికి యుటిఎఫ్ టిఎస్ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** బదలీలు, పదోన్నతుల అప్పీల్స్‌ను వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉపాధ్యాయుల బదలీల్లో అక్రమాలకి పాల్పడిన జిల్లా విద్యాశాఖాధికారుల(డీఈవో)పై చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగిసి 40 రోజులు గడుస్తున్నా అప్పీల్స్‌ను పరిష్కరించకపోవడాన్ని నిరసిస్తుందన్నారు. వెబ్ కౌన్సెలింగ్ పద్ధతిలో ప్రక్రియ పారదర్శకంగా జరిగినప్పటికీ కొన్ని సాంకేతిక కారణాలు, అధికారుల తప్పిదాలు, సమయాభావం, అవగాహనలోపం వలన నష్టపోయిన ఉపాధ్యాయులకి విద్యాశాఖే అప్పీల్స్‌కి వారం రోజులు గడువు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తమకు నష్టం జరిగిన ఉపాధ్యాయులు అప్పీల్ చేసుకున్నారని తెలిపారు. 40 రోజులు గడుస్తున్నా అప్పీల్స్ పరిష్కారం కాకపోవడంతో అటువంటి ఉపాధ్యాయులు నిత్యం డైరక్టరేట్ చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పాత స్టేషన్‌లో రిలీవై.. కొత్త స్టేషన్‌లో చేరకుండా కొందరు.. రిలీవ్ కాకుండా మరికొందరు, కొత్త స్టేషన్‌లో జాయిన్ అయి మరికొందరు తమ అప్పీల్స్ పరిష్కారం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల అప్పీల్స్‌ను పరిశీలించి సత్వరమే పరిష్కరించాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందన్నారు. బదలీలు, పదోన్నతుల్లో అక్రమాలకి పాల్పడిన ఆదిలాబాద్, మహబూబాబాద్ డీఈవోలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జంగయ్య, చావ రవి డిమాండ్ చేశారు.

## పిజి ఇసెట్-2024 కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు

### 24 వరకు దరఖాస్తుకు అవకాశం

### 27, 28 తేదీల్లో వెబ్ ఆప్షన్లు

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీ ఈ సెట్-2024 కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు చేశారు. గత నెల 20న నోటిఫికేషన్ జారీ చేయగా.. జులై 30 నుంచి కౌన్సెలింగ్‌కి వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. అయితే ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పీసీఐ) కాలేజీలకి ఇచ్చిన అనుమతుల్లో ఆలస్యం అయిన నేపథ్యంలో కౌన్సెలింగ్‌ను రీషెడ్యూల్ చేసినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 19 పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలను చేపట్టనున్నారు. ఈ నెల 9 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌కి గతంలో అవకాశం కల్పించగా.. ఇప్పుడు దానిని కాస్త ఈ నెల 24 వరకు పెంచారు. రిజిస్ట్రేషన్‌తోపాటు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. స్పెషల్ కేటగిరి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఈ నెల 1 నుంచి 3 వరకు నిర్వహించారు. ఈ నెల 25న కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను ప్రకటిస్తారు. 27, 28 తేదీల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 29న ఎడిట్ ఆప్షన్‌కి అవకాశమిచ్చారు. సెప్టెంబర్ 1న మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన వారు సెప్టెంబర్ 2 నుంచి 5 వరకు కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో జాయిన్ కావల్సి ఉంటుంది. క్లాసులను సెప్టెంబర్ 2 నుంచి ప్రారంభించనున్నట్టు రమేష్ బాబు ప్రకటనలో తెలిపారు. పీజీ ఈ సెట్-2024 పరీక్షకి 22,712 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 20,626 మంది హాజరయ్యారు. పరీక్షలకి హాజరైన వారిలో 18,829 మంది అర్హత సాధించారు.

## పెండింగ్ డిఎలను విడుదల చేయాలి

### ఉపముఖ్యమంత్రి భట్టికి ఎస్‌టియుటిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకి పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని ఎస్‌టీయూ టీఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టీ విక్రమార్కకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ గురువారం విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలకి అనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకి కేంద్ర ప్రభుత్వం నిర్ణీత గడువులోగా కరువుభత్యం(డీఏ) మంజూరు చేస్తోందని.. దానికి అనుగుణంగా రాష్ట్రంలో కూడా వేతన జీవులకి దామాషా పద్ధతిలో డీఏ వెంటనే మంజూరు చేయాలని కోరారు. జులై 2022 నుంచి రావల్సిన నాలుగు విడతల 14.56 శాతం డీఏ మంజూరు చేయాల్సి ఉండగా ఉత్తర్వులు నేటికి విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన, ఇతర సప్లిమెంటరీ బిల్లులు ఈ-కుబేర్‌లో చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఉద్యోగుల జీతం నుంచి మినహాయించి జీపీఎఫ్ నుంచి అడ్వాన్స్‌లు, పాక్షిక చెల్లింపుల బిల్లులు సైతం నెలల తరబడి ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లుల మంజూరుకై సత్వరం చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే రాష్ట్రంలో కూడా డీఏ ప్రకటించేలా శాశ్వత విధాన నిర్ణయాన్ని ప్రకటించి.. మిగతా రాష్ట్రాలకి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలవాలని ఎస్‌టీయూ టీఎస్ నాయకులు ఉప ముఖ్యమంత్రికి సూచించారు.

## ఆర్టీసీ బస్సుల్లో ఎఐ టెక్నాలజీ

### ప్రమాదాల నివారణకు ప్రణాళిక

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణకు బస్సుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని వినియోగించాలని టీజీఎస్ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. ఇటీవలే ప్రమాదాలను గుర్తించి అలర్ట్ చేసే అడ్వాన్స్డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టం అందుబాటులోకి వచ్చింది. హైదారబాద్ బెంగళూరు, హైదరాబాద్ విజయవాడ, హైదరాబాద్ నాగ్‌పూర్, జాతీయ రహదారులపై ప్రయాణించే సుమారు 200 బస్సుల్లో సెప్టెంబర్‌లో పైలట్ ప్రాజెక్టు కింద ఈ సిస్టంను అమర్చారు. 2023 24 మధ్య ఈ మూడు ఎన్‌హెచ్‌లపై ఆర్టీసీ బస్సు ప్రమాదాలు దాదాపు 40 శాతం తగ్గినట్లు ఆర్టీసీ అధికారులు గుర్తించారు. ప్రమాదాల నివారణ కోసం పైలట్ ప్రాజెక్టు కింద ఇంటెల్ సంస్థకు చెందిన మొబిల్ ఐ అడాసన టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఈ టెక్నాలజీలో వాహనం విండ్‌షీల్డ్‌కు కెమెరా అమరుస్తారు. ఇది రహదారిని ముందుగానే స్కాన్ చేసి ప్రోగ్రామ్ చేసిన అల్గారిథమ్‌ను అనుసరించి దేనినైనా ఢీకొనే ప్రమాదం ఉందని పసిగడితే వెంటనే ఆడియో, వీడియో రూపంలో డ్రైవర్‌ను అలర్ట్ చేస్తుంది. ఎలాంటి సిగ్నల్ లేకుండా ఉన్న లేన్ నుంచి పక్క లేన్ లోకి వాహనం వెళ్లినా హెచ్చరికలు చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ టెక్నాలజీకి ఆమోదం తెలిపితే పూర్తి స్థాయి వినియోగానికి టెండర్లు ఆహ్వానించే అవకాశాలు ఉన్నాయి.



తనయుడు నాగచైతన్య నిశ్చితార్థం సందర్భంగా వధూవరులను ఆశీర్వదిస్తున్న హీరో నాగార్జున

## రాష్ట్రవ్యాప్తంగా ఉధృతంగా ఎక్సైజ్ శాఖ దాడులు

### నాటుసారా, డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

### ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో నాటుసారా, గంజాయి, డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడికక్కడ దొరికిన సరుకును సీజ్ చేస్తున్నారు. ఆగస్టు 31లోగా తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రం మార్చాలనే లక్ష్యంతో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు ఇతర పట్టణాల్లో నిఘా పెంచారు. ఈమేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి వివరాలను వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ఇల్లెందు సమ్మక్క గద్దెల ప్రాంతంలో నాటుసారా తయారీ కోసం బెల్లాన్ని కొత్తగూడెం నుంచి తీసుకుని వస్తుండగా, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ఈ దాడిలో 320 కిలోల బెల్లం, 50 కేజీల ఆలం, 10 లీటర్ల నాటుసారాను పట్టుకున్నారు. కొత్తగూడెం శివారులోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన దాడుల్లో 29 లీటర్ల నాటుసారా పట్టుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురిపై కేసులు నమోదు చేసి ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## క్రీడా కోర్టులో అప్పీలు చేసిన వినేశ్‌ఫొగాట్

### భారత న్యాయవాదిగా హరీష్ సాల్వే



**పారిస్, ఆగస్టు 8:** విశ్వక్రీడల్లో పసిడి పోరుముందు అనర్హతకు గురయిన భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు భారీ ఊరట లభించింది. విశ్వక్రీడల్లో తనకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఆమె దాఖలుచేసిన అప్పీలును ఆడ్‌హక్ ప్యానెల్‌కు సంబంధించిన క్రీడాకోర్టు స్వీకరించింది. గురువారం భారత కాలమానం ప్రకారం రాత్రి 9.30 గంటలకు తాము అప్పీలుపై వాదనలు వింటామని సదరు కోర్టు వెల్లడించింది. ఇంగ్లండ్ కాలమానం ప్రకారం ఆగస్టు 9 శుక్రవారం ఉదయం పది గంటలకు వినేశ్ అనర్హతపై కోర్టు విచారించేస్తుంది. దాంతో ప్రభుత్వం వినేశ్ తరఫున వాదనలు వినిపించేందుకు హరీశ్ సాల్వేను నియమించింది. అయితే ఆయనంగీకారం తెలపాల్సి ఉంది. ఒలింపిక్స్ 50 కిలోల విభాగంలో ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్‌కు బుధవారం ఊహించని షాక్ తగిలింది. 100 గ్రాముల అదనపు బరువు కారణంగా నిర్వాహకులు ఆమెను అనర్హురాలిగా ప్రకటించారు. దాంతో భారమైన హృదయంతో ఆమె రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికింది. అనంతరం ఆడ్‌హక్ ప్యానెల్‌క్రీడాకోర్టులో తనకు న్యాయంచేయాలని గురువారంనాటి ఫైనల్‌లోనుమతించాలని అప్పీలుచేసింది. కాని కోర్టు ఆలస్యంగా స్పందించింది. కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (సిఎఎస్)లో తన అనర్హతను సవాల్‌చేసింది. 1993లో స్వతంత్ర సంస్థగా మారిన సిఎఎస్ అటగాళ్ల ఫిర్యాదును స్వీకరిస్తే 24 గంటల్లోపే తన నిర్ణయాన్ని వెల్లడిస్తుంది. అయితే పరిస్థితి తీవ్రత దృష్ట్యా కొన్నిప్రత్యేక సందర్భాల్లో తీర్పు మరికొంత ఎక్కువ వ్యవధిని కూడా తీసుకుంటుంది. పతకవిజేతగానే తాము ఆదరిస్తామని, అమెకు అన్ని సదుపాయాలు అందచేస్తామని హర్యానా ప్రభుత్వం ప్రకటించింది.

## జపాన్‌లో భారీ భూకంపం

### సునామీ హెచ్చరిక జారీ

**టోక్యో, ఆగస్టు 8:** జపాన్‌ను భారీ భూకంపం వణికించింది. గురువారం దక్షిణ తీర ప్రాంతంలో క్యుషు ద్వీపం సమీపంలో ఇది సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 7.1గా నమోదైందని జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించింది. 30 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం సమీపంలోని విమానాశ్రయం అద్దాలు దెబ్బతిన్నాయని స్థానిక మీడియా వెల్లడించింది. క్యుషు ద్వీపంలోని నిచినాన్, మియాజాకి సమీపంలోని కొన్ని ప్రాంతాలపై భూకంపం ప్రభావం ఎక్కువగా కనిపించింది. 1.6 అడుగుల ఎత్తులో అలలు కనిపించినట్లు జపాన్ వాతావరణ శాఖ వెల్లడించింది. అధికారులు నష్ట తీవ్రతను అంచనా వేస్తున్నట్లు చీఫ్ క్యాబినెట్ సెక్రటరీ వెల్లడించారు. ప్రభావిత ప్రాంత ప్రజలు తీరానికి దూరంగా ఉండాలని సూచించారు. అలాగే క్యుషు, షికోకు ప్రాంతంలోని న్యూక్లియర్ రియాక్టర్లు సురక్షితంగానే ఉన్నాయని న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ వెల్లడించింది. 2011లో సంభవించిన భూకంపం, సునామితో పుకుషిమా అణుకేంద్రం దెబ్బతింది. అప్పటి నుంచి ప్రకృతి ప్రకోపించినప్పుడల్లా ఈ న్యూక్లియర్ ప్లాంట్స్ భద్రతపై ఆందోళన వ్యక్తం అవుతూ ఉంటుంది. జపాన్‌లో ఏటా సగటున 5 వేల చిన్నా పెద్దా భూకంపాలు వస్తుంటాయి. అక్కడి ప్రజలు వీటిని ఎదుర్కోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. జపాన్ పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉంటుంది. 40 వేల కిలోమీటర్ల పొడవైన ఈ రింగ్ ఆఫ్ ఫైర్‌లో 450 అగ్నిపర్వతాలున్నాయి. అందులో మెజారిటీ అగ్నిపర్వతాలు జపాన్‌లోనే కనిపిస్తాయి. అవి నిరంతరం క్రియాశీలకంగా ఉంటాయి. జపాన్ 4 కాంటినెంటల్ ప్లేట్స్ చర్యలతో సంబంధం కలిగి ఉంది. ద పసిఫిక్, ద ఫిలిప్పీన్, ద యురేసియన్, ద నార్త్ అమెరికా ఫలకాలు తరచూ కదులుతూ ఉంటాయి. దాంతో కదలికలు ఏర్పడి భూప్రకంపనలు, భూకంపాలు వస్తుంటాయి. ఇవే కాకుండా జపాన్ ట్రెంచ్‌గా పిలుస్తున్న జపనీస్ అగాధం కూడా భూకంపాలు రావడానికి మరో కారణం. పసిఫిక్ పసిఫిక్ వాయువ్య ప్రాంతంలోని ఈ సముద్ర అగాధం 800 మీటర్ల లోతులో ఉంటుంది. అందులో కదలికలు ఏర్పడినప్పుడు భూకంపాలు, సునామీలు వస్తుంటాయి. ఇదిలా ఉంటే భూకంపంతో పాటు, సునామీ వస్తే టోక్యో నగరంలోకి భారీగా నీరు వస్తుంది. ఆ నీటిని మళ్లించేందుకు నగర శివారులో పెద్ద టన్నెల్స్‌ను ఏర్పాటు చేశారు. తుపానులు, వరదల కారణంగా వచ్చిన నీరు మొత్తం ఈ టన్నెళ్ల ద్వారా ఎడో నదిలోకి మళ్లిస్తారు. కాగా ఈ యేడాది మొదటి రోజే జపాన్‌లో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. దానిలో 200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

## కొత్త రేషన్‌కార్డులు, హెల్త్‌కార్డుల జారీకి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** కొత్త రేషన్‌కార్డులు, హెల్త్ కార్డులు జారీ కోసం మంత్రివర్గ ఉపసంఘం(కేబినెట్ సబ్ కమిటీ) ఏర్పాటైంది. నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చైర్మన్‌గా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సభ్యులు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. ఇటీవల కేబినెట్ నిర్ణయం మేరకు సిఎస్ శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త రేషన్‌కార్డులు, హెల్త్‌కార్డుల జారీకి అర్హతలు, విధివిధానాలను మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేయనుంది. రేషన్‌కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు వేర్వేరుగా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. రేషన్‌కార్డుల కోసం వార్షికాదాయం, భూ పరిమితి తదితర అంశాలపై కేబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేయనుంది.

# సుంకిశాల పాపం బిఆర్‌ఎస్‌దే

### గోదావరిని కాదు కృష్ణా నదిని సైతం వాళ్లు వదల్లేదు

### డిజైన్ లోపం వల్లే రిటైనింగ్ వాల్ కూలింది

### సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం : డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, ఆగస్టు 8,ప్రభాతవార్త:** మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం బిఆర్ ఎస్‌దేనని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వ్యాఖ్యా నించారు. ప్రాజెక్టు డిజైన్‌లో లోపంవల్లే అక్కడ రిటైనింగ్ వాల్ కూలిందన్నారు. కూలే గోడలు కట్టించి మరొకరిపై బుదరజల్లే యత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు గురువారం టిజిఎస్‌పిడిసిఎల్‌లో విద్యుత్‌శాఖ ఉన్నతాధి కారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అనంతరం భట్టి మీడియాతో మాట్లాడారు. సుంకిశాలలో కూలిన గోడ గత బిఆర్‌ఎస్ హయాంలో కట్టించిందేనని స్పష్టం చేశారు. సుంకిశాల నిర్మాణంలో ప్రజల సొమ్ము వృదా చేశారని మండిపడ్డారు.

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మాత్రమే కాదని కృష్ణానదిని కూడా బిఆర్‌ఎస్ నేతలు వదిలిపెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021లో సుంకిశాలకు శంకుస్థాపన చేసిన బిఆర్‌ఎస్ సర్కారు ..2023లో పనులు ప్రారంభించిందని తెలిపారు. సుంకిశాల ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అంతకుముందు జిహెచ్‌ఎంసి పరిధిలో ఉన్న విద్యుత్ శాఖ ఎస్పీడిసిఎల్ సిఎండీ డైరెక్టర్స్, ఎస్సీలు, ఏడీలతో సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మహానగరంలో అనేక సంస్థలు పెట్టబడులు పెట్టేందుకు వస్తుంటాయని ,వాటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరం భారతదేశానికి తలమానికం అని అనేక మల్టీలెవల్ సంస్థలు ఇటువైపు చూస్తున్నాయని చెప్పారు. ఆకంపెనీలతోపాటు ప్రజలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ అందివ్వాలన్నారు. అమెరికా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ,పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబులు పెట్టుబడిదారులతో మాట్లాడుతున్నారని వారు నాణ్యమైన విద్యుత్, లాఅండ్ ఆర్డర్ , మంచినీటి వసతి అడుగుతున్నారన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడితే సంస్థలకు ఇబ్బందులు ఉండవనేలా వారికి నమ్మకం కలిగించే బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. నాణ్యమైన విద్యుత్ నిరంతరాయం అందిస్తే పరిశ్రమలు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని జిడిపి పెరుగుతుందన్నారు. ఉద్యోగాలు రావాలని, జీవనస్థితిగతులు మారాలని, ప్రపంచంతోపోటీ పడాలని బాధ, ఆవేదనతో కోరి తెచ్చుకున్న రాష్ట్రం తెలంగాణ అన్న విషయాన్ని విద్యుత్ సిబ్బంది గమనంలో పెట్టుకుని నాణ్యమైన సేవలు అందించాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ స్థంబాలు ఒరిగే అవకాశం ఉందని ..అందువల్ల నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అన్నిచర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరికైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే టోల్‌ఫ్రీనెంబర్ 1912కు తెలపాలని.. ఈహెల్ప్‌లైన్‌పై విస్తృతంగా ప్రచారం చేయాలని సిబ్బందికి సూచించారు.



గురువారం టిజిఎస్‌పిడిసిఎల్‌లో విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి

## రూ. 860 కోట్లకు వర్ధమాన్ మహిళా బ్యాంకు టర్నోవర్

### సర్వసభ్య సమావేశంలో చైర్మన్ శాంతిలాల్ డాగా




**హైదరాబాద్, ఆగస్టు 8:** వర్ధమాన్ మహిళా సహకార బ్యాంకు మొత్తం వాణిజ్య క్రమేపీ వృద్ధిలోకి వస్తోందని, బ్యాంకు మొత్తం వ్యాపారం 860 కోట్లను దాటిందని బ్యాంకు చైర్మన్ శాతిలాల్ డాగా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ చైర్మన్ నిర్మలా డాగా బ్యాంకు ఆర్థిక నివేదికను వివరించారు. బ్యాంకు 2023-24 సంవత్సరానికిగాను నికరలాభం 738.85 లక్షలు ఆర్జించిందని ఆమె తెలిపారు. క్రెడిట్ డిపాజిట్‌నిష్పత్తి 64.55శాతంగా ఉందని, రిజర్వుబ్యాంకు నిర్దేశించిన క్రార్‌రేటింగ్ 12శాతం కంటే అధిగమించిందని, 18.50శాతం సాధించగలిగామని తెలిపారు.

గురువారం బ్యాంకు సర్వసభ్యసమావేశం ఈడెన్ గార్డెన్‌లోని కుచ్చిభవన్‌లోజరిగింది. బ్యాంకు సొంత నిధులు 69.80 కోట్లనుంచి 72.58 కోట్లకు పెంచుకోగలిగామని ఆమె చెప్పారు. ఆర్బీఐ నిర్దేశించిన అన్ని పారామీటర్లను అనుసరిస్తున్నట్లు బ్యాంకు చైర్మన్ తెలిపారు. అందువల్లనే ఆర్థికంగా బ్యాంకు మరింత పటిష్టం అయిందన్నారు. బ్యాంకు మరో మూడు కొత్త శాఖలు ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించనున్నదని, అందుకు ఆర్‌బిఐ కూడా అనుమతించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం విస్తరించేందుకు కూడా బ్యాంకుకు అనుమతులు వచ్చాయని ఆమె వివరించారు. అలాగే మొబైల్ యాప్ ద్వారా ఐఎంపిఎస్, నెఫ్ట్, ఆర్టీజిఎస్ బదలీలు చేసుకోవచ్చని, రోజుకు ఐదు లక్షలు ఒకే లావాదేవీ చేసుకోవచ్చని, రోజుకు పది లావాదేవీలు యాప్‌ద్వారాచేసుకోవచ్చన్నారు. రోజుమొత్తం 20 లక్షలవరకూ చేసుకునే సదుపాయం వర్ధమాన్ మహిళా బ్యాంకు కల్పిస్తోందన్నారు.

బ్యాంకకు కొత్తగా మహిళాశక్తి స్కీంనుప్రారంభించిందన్నారు. లాకర్ అద్దెల్లో పదిశాతం రాయితీ, వ్యక్తిగత, వినియోగ రుణాల్లో 0.50శాతం వడ్డీరాయితీ, అరక్షిత రుణాలు 50 వేలవరకూ జారీచేసేందుకు అనుమతి వచ్చింది. ఇక ప్రత్యేక వినియోగరంగ రుణాలు ఐదులక్షలవరకూ ఇచ్చే సదుపాయాన్ని ఏర్పాటుచేసినట్లు బ్యాంకు ఎండి సిఇఒ తెలిపారు. మహిళలకు వడ్డీరాయితీతో 25 లక్షలవరకూ కూడా రుణాలు అందిస్తున్నామని, మహిళాశక్తిపథకం కింద ఎలాంటి ప్రాసెసింగ్ రుసుము వసూలుచేయడంలేదన్నారు. బ్యాంకు సిఇఒ ఎడిఎన్‌విప్రసాద్ సభ్యులు డైరెక్టర్లకు స్వాగతం పలికి సర్వసభ్యసమావేశాన్ని ప్రారంభించారు. నిర్మలా డాగాతోపాటు రాజ్‌కుమారి చోర్డియా, తుషార్ సావ్లా, మహేందర్‌కుమార్‌జైన్ గోలేచాలు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# త్వరలో బీర్ల ధరలు పెంపు?

### సెప్టెంబర్ 1 నుంచి అమలులోకి

### తాజా బడ్జెట్‌లో మద్యం విక్రయాలపై ఆదాయం ప్రతిపాదనలు

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** తెలంగాణలో త్వరలో బీర్ల ధరల పెంపునకు రంగం సిద్ధం అవుతోంది. తాజాగా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ మద్యం విక్రయాల ద్వారా ఆదాయం భారీగా వస్తుందనే అంచనాలను ప్రతిపాదించింది. దీంతో మద్యం ధరలు పెరగడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇందులో భాగంగా బీర్ల ధరలను ప్రస్తుతం ఉన్న ధరల కంటే 10 నుంచి 12 శాతం మేర పెంచే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ వర్గాల సమాచారం. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా దాదాపు రూ.68 కోట్ల మేర బీరు ఉత్పత్తి అవుతుందని అంచనా. ఉత్పత్తి అయిన బీరును రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసి మద్యం దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఇందుకోసం 12 బీర్ల కేసుకు ప్రస్తుతం టీఎస్బీసీఎల్ రూ.289 చెల్లిస్తోంది. పన్నులు అన్నీ కలిపి రూ.1400 చొప్పున రిటైల్ వ్యాపారులు అమ్మకాలు సాగిస్తున్నారు. దీనికి సంబంధించి మద్యం వినియోగదారులకు కేసు బీరు రూ.1800 వరకు ఉంది. అయితే, ఇప్పుడు ఈ ధరలు పెరగనున్నాయి. దీంతో ఒక్కో బీరు కోసం వినియోగదారుడు సగటున రూ.150 చెల్లించాల్సి వస్తోంది. ప్రతీ రెండేళ్లకు ఉత్పత్తి కంపెనీలతో ధరల సవరణపై నిర్ణయం తీసుకుంటారు. చివరగా 2022 మేలో 6 శాతం చొప్పున రెండు సార్లు బీర్ల ధరలు పెరిగాయి. నిర్వహణ ఖర్చులు పెరగడంతో మరోసారి ధరలు పెంచాలని కంపెనీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అయితే, కంపెనీలు ప్రతిపాదించిన స్థాయిలో ధరలు పెంచితే వినియోగదారులపై భారీగా భారం పడుతుందని అధికారులు నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో 10 నుంచి 12 శాతం వరకు ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. బీర్ల ధరల పెంపుపై నిర్ణయం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే పెరిగిన ధరలు సెప్టెంబర్ 1 నుంచి అమలులోకి రానున్నాయి.

# బంగ్లాదేశ్‌లో హిందువులకు భద్రత కల్పించాలి

### విశ్వహిందూ పరిషత్ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 8,ప్రభాతవార్త:** పొరుగున ఉన్న బంగ్లాదేశ్ హింస, అరాచకాలతో అట్టుడుకు తోందని విశ్వహిందూ పరిషత్ ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశలో హిందువుల పరిస్థితి దయనీయంగా మారిందని బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారని వారికి భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ మూర్తి, జాతీయ అధికార ప్రతినిధి శశిధర్, తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి విలేకరులతో మాట్లాడారు. బంగ్లాదేశ్ ప్రజల చేత ఎన్నికైన ప్రధానమంత్రి షేక్‌హసీనా రాజీనామా చేసి, దేశం విడిచిపెట్టిన తర్వాత, అరాచకవాద శక్తులు అధిపత్యం చలాయిస్తాయని విమర్శించారు.

శాంతిభద్రతలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, అస్తవ్యస్తమైన ఈ పరిస్థితిలో అతివాద జిహాది శక్తులు అక్కడి మైనార్టీవర్గమైన హిందూ సమాజంపై పెద్దఎత్తున విరుచుకపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్నిరోజులుగా బంగ్లాదేశ్‌లో హిందూ దేవాలయాలు, మత పరమైన స్థలాలు, వ్యాపార సంస్థలు, హిందూ మైనార్టీ ఇళ్లు దెబ్బతిన్నా యన్నారు. బంగ్లా దేశ్‌లోని ప్రతిజిల్లాలో ఈ దారుణమైన చర్య జరుగుతున్నట్లు వివరించారు. చివరకు హిందూ స్మశాన వాటికలను కూడా జిహాదీ శక్తులు ధ్వంసం చేశాయని ,ఆలయాలు భారీగా దెబ్బ తిన్నాయన్నారు. భారత్ నుంచి విడిపోయిన సమయంలో బంగ్లాదేశ్‌లో 32శాతం ఉన్న హిందువులు ఇప్పుడు 8శాతం కంటే తక్కువగా ఉన్నారని వారు కూడా నిరంతరం జిహాదీల దౌర్జన్యాలకు గురవు తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విహెచ్‌పి నాయకులు


ఈ క్లిష్టపరిస్థితిని సద్విని యోగం చేసుకుని, జిహాదీలు సరిహద్దుదాటి భారత్‌లో చొరబడేందుకు పెద్దఎత్తున ప్రయత్నాలు చేసే అవకాశం ఉందని కాబట్టి ఈవిషయంలో భద్రతా దళాలు సరిహద్దులో కట్టుదిట్టమైన నిఘా పెంచి, ఎలాంటి ఆక్రమణలకు అనుమతించకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు సుభాష్ చందర్, అనిల్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెట్టుబడి కోసం ఎవరినైనా ఆహ్వానిస్తాం

### రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారు

### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకుని రావడానికి సిఎం ప్రయత్నాలు చేస్తున్నారని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో తెలంగాణ భవన్‌లో సహచర ఎంపిలు మల్లు రవి, సురేష్ శెట్కర్‌లతో కలిసి మీడియాతో మాట్లాడారు. అమెరికాలో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అధికారిక పర్యటన విజయవంతంగా జరుగుతుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి సిఎం ప్రయత్నాలు చేస్తున్నా రన్నారు. వివిధ కంపెనీలు, పెట్టుబడిదారులతో ముఖ్యమంత్రి చర్చలు జరుపుతున్నారన్నారు. ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు సముఖత చూపిస్తున్నా యన్నారు. తెలంగాణ ఏర్పాటు తరువాత ఒక ముఖ్యమంత్రి స్వయంగా విదేశీ పర్యటనకు వెళ్లి పెట్టుబడులు ఆహ్వానిం చడం ఇదే మొదటిసారి అన్నారు. తెలంగాణ అభివృద్ధిపైన మా సిఎం రేవంత్‌రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. కెటిఆర్ పది సంవ త్సరాల కాలంలో విదేశాలకు వెళ్లి తెచ్చిన పెట్టుబడులపై బహిరంగ చర్చకు బిఆర్‌ఎస్ రావాలన్నారు. ఈనెల 14న హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ విస్తరణ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పాల్గొంటారని, ఇది సిఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధికి ఇదే నిదర్శనంఅన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడమే నేరం అన్నట్లుగా నాయకుల వైఖరి ఉందన్నారు. సూటు, బూటు వేసుకుని విదేశాలకు వెళ్తే రోజు డబ్బా కొట్టిన నాయకులు రేవంత్‌రెడ్డిని చూసి ఓర్వలేకపోతు న్నారన్నారు. తెలం గాణను మొత్తం కంపెనీలకు రాసినట్లుగా చెత్త ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణలో పెట్టుబడుల కోసం ఎవరినైనా ఆహ్వానిస్తామన్నారు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసింది కాకుండా మా ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తున్నారని మండిపడ్డారు.




గురువారం ఢిల్లీలో తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

## 11న సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్

### ప్రారంభించనున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** ఈనెల 11న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్‌ను ప్రారంభించనున్నారు. ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్న నేపథ్యంలో ముందుగా ట్రయల్ రన్ నిర్వహించాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్ నుంచి నేరుగా రెండో పంప్ హౌస్ వద్దకు చేరుకుని అక్కడ ట్రయల్ రన్ నిర్వహిస్తారు. అటు నుంచి 3వ పంప్ ట్రయల్ రన్ పూర్తి చేసుకుని వైరాకు చేరుకుంటారు. అక్కడ ఈనెల 15న నిర్వహించ తలపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ ఏర్పాట్లను ఆయన పరిశీలిస్తారు.

## వక్ఫ్ ఆస్తులను లాక్కునే కుట్ర

### వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై ఒవైసీ సంచలన ఆరోపణలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్రం జేపీసీకి పంపడంపై ఎంఐఎం అధినేత,ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...వక్ఫ్ ఆస్తులను లాక్కునేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇప్పుడే కాదని... స్పీకర్ జేపీసీని ఏర్పాటు చేసిన తర్వాత మాట్లాడుతా అని అన్నారు. అంతకు ముందు లోక్‌సభలోనూ ఓవైసి బిల్లును వ్యతిరేకించారు. సవరణలు చేయడానికి ఈ సభకు అర్హత లేదని అన్నారు.

## పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణం పార్టీకి తీరనిలోటు

### నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 8,ప్రభాతవార్త:** పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐఎం పొలిట్‌బ్యూరో మాజీ సభ్యులు బుద్ధదేవ్ భట్టాచార్య మరణించడంపట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బుద్ధదేవన భట్టాచార్య ఆశయాలను సాధిస్తామని ప్రతినబూనారు. బుద్ధదేవ్ మరణించడం కమ్యూనిస్టు ఉద్య మానికి తీరని లోటన్నారు. బుద్ధదేవ్ మరణానికి సంతాపం ప్రకటిస్తూ.. వారి కుటుంబ సభ్యులకి తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన సందర్భంగా ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడితో ఒప్పందాలు చేసుకున్నట్టు వార్తలు వెలువడ్డాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. ప్రపంచబ్యాంకుతో చేసుకునే ఒప్పందాల పూర్తి వివరాలను ప్రజలముందుంచాలని ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు.

## ఒలింపిక్స్‌లో పతకం సాధించిన భారత్ హాకీ జట్టుకు సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** పారిస్ ఒలింపిక్స్‌లో ఉత్తమ ప్రదర్శనతో పతకం సాధించిన భారత హాకీ జట్టును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. విశ్వవేదికపై 'మన జాతీయ క్రీడలో మన జట్టు' విజయం సాధించడంపై గొప్ప అనుభూతిని ఇస్తోందని ఒక సందేశంలో సిఎం పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్ హాకీ ఈవెంట్‌లో కాంస్య పతకం కోసంజరిగిన పోటీలో స్పెయిన్‌పై భారత్1-2 తేడాతో విజయం సాధించింది.

## భూదాన్ యజ్ఞ బోర్డు రద్దు నిర్ణయం సబబే

### సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోలేం: హైకోర్టు ధర్మాసనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** భూదాన్ యజ్ఞ బోర్డును రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సబబేనంటూ హైకోర్టు తేల్చి చెప్పింది. భూదాన్ బోర్డును రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని, దాన్ని ప్రశ్నించే చట్టబద్దమైన హక్కు మాజీ చైర్మన్,సభ్యులకు లేదని తేల్చి చెప్పింది. భూదాన్ బోర్డు నిర్వహణ నిమిత్తం ప్రత్యేక అధికారిగా రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శిని నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వు సబబేనంటూ పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోలేమంటూ చైర్మన్,సభ్యులు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేసింది. భూదాన్ బోర్డును రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 59ను సవాలు చేస్తూ భూదాన్ యజ్ఞ బోర్డు చైర్మన్ జి.రాజేందర్‌రెడ్డి,సభ్యులు సుబ్రమణ్యం తదితరులు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి పిటీషన్ కొట్టివేయడంతో వారు అప్పీలు దాఖలు చేశారు. అప్పీలుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే,జస్టిస్ జె.శ్రీనివాస్‌రావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. 2012లో ఉమ్మడి ఏపీలో భూదాన్ యజ్ఞబోర్డు చైర్మన్ రాజేందర్‌రెడ్డి,సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత భూదాన్ బోర్డును రద్దు చేస్తూ ప్రత్యేక అధికారిని నియమిస్తూ ప్రభుత్వం జీవో 11 జారీ చేసిందన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం రికార్డులను పరిశీలిస్తే భూదాన్ బోర్డు చట్టబద్దంగా ఏర్పాటైనట్లు లేదని పేర్కొంది.

## సగంమంది రిటైర్డ్ ఉద్యోగులు ఇంటికే

### మళ్లీ అవకాశం ఇవ్వని నీటిపారుదల శాఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** రాష్ట్రంలో పలు శాఖల్లో రిటైర్డ్ ఉద్యోగులు ఇంకా వేర్వేరు స్థాయిల్లో విధుల్లో కొనసాగుతుండటంపై చర్చ జరుగుతున్న సమయంలో సాగునీటిపారుదల శాఖ కార్యదర్శి సంచలన నిర్ణయం తీసుకున్నారు. గతంలోనే పదవీ విరమణ చేసినా వివిధ కారణాలతో ఇంకా బాధ్యతల్లో ఉన్నవారి వివరాలను ఇటీవల సేకరించిన కార్యదర్శి రాహుల్ బొజ్జా కొందరిని ఇంటికి పంపాలని నిర్ణయం తీసుకున్నారు. రిటైర్ అయిన తర్వాత కూడా కొనసాగుతున్న పలువురు అదికారుల్లో వారి అవసరాలను,సేవలను దృష్టిలో పెట్టుకుని వారిలో కొందరి కొనసాగిస్తూ మరికొందరిని రిలీవ్ చేయాలని భావించారు. అందులో భాగంగా కీలక బాధ్యతల్లో ఉన్న మొత్తం 72 మంది వివరాలు సేకరించి ఇటీవల నిర్వహించిన సమావేశాల్లో సమీక్షించారు. వీరిలో లో 38 మందిని కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఎత్తిపోతల పథకాల సలహాదారు పెంటారెడ్డి ఈ ఏడాది నవంబర్ 15వ తేదీ వరకు కొనసాగనున్నారు.కొత్త ఏఈ,ఏఈఈల నియామకం పూర్తయ్యే వరకు మరో 37 మంది కొనసాగనున్నారు.

# 30న 'ఉక్కు సత్యాగ్రహం' రిలీజ్

విశాఖ ఉక్కు తెలుగు వారి హక్కు నినాదంతో దర్శక, నిర్మాత హీరో జనం స్టార్ సత్యారెడ్డి నిర్మాణంలో ప్రజా యుద్ధనౌక, విప్లవ కవి గద్దర్ నటించిన ఆఖరి చిత్రం. 'ఉక్కు సత్యాగ్రహం' ఈ చిత్రాన్ని ఆగస్టు 30న విడుదల చేస్తున్నారు. జాతీయ ఉత్తమ ప్రముఖ దర్శకులు నిర్మాత బి.నర్సింగరావు. తెలంగాణా రాష్ట్ర గీతం రూపశిల్పి అందేశ్రీ, గద్దర్ తనయుడు సూర్యం, జానపద కవి గోరేటి వెంకన్న, ప్రొఫెసర్ కోదండరాం, నందిని సిద్ధారెడ్డి, అల్లం నారాయణ ప్రముఖులు సంయుక్తంగా పోస్టర్ విడుదల చేసి రిలీజ్ డేట్ నిర్ణయించి ప్రకటించారు. గద్దరన్న మూడు పాటలు



పాడి రెండు పాటల్లో, కొన్ని సందేశాత్మక సీన్స్‌లో నటించారు. గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ అద్భుతమైన సాహిత్యం అందించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శక, నిర్మాత, కథానాయకుడు సత్యారెడ్డి మాట్లాడుతూ, విశాఖ ఉక్కు ప్రేవేటీకరణకి వ్యతిరేకంగా, భూనిర్వశితులకి న్యాయం కోసం ఉక్కు సత్యాగ్రహం సినిమాని ఒక గ్రంథంలా, కళా ఖండంలా మూడు సంవత్సరాలు పాటు ఎంతో కష్టపడి నిర్మించామని నిజమైన స్టీల్ ప్లాంట్ యూనియన్ లీడర్స్, ఎంప్లాయీస్, భూనిర్వాసితులు, ఎంతో మంది మేధావులు, కవులు కళాకారులు, రచయితలు కూడా ఈ చిత్రంలో నటించారని తెలిపారు. ఢిల్లీ ఇండియా గేట్, జంతర్ మంతర్, ఆంధ్రప్రదేశ్ భవన్, సింగరేణి కోల్ మైన్స్, విశాఖపట్నం ప్రాంతాల్లోకి వివిధ లొకేషన్‌లలో షూటింగ్ చేశామని చెప్పారు. ఈ ఆగస్టు నెల 30వ తేదీన ప్రపంచవ్యాప్తంగా రెండు వందల థియేటర్లకుపైగా విడుదల చేస్తున్నట్లు సత్యారెడ్డి తెలిపారు. నటీనటులు: గద్దర్, సత్యారెడ్డి, పర్సర్ బైక్ ఝూన్సీ, ఎమ్మెల్యే ధర్మశ్రీ, ఎంవివి సత్యనారాయణ, ప్రసన్నకుమార్, వెన్నెల.

# ఆగస్టు 9న 'కమిటీ కుర్రోళ్లు'

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని ఆగస్టు 9న వంశీ నందిపాటి విడుదలచేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్‌చేసిన టీజర్, ట్రైలర్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో నిర్మాత నిహారిక కొణిదెల మీడియాలో ముచ్చటించారు. ఆమె చెప్పిన సంగతులివే..



నిర్మాత నిహారిక కొణిదెల

కథ విన్నాక ఈ చిత్రంలో నా పేరు మాత్రం కనిపించాలని అనుకున్నారు. ఫీచర్ ఫిల్మ్ చేయాలని అనుకున్న టైంలో అంకిత్ ద్వారా ఈ కథ నా దగ్గరకు వచ్చింది. మ్యూజిక్‌తో పాటు ఈ కథను నాకు వినిపించారు. అనుదీప్ అప్పటికే మ్యూజిక్ చేసేశారు. సిటీలో పుట్టి పెరిగిన నేను జాతర ఎక్స్‌పీరియెన్స్ చేయలేదు. కానీ నాకు కళ్లకు కట్టినట్టుగా వంశీ చూపించాడు. నేరేషన్ అద్భుతంగా ఇచ్చాడు. ఓటీటీలో అయినా థియేటర్లో అయినా సినిమా మేకింగ్ ప్రాసెస్ ఒకటే. అందుకే ఈ కథను ఎలాగైనా నిర్మించాలని ఫిక్స్ అయ్యా. పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే జాతర చుట్టూ ఈ కథను రాసుకున్నారు. మూడు తరాలను చూపించేలా ఈ కథ ఉంటుంది. వంశీ పర్సనల్ ఎక్స్‌పీరియన్స్‌లు కూడా ఇందులో ఉన్నాయి. ముద్దపప్పు, ఆవకాయ్ టైంలో నేను నటించారు. ఆ టైంలో నేను అందులో డబ్బులు కూడా పెట్టాను. అదేప్రొడక్షన్ హౌస్ అయింది. కావాలని నిర్మాత అవ్వలేదు. అలా అయిపోయానంతే. నాకు నటించడమే ఇష్టం. పదకొండు మంది అబ్బాయిల క్యారెక్టర్లో నన్ను నేను ఊహించుకొన్నాను. సినిమాను చూసిన ప్రతి ఆడియెన్స్ ఏదో ఒక క్యారెక్టర్‌తో ట్రావెల్ చేస్తారు. ప్రతి ఒక్కరూ సినిమాకి కనెక్ట్ అవుతారు. టాలెంట్ మాత్రమే కాదు. క్రమశిక్షణ ఉంటే ఇండస్ట్రీలో ఎదుగుతారని చిరంజీవి చెబుతుంటారు. ఈ క్రమశిక్షణ నేను వంశీలో చూశాను. అయన సినిమాలో చాలా కష్టపడ్డారు. మా నాన్న వంశీకినేరేషన్ ఇచ్చారు. మామూగా ఆయనకు నచ్చకుంటే లేచి వెళ్లతారు. కానీ వంశీ చెప్పిన కథ మా నాన్నకి కూడా చాలా నచ్చింది. అంతా కొత్తవాళ్లంటే బిజినెస్‌కు ఇబ్బంది అవుతుందని అన్నాను.. కథ వినండి విన్న తరువాత చెప్పండి అని వంశీఅన్నారు. కమిటీ కుర్రోళ్లు టైటిల్‌ను ముందేఫిక్స్ చేశారు. పండుగలు, పబ్బాలు, గొడవలు ఇలా ఏది ఉన్నా కమిటి కుర్రోళ్లే ముందుంటారని వంశీ చెప్పారు. ప్రతి ఒక్క పాత్రకు మంచి సీన్స్ ఉంటాయి అన్నారు.

# చేనేత వస్త్రాల్లో పూనమ్ కౌర్



చేనేత, చేనేత వస్త్రాలపై పూనమ్ కౌర్ పరిశోధన చేస్తున్నారు. అలాగే న్యాయవాది కూడా అయిన ఆమెకు కేరళలోని ఇద్దరు యువరాణులు కలిసే సువర్ణావకాశం దక్కింది. వారే పూయం తిరునాళ్ పద్మనాభ సేవిని గౌరీ పార్వతి బాయి, పద్మనాభసేవిని పద్మశ్రీ అవార్డ్ గ్రహీత గౌరీలక్ష్మీ బాయిలను కలిశారు పూనమ్. ఈసందర్భంలో కేరళ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో తమ అనుభవాలను, అభిరుచిని ఇద్దరు యువరాణులు తెలియ జేశారు. పూయం తిరునాళ్ పద్మనాభసేవిని గౌరీ పార్వతి బాయి పద్మనాభస్వామి ఆలయంపట్ల తనకున్న భక్తిని తెలియజేయగా, పద్మనాభసేవిని పద్మశ్రీ అవార్డుగ్రహీతగౌరీ లక్ష్మిబాయి పూనమ్‌కు అందమైన కేరళ చేనేత చీరను బహుమతిగా ఇచ్చారు. ఆటోఇమ్యూన్ డిజార్డర్‌తో బాధపడుతున్నప్పటికీ పూనర్‌కౌర్ చేనేత అభివృద్ధిలో భాగంగా చేస్తున్న పనికి కట్టుబడిఉన్నారు. ఓ కొత్త ప్రాజెక్టును చేపట్టాలని ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. నేటి జాతీయ చేనేత దినోత్సవం అనేది 1905 ఆనటి స్వదేశీ ఉద్యమాన్ని గుర్తుకు తెస్తుంది. భారతీయ తయారీ ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడమే దీని ప్రధాన ఉద్దేశం. ఈ సంవత్సరం జాతీయ 10వవార్షికోత్సవం భారతదేశంఅంతటా వేడుకలు, కార్యక్రమాలు జరుగుతున్నాయి.

# 'కాలం రాసిన కథలు' ట్రైలర్


ఎం.ఎన్.వి సాగర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం కాలం రాసిన కథలు ఈ చిత్ర ట్రైలర్‌ని పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ జగన్నాథ్ లాంచ్ చేశారు. అనంతరం ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ, ఆగస్టు 29న థియేటర్లో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ నేను లాంచ్ చేయడం చాలా సంతోషంగా వుంది. ట్రైలర్ చాలా అద్భుతంగా ఉంది. కొత్తవాళ్లయిన పరిణితి చెందిన నటన కనబడుతుంది. ముఖ్యంగా ట్రైలర్లో ఐదు కథల మధ్య ఉన్న లవ్ కంటెంట్, డైలాగ్స్ చాలా ఇంట్రెస్టింగా ఉన్నాయి. దర్శక నిర్మాత ఎంఎన్వి సాగర్ ఈ చిత్రాన్నిచాలా కాన్ఫిడెంట్‌గా తెరకెక్కించారని ట్రైలర్ చూస్తూనే అర్థమవుతుంది. కచ్చితంగా ఈ సినిమా యూత్‌ని అట్రాక్ట్ చేస్తుంది మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అని టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. దర్శక నిర్మాత ఎంఎస్‌వి సాగర్ మాట్లాడుతూ, నేను నా అభిమాన గురువుగా భావించే డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ జగన్నాథ్ మా సినిమా ట్రైలర్ లాంచ్ చేయడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ నెల ఆగస్టు 29న థియేటర్లలో రాబోయే ఈ చిత్రం పూర్తి గ్రామీణ నేపథ్యంలో సాగే యూత్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ డ్రామా నేచర్‌కి చాలా దగ్గరగా ఉంటుంది. 60 సంవత్సరాల తర్వాత పునర్జన్మలో ఊపిరి పోసుకున్న బంధాలు నమ్మకాన్ని మోసానికి మధ్య బలౌతున్న మనసు నలిగిపోయిన మనిషి జీవితాల్లో 30 సంవత్సరాల క్రితం మొదలైన పరువు హత్యల మధ్యఈ కథ సాగుతుంది సినిమా ఫైనల్ అవుట్ ఫుట్ చాలా బాగా వచ్చింది. మచిలీపట్నం పెడన పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుని యూత్ ఫుల్ లవ్ మరియుఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రూపొందించిన ఈ చిత్రం ద్వారా కొంతమంది నూతన తరులు సెకండ్ హాఫ్‌లో ప్రేక్షకులకి ఊహలకందని అద్భుతమైన ట్విస్టులు ఈ చిత్రంలో పుష్కలంగా ఉన్నాయి. సినిమా ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ట్రైలర్ మరింత ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం ఆగస్టు 29న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు వస్తుంది.



తారాగణం: యమ్ యన్‌వి సాగర్, శృతిశంకర్, వికాస్, విహారికా చౌదరి, అభిలాష్ గోగుబోయిన, ఉమా రేచర్ల, రోహిత్‌కొండ, హాన్వికశ్రీనివాస్, రవితేజ బోనాల, పల్లవి రాథోడ్, రేష్మ. సాంకేతిక సిబ్బంది: బ్యానర్: యస్‌యమ్ 4 ఫిలిమ్స్, నిర్మాత, రచయిత - దర్శకుడు: యమ్‌యన్ విసాగర్, సినిమాటోగ్రఫీ: ఎస్. ప్రసాద్, ఎడిటింగ్: ప్రదీప్.జె, సంగీతం: మేరుగు అరమాన్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ : యమ్‌యమ్ కుమార్, సాహిత్యం: యమ్‌యన్‌వి సాగర్, శ్రీనివాస్ తమ్మిశెట్టి, కొరియోగ్రఫీ: యమ్ యన్‌వి సాగర్ వి9 విజయ్, మోషన్ గ్రాఫిక్స్: శరత్‌జోస్యభట్ల, డి.ఐ: పివిబి భూషణ్, సౌండ్ ఇంజనీర్: సతీష్‌బండారు, పబ్లిసిటీ డిజైనింగ్: ఎం.పి.ఆర్ సినిమా స్టూడియో, యమ్ కేయస్ మనోజ్, పిఆర్‌ఓ: దీరజ్ - ప్రసాద్ లింగం.

# 'విఎస్14' అనౌన్స్‌మెంట్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తన నెక్స్ట్ లైనప్ సినిమాలకు సంబంధించిన అనౌన్స్‌మెంట్‌తో ఎక్సయి ట్మెంట్ పెంచుతున్నారు. విశ్వక్‌సేన్ 14వ చిత్రాన్ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ కెవి దర్శకత్వం వహించనున్న ఈ కాంబినేషన్ నవ్వుల వర్షం క్రియేట్ చేయబోతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విజనరీ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించనున్నారు. హై-ఎనర్జీ పెర్ఫార్మెన్స్‌లో ఆదరగొట్టె హీరో విశ్వక్ సేన్, హిలేరియస్ ఎంటర్‌టైనర్స్ రూపొందించడంలో అనుదీప్ కెవి దిట్ట, వీరి కొలాబరేషన్ యూనిక్ స్టోరీ లైన్‌తో అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ కాంబో విశ్వక్ సేన్ డైనమిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌ని అనుదీప్ కెవి సిగ్నేచర్ హ్యూమర్‌తో బ్లెండ్ చేసి అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనుంది.



# 'మిస్టర్ బచ్చన్' ట్రైలర్ లాంచ్

మాస్ మహా రాజా రవి తేజ, హరిశంకర్, టిజివిశ్వ ప్రసాద్, పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ 'మిస్టర్ బచ్చన్ మాస్ ఫీస్ట్ థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ మాస్‌మహారాజా రవితేజ హరీష్ శంకర్ కాంబో బచ్చన్'తో మారో మాస్ సునామీని సృష్టించడానికి సిద్ధంగా ఉంది. మూవీ ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం రోజున విడుదల కానుంది. ఈ సినిమాకి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి, టీజర్‌తో పాటు పాటలు హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. రవితేజ చెప్పిన పవర్‌ఫుల్, ఇంపాక్ట్ ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. 'సరిహద్దు కాపాడేవాడే సైనికుడు కాదు. సంపద కాపాడేవాడు కూడా సైనికుడే' అనే డైలాగ్ సినిమాకి టోన్ సెట్ చేస్తుంది. రవితేజ కమాండింగ్ ప్రెజెన్స్ కట్టిపడేసింది. బచ్చన్ తన ఊర్లో జిక్కీ అనే అమ్మాయితో ప్రేమలో ఉంటాడు. ట్రైలర్‌లోని రెప్పల్ డప్పుల్ అనే హై-ఎనర్జీ నంబర్ ఒక హైలైట్‌గా నిలిచింది. పవర్‌ఫుల్ వ్యక్తికి వ్యతిరేకంగా ఐటీ దాడులకు నాయకత్వం వహించడానికి హీరో యాక్షన్‌లోకి దిగడంతో ట్రైలర్‌లో ఇంటెన్స్, కాన్ఫ్లిక్ట్ నెక్స్ట్ లెవల్‌కి చేరుకుంది. ట్రైలర్ ప్రామిస్ చేసినట్లుగా, ఈ మూవీ రొమాన్స్, డ్రామా యాక్షన్, యాక్షేన్ గ్రేట్ బ్లెండింగ్‌ని అందిస్తోంది. టైటిల్ రోల్‌లో రవితేజ పెర్ఫార్మెన్స్, ఎనర్జీ, చరిష్మా అద్భుతంగా వుంది. మాగ్నెటిక్ ప్రెజెన్సీతో స్క్రీన్‌పై అదరగొట్టారు. జగపతి బాబు పవర్‌ఫుల్‌రోల్‌ని పోషించారు. తన క్యారెక్టర్ నెరేటివ్‌లో ఇంటెన్స్, కాన్ఫ్లిక్ట్‌ని యాడ్ చేసింది.



భాగ్యశ్రీబోర్స్ తన అద్భుతమైన గ్లామర్, పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకుంది. రవితేజ, భాగ్యశ్రీ లవ్లీ కెమిస్ట్రీని పంచుకున్నారు. సత్య అండ్ గ్యాంగ్ హ్యూమర్ రిలీఫ్‌ని అందిస్తున్నారు. కమర్షియల్ సబ్జెక్ట్‌ని హ్యాండిల్ చేయడంలో హరీష్ శంకర్ తననైపుణ్యాన్ని మరోసారి చూపించారు. ఆయనంక బోస్ సినిమాటోగ్రఫీ అద్భుతంగా వుంది. విజువల్స్ చాలా గ్రాండ్‌గా వున్నాయి. మిక్కీ జె యేమర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమా హీరోయిన్ ఎలిమెంట్‌లను మరింత ఎలివేట్ చేస్తోంది. ప్రతిష్టాత్మకమైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం ప్రతిఫ్రేమ్‌లో గ్రాండియర్ స్పష్టంగా కనిపిస్తుంది. బ్రహ్మకడలి ప్రొడక్షన్ డిజైన్ టాప్‌క్లాస్‌లో వుంది. ఉజ్వల్ కులకర్ణి ఎడిటింగ్ ఎంగేజింగ్ నెరేటివ్‌ని అందించింది. ట్రైలర్ సినిమాకి హై స్టాండర్డ్‌ని సెట్ చేస్తుంది. బ్రిలియంట్ స్టోరీ టెల్లింగ్, డైనమిక్ పెర్ఫార్మెన్స్, ఎక్స్‌ట్రార్డినరీ టెక్నికల్ వర్క్ గ్రేట్‌సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి ట్రైలర్ ప్రామిస్ చేస్తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ హరీష్ మాట్లాడుతూ, రవితేజ నాఫస్ట్ సినిమా చేసినప్పుడు ఎలా ఉన్నారో అలానే ఉన్నారు. 'మిరపకాయ్' సక్సెస్ మా కాంబినేషన్‌పై అంచనాలు పెంచింది. ఆ అంచనాలు దాటే సినిమా మిష్టర్‌బచ్చన్ అవుతుందనే నమ్మకంవుంది. ఆగస్టు15న మా సినిమాపాటు డబుల్ ఇస్మార్ట్ రెండు సినిమాలు బ్లాక్‌బస్టర్ చేయాలని కోరారు. హీరోయిన్ భాగ్యశ్రీబోర్సే మాట్లాడుతూ, రవితేజతోకలిసి నటించడం, డ్యాన్స్ చేయడం మెమరబుల్. రవితో చేసిన సీన్స్ మెమరబుల్, నా ఫేవరేట్. డైరెక్టర్ హరీష్ శంకర్, నిర్మాత విశ్వ ప్రసాద్‌కు థాంక్‌యుఆగస్టు15న అందరు చూడండి అన్నారు.

# ఆగస్ట్ 9న 'సింబా'

అనసూయ, జగపతిబాబు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సింబా'. సంపత్ నంది టీం వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద సంపత్ నంది, దాసరి రాజేందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సంపత్ నంది అందించిన ఈ కథకు మురళీమనోహర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని ఆగస్ట్ 9న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో చిత్ర నిర్మాత రాజేందర్‌రెడ్డి మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే..



నిర్మాత రాజేందర్ రెడ్డి

కేవలం కాన్సెప్ట్ ఓరియెంటెడ్ మాత్రమే కాకుండా అన్ని అంశాలు ఈ చిత్రంలో ఉంటాయి. నాకు ప్రకృతి అంటే ఇష్టం. సమాజానికి ఉపయోగపడే ఓ సినిమాను చేయాలనుకున్నాను ఈ కథ నచ్చడంతో సింబాను ప్రారంభించాను. సింబా అంటే అడవికి రాజు సింహం. పైగా అమ్మవారి వాహనం. ఇందులో అడవిని కాపాడే వ్యక్తిగా కనిపిస్తాడు. అందుకే సింబా అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పెట్టాం. మురళీ మనోహర్ మీద సంపత్‌నందికి నమ్మకం ఉంది. ఆ ఇద్దరూ ఒక్కరే అభిప్రాయం. ఆయన్ను నేను నమ్మాను. అందుకే ఈ ప్రాజెక్ట్ ఆయనకు ఇచ్చాం. జగపతిబాబుతో నాకు 25 ఎళ్ల నుంచి బంధం ఉంది. జగపతిబాబు ఇంట్లో పచ్చదనమే కనిపిస్తుంది. ఈ కథకు ఆయన కనెక్ట్ అయ్యారు. ఎంతో డెడికెట్‌తో పనిచేశారు. ప్రకృతి మీద అవగాహన, పర్యావరణ పరిరక్షణ అవసరం ఎంత ఉంది? అని ఇందులో చెప్పాం. కమర్షియల్ అంశాలను మేళవించి ఈ కథను చెప్పాం. సంపత్ నంది ఇంతవరకు కమర్షియల్ కాన్సెప్ట్‌లు రాశారు. కానీ ఈ మూవీని సైఫై థ్రిల్లర్‌గా రాశారు. ఇంతవరకు ఇండియన్ స్క్రీన్ మీద ఇలాంటి కాన్సెప్ట్‌తో సినిమా రాలేదు. ట్రైలర్ చూస్తే ఎవరి క్యారెక్టర్ ఏంటో కూడా అర్థం కాకుండా ఉంటుంది. సెన్సార్ వాళ్లు చూసి కూడా అభినందించారు. సినిమాకు అవార్డులు కూడా వస్తాయని అన్నారు. సామాజిక దృక్పథంతో ఇండస్ట్రీలోకి వచ్చాను. 25 ఏళ్లక్రితం మీడియాలో పనిచేశాను. సమాజ శ్రేయస్సుకోసం, సమాజం కోసం ఉపయోగపడే చిత్రాలే చేస్తాను. రెండు వందల థియేటర్లలో సింబాను రిలీజ్ చేస్తున్నాం. ప్రతివారం సినిమాలు వస్తూంటాయి. ఆగస్ట్ 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం కాబట్టి ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నాం. నేచర్ అంటే చాలా ఇష్టం. మొక్కలు నాటడం, అటవీపరక్షణ అంటే నాకు ఇష్టం. గ్రీన్ ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొన్నాను. సంతోష్‌కుమార్ టీం మమ్మల్ని పిలిచింది. ఆ టైంలో మాకు సహకరించింది. కొన్ని కథలు విన్నాను. సింబా విడుదలయ్యాక, కొత్త ప్రాజెక్టులను ప్రకటిస్తాను.

# కత్రినా కైఫ్ నయా లుక్



# 'మన్మయి' టీజర్ విడుదల

జీటుహెచ్ మీడియా పతాకంపై సంతోష్ కృష్ణ, వైష్ణవి కృష్ణ, సిజుమీనన్, ప్రధాన పాత్రధారులగా పులుగు రామకృష్ణా రెడ్డి దర్శకత్వంలో, నిర్మాతలు రామకృష్ణారెడ్డి, శ్రీహరి రెడ్డి, కిరణ్‌రెడ్డి సంయుక్తంగా నిర్మాస్తున్న ఎమోషనల్ ఎంటర్టైనర్ 'మన్మయి'. అన్ని కార్యకమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం నేడు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ప్రముఖ నిర్మాత రాజ్‌కందుకూరి చేతుల మీదుగా టీజర్ ఆవిష్కరణ జరుపుకుంది. ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ నాగమహేష్, బాలీవుడ్ ఆర్టిస్ట్ కరెన్‌సింగ్, ఆర్టిస్ట్ జయంత్, ఆర్టిస్ట్‌యోగి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత కందుకూరి మాట్లాడుతూ, 'మన్మయి' టీజర్ లాంచ్‌కు రమ్మని డైరెక్టర్ రామకృష్ణరెడ్డి నన్ను ఇన్వైట్ చేశారు. కొన్ని స్టిల్స్ చూపించారు. బాగున్నాయనిపించింది. ఇక్కడికి వచ్చి టీజర్ చూశాక మంచి కంటెంట్‌తో సినిమా చేస్తున్నట్లు అర్థమైంది. 'మన్మయి' సినిమా మీ ఆదరణ పొందాలి. మంచి సక్సెస్ కావాలని టీమ్ అందరికీ ఆల్‌ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. డైరెక్టర్ పులుగు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ- మా 'మన్మయి' సినిమా టీజర్ విడుదల చేసిన ప్రముఖ నిర్మాత రాజ్‌కందుకూరికి థాంక్స్ చెబుతున్నా. ఈ రోజు మా టీజర్‌లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. 'మన్మయి' ఒక ఎమోషనల్ లవ్ ఎంటర్‌టైనర్. ప్రేక్షకులకు ఒక మంచి అనుభూతిని పంచే సినిమా అవుతుంది. మంచి మూవీ చేశామనే అనుకుంటున్నాం. మీ ఆశీస్సులు కావాలి అన్నారు. నిర్మాత శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ, మా 'మన్మయి' సినిమా టీజర్ విడుద చేసిన ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరికి కృతజ్ఞతలు చెబుతున్నాను. ఈ రోజు మా టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మంచి లవ్‌స్టోరీతో మిమ్మల్ని మూవీ ఆకట్టుకుంటుంది అన్నారు. నిర్మాత కిరణ్ రెడ్డి మాట్లాడుతూ, మా 'మన్మయి' సినిమా టీజర్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మా మూవీ టీజర్ మీకు నచ్చిందనే ఆశిస్తున్నారు. సినిమాను కూడా ఆదరించాలని కోరుకుంటున్నా అని అన్నారు. హీరో సంతోష్ మాట్లాడుతూ, నాకు ఈ మూవీలో నటించే అవకాశం ఇచ్చిన మా బ్రదర్ రామకృష్ణారెడ్డికి థాంక్స్. మా మన్మయి మూవీ టీజర్ స్క్రీన్ మీదమీరు చూసి చప్పట్లు కొట్టగానే చాలా సంతోషంగా అనిపించింది. మీకు టీజర్ నచ్చిందంటే మా వర్క్ నచ్చిందనే భావిస్తున్నాం. ఇది ఒక ఎమోషనల్ మూమ్‌మెంట్ మా అందరికీ, మనసుకు హత్తుకునే మంచి లవ్‌స్టోరీతో మీ ముందుకు త్వరలోనే రాబోతున్నాం అన్నారు. నటులు శిజు మాట్లాడుతూ, దేవి సినిమాతో మీ అందరికీ గుర్తుండిపోయాను. ఈ సినిమా రిలీజై పాతికెళ్లవుతోంది. డైరెక్టర్ 'మన్మయి' కథ చెప్పినప్పుడు ఇదొక డిఫరెంట్ లవ్‌స్టోరీ అనిపించింది. ప్రేక్షకులకు ఒక కొత్త ఫీల్ కలిగించే సినిమా అవుతుంది. అన్ని ఎమోషన్స్ కథలో బాగా కుదిరాయి అని అన్నారు. హీరోయిన్ వైష్ణవి కృష్ణ మాట్లాడుతూ, 'మన్మయి' సినిమాలో అన్ని ఎమోషన్స్ ఉంటాయి. ఎమోషనల్ రోలర్ కోస్టర్ సినిమా అనుకోవచ్చు. తెలుగు మూవీలో ఒక క్లాసిక్‌గా మిగిలిపోతుందని చెప్పగలను. ఆమెజింగ్ టీమ్‌తో వర్క్ చేశారు. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్, ప్రొడ్యూసర్స్‌కు థాంక్స్ అన్నారు. నటీనటులు: సంతోష్ కృష్ణ, వైష్ణవికృష్ణ, సిజుమీనన్, యోగికత్రి, జయంత్, నేహాల్‌గంగావత్, మోహబూబ్‌భాష, శిరీష, భూపతి, సాయి, కల్కిరాజేశ్వరి తదితరులు.



# నాగమ్మా.. కొలిచేమమ్మా !

**అగ్ని పురాణం, స్కంద పురాణం, నారద పురాణం మరియు మహాభారతం వంటి భారతీయ గ్రంథాలు పాములను ఆరాధించే పాముల చరిత్ర వివరాలను తెలియజేస్తాయి.**



మహా భారత ఇతిహాసంలో, కురు వంశానికి చెందిన పరీక్షిత రాజు కుమారుడు జనమేజయుడు, తక్షకుడు అనే పాము కాటుతో తన తండ్రి మరణించినందుకు ప్రతీకారం తీర్చుకోవడానికి సర్ప సత్రం అని పిలువబడే పాము యాగం చేస్తున్నాడు. ఒక బలి కొరివి ప్రత్యేకంగా నిర్మించబడింది మరియు ప్రపంచంలోని అనినన పాములను చంపడానికి అగ్ని యాగం నేర్చుకున్న నబ్రాహ్మణ ఋషుల గెలాక్సీ ద్వారా ప్రారంభించబడింది. జనమేజయుని సమక్షంలో చేసిన యాగం చాలా శక్తివంతమైనది, ఇది అన్ని పాములను యజ్ఞ కుండలో పడేలా చేస్తుంది. పరీక్షితహితను కాటువేసి చంపిన తక్షకుడు మాత్రమే తన రక్షణకోరుతూ ఇంద్రలోకానికి పారిపోయాడని పురోహితులు గుర్తించినప్పుడు, ఋషులు తక్షకుడిని మరియు ఇంద్రుడిని కూడా యజ్ఞ అగ్నికి లాగడానికి మంత్రాలు పఠించే వేగాన్ని పెంచారు. తక్షకుడు ఇంద్రుని మంచం చుట్టూ చుట్టుకున్నాడు, అయితే యజ్ఞం యొక్క బలం చాలా శక్తివంతమైనది. తక్షకుడితో పాటు ఇంద్రుడు కూడా అగ్ని వైపుకు లాగబడ్డాడు. ఇది దేవుళ్ళను భయపెట్టింది, అప్పుడు మానసాదేవి జోక్య చేసుకుని సంక్షోభాన్ని పరిష్కరించమని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత ఆమె తన కొడుకు ఆస్తికను యజ్ఞ జరిగే ప్రదేశానికి వెళ్లి సర్ప సత్ర యజ్ఞాన్ని ఆపమని జనమేజయుడిని కోరింది. ఆస్తికుడు జనమేజయుడిని అన్ని శాస్త్రాల జ్ఞానంతో ఆకట్టుకున్నాడు, అతను అతనికి వరం కోరడానికి అనుమతించాడు. ఆ సమయంలోనే ఆస్తికుడు జనమేజయుడిని అన్ని శాస్త్రాల జ్ఞానంతో ఆకట్టుకున్నాడు. అతను అతనికి వరం కోరడానికి అనుమతించాడు. ఆ సమయంలోనే ఆస్తికుడు సర్ప సత్రాన్ని ఆపమని జనమేజేయుడిని అభ్యర్థించాడు. రాజు బ్రాహ్మణుడికి ఇచ్చిన వరాన్ని తిరస్కరించేవాడు కానందున, యజ్ఞం చేస్తున్న ఋషులచే రక్షించబడినప్పటికీ అతను పశ్చాత్తాపం చెందాడు. అప్పుడు యజ్ఞం నిలిపివేయబడింది. ఈ రోజు, హిందూ క్యాలెండర్ ప్రకారం, నాడివర్ధిని పంచమి వర్షాకాలంలో శ్రావణ మాసం యొక్క ప్రకాశవంతమైన పక్షం యొక్క ఐదవ రోజు మరియు అప్పటి నుండి ఈ రోజు నాగదేవత యొక్క పండుగ రోజు, ఎందుకంటే వారి జీవితం ఈ రోజున మిగిలిపోయింది. రోజు ఇంద్రదు కూడా మానసాదేవి వద్దకు వెళ్లి పూజించాడు. గరుడ పురాణం ప్రకారం, ఈ రోజున పాములకు పూజలు చేయడం శుభప్రదం మరియు ఒకరి జీవితంలో శుభవార్తలను అంది స్తుంది. దీన్ని అనుసరించి బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. నాగపంచమి రోజున, నాగుపాము, పాములను పాలు, మిఠాయిలు, పువ్వులు, దీపాలతో పూజించయడమే కాకుండా నైవేద్యాలతో పూజిస్తారు. వెండి, రాయి, చెక్క లేదా గోడపై చిత్రించిన నాగ లేదా సర్ప దేవతలను మొదట నీటితో మరియు పాలతో స్నానం చేసి, తరువాత ' నాగ ప్రీతా భవంతి శాంతిమాప్నోతి బిల విబోధ్ సశాంతి లోక్ మా సాధ్య సత్య సత్యే' ' నాగ్ ప్రీతా భవని శాంతిమాప్నోతి బియా విభోః స శాంతి లోకా మా సాధ్యా మోదతే షష్ఠితః సుమః' అనే మంత్రాలను పఠిస్తూ పూజిస్తారు.

# అందరి మనసు గెలిచింది..

**నవ్వుతూ మాట్లాడకూడదు. నచ్చిన డ్రెస్ అసలే వేసుకోకూడదు. హవ్వ..అబ్బాయిల్లా ఆ ఆటలు ఏంటి? ఏమ్మా నువ్వైనా నీ బిడ్డకు చెప్పవచ్చు కదా! అసలే తండ్రి లేని పిల్ల ఇలాంటివి మీకు అవసరమా? సూదుల్లా గుచ్చే ఇరుగు పొరుగు మాటలు లెక్కచేయలేదు**



ఆ తల్లి ఆ కూతురు. తల్లి ఎంతటి ధైర్యశాలో కూతురికి తెలుసు. 32వ ఏటనే భర్తను కోల్పోయినా ఇద్దరు కూతుళ్లను గొప్పగా పెంచింది. ఆడపిల్లలు బలహీనులని భావించక మగాళ్ల గోదాలో రెజ్లర్లుగా దించింది. క్యాన్సర్ బారిన పడ్డా కూతుళ్ల కోసం యముడితో పోరాడి బయటపడింది. అవును.. ఆ తల్లిని చూసి పోరాడటం నేర్చుకుంది ఆ కూతురు వినేశ్ ఫొగట్ దాటరాఫ్ సరళాదేవి.

పట్టు పడితే పతకం మెడలో వాలాల్సిందే. అన్యాయం చేసిన వాళ్ల తాట తీయాల్సిందే న్యాయపోరాటంలో మొండిగా ముందుకు దూకాల్సిందే. నాన్న లేదని అమ్మను వంకర చూపులు చూసి వాళ్ల తోడేలుతనం ఆమె దృష్టిని దాటి పోలేదు. ఆడవాళ్లకు అదెంత వేదనోస్వయంగా చూసింది. అందుకే తోటి మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపులకు గురయ్యామని చెబితే వారికి మద్దతుగా నిలిచింది. కేరీర్‌ను పణంగా పెట్టి రాజధానిలో ఉద్యమానికి ఊపిరిగా మారింది. పాలకుల ఒంటెత్తు పోకడలను నిరసిస్తూ జీవితకాల శ్రమతో సంపాదించుకున్న ఖేల్‌రత్న అవార్డును కూడా తృణ పాయంగా విడిచిపెట్టింది. ఇంత బరితెగింపా అంటూ అజ్ఞానంతో అనరాని మాటలు అనే వాళ్లను చిరునవ్వుతో మరింత చికాకు పెట్టింది. మద్దతుగా నిలిచింది. కెరీర్‌ను పణంగా పెట్టి రాజధానిలో ఉద్యమానికి ఊపిరిగా మారింది. పాలకుల ఒంటెత్తు పోకడలను నిరసిస్తూ జీవితకాల శ్రమతో సంపాదించుకున్న ఖేల్ రత్న అవార్డును



కూడా తృణ్రపాయంగా విడిచి పెట్టింది. ఇంత బరితెగింపా అంటూ అజ్ఞానంతో అనరాని మాటలు అనే వాళ్లను చిరునవ్వుతో సమాధానం ఇచ్చింది. మద్దతుగా నిలిచిన వారికి కన్నీళ్లతోనే కృతజ్ఞతలు చెప్పింది. ఖేల్ ఖతమే అన్న వాళ్ల చెంప చెళ్లు మనిపించేలా అన్ని సవాళ్లను దాటుకుని మూడోసారి ఒలింపిక్స్ బరిలో నిలిచింది. అంతేనా ఇప్పటి వరకు భారత మహిళా రెజ్లర్లు ఎవరికీ సాధ్యం కాని ఘనత సాధించింది. వీటన్నింటి ముందు ఆ వంద గ్రాములు లెక్కే అంటారా? దురదృష్టవశాత్తూ అర్హత సాధించ లేకున్నా, అందరి హృదయాలలో అభిమానాన్ని సాధించింది.

# ఇరవైల్లో ఉన్న వారు..

జీవితంలో ప్రతి దశా ప్రత్యేకమైనదే! ముఖ్యంగా 20-29 ఏళ్ల వయసులో కొన్ని కీలక సంఘటనలు జరుగుతుంటాయి. చదువు, ఉద్యోగం, వివాహం.. మరికొందరైతే పిల్లల్ని కూడా కంటుంటారు. అయితే ఇరవైల్లో ఉన్న వారు కొన్ని అంశాల్లో మాత్రం ఆచితూచి అడుగేయాలంటున్నారు నిపుణులు.

**పొదుపు తప్పనిసరి...** ప్రస్తుతం ఇరవైల్లో ఎన్నప్పుడే చాలామందికి ఉద్యోగాలు వస్తున్నాయి. దీంతో చిన్న వయసులోనే జీవితంలో స్థిరపడు తున్నారు. అయితే కొంతమంది ఇప్పట్నుంచే డబ్బు పొదుపేంటి? కొన్నాళ్ల ఎంజాయ్ చేద్దాం. అన్న ఆలోచనతో పొదుపును పక్కన పెట్టేస్తుంటారు. ఈ నిర్లక్ష్యం వల్ల భవిస్యత్తులో పలు ఇబ్బందుల ఎదుర్కోవాల్సి రావచ్చంటున్నారు నిపుణులు. విషయంలో అవగాహన పెంచుకోవడం ముఖ్యం. అలాగే కొంతమంది ప్రేమ విషయంలో పలు సమస్యలు ఎదురైనా.. వారితోనే జీవితం కొనసాగించడానికి ఆసక్తి చూపుతుంటారు. పెళ్లయ్యాక వాళ్లే మారుతారులే అన్న ఆలోచనతో వివాహ బంధంలోకి అడుగుపెడుతుంటారు. ఇలాంటి తప్పటడుగులే వేయద్దంటున్నారు నిపుణులు. ఇలాంటి చెడు నిర్ణయాల వల్ల జీవితాంతం ఇబ్బంది పడాల్సి వస్తుందంటున్నారు. అందుకే ఇలాంటి చేటు చేసే బంధాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఇలాంటి వాళ్లనే కాదు. వాళ్ల జ్ఞాపకాల్నీ



మదిలో నుంచి తొలగిస్తే జీవితంలో పాజిటివిటీతో ముందుకెళ్లచ్చు.

**ఆసక్తికి ప్రాధాన్యం ...** కొంతమందికి ఇరవైల్లో ఉన్నప్పుడు తమకు ఆసక్తి ఉన్న రంగంలోకి అడుగు పెట్టాలా? లేక డబ్బు ఎక్కువగా సంపాదించగలిగే రంగంలోకి వెళ్లాలా? అన్న సందేహం కలుగుతుంటుంది. ఈ క్రమలో డబ్బుకు ఓటేసేవారే ఎక్కువ మంది ఉందచ్చు. కానీ డబ్బు వస్తుంది కదా.. అని ప్రస్తుతం ఆ కెరీర్‌ని ఎంచుకున్నా.. భవిష్యత్తులో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చు. చేసే ఉద్యోగంపై ఆసక్తీ తగ్గచ్చు. కాబట్టి అత్యాశకు పోకుండా, ఆర్జనతో సంబంధం లేకుండా.. ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుంటే కెరీర్‌లో దూసుకు పోవచ్చు.

అందుకే ఇరవైల్లో ఉన్నప్పుడే డబ్బు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. అప్పుడే జీవితంపై పూర్తి అవగాహన వస్తుంది. భవిష్యత్తులో ఆర్థికపరంగా ఎలాంటి సమస్యల్లేకుండా జాగ్రత్తపడచ్చు.

ఇలాంటి స్నేహితులు ! ఉద్యోగాల పేరుతో ఇరవైల్లోనే జీవితంలో స్థిరపడే సరికి కొత్త అనుభూతి పొందుతుంటారు చాలామంది. ఈ క్రమంలో ఆఫీస్‌లో, కెరీర్ పరంగా కొత్త వ్యక్తులు పరిచయమవుతుంటారు. వారితో స్నేహం ఏర్పడుతుంది. అయితే ఈ స్నేహాలు మనల్ని సానుకూలంగా ముందుకు నడిపించేవైతే పర్లేదు. కానీ మనల్ని తప్పుదోవ పటి ంచేవైతే ఆదిలోనే జాగ్రత్తపడాలంటున్నారు నిపుణులు. అదేవిధంగా మీ బలాబలాలు, బలహీనతలు, మంచి చెడ్డలు.. తదితర విషయాలగురించి ఆలోచించే వారితో స్నేహబంధాన్ని ఏర్పరచుకుంటే వ్యక్తిగతంగా, కెరీర్ పరంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

**ప్రేమా? ఆకర్షణా ? ...** ఇరవైల్లోనే చాలామంది ప్రేమలో పడుతుంటారు. అది ప్రేమో, ఆకర్షణో తెలియక తప్పటడుగు వేసేవారూ లేకపోలేదు. కాబట్టి ఈ

# మేకప్ త్వరగా పోకుండా..

**మేకప్ సరిగా వేసుకోకపోతే ముఖంపై గీతలు కనిపిస్తాయి. మేకప్ త్వరగానూ పోతుంది. అలాకాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపు ణులు.**

✦ ముందు నిర్జీవంగా మారిన చర్మానికి తగిన తేమ అందించి మేకప్‌కి అనువుగా మార్చుకోవాలి. ఇందుకోసం పావుకప్పు పెసరపిండిలో కాసిని పాలు పోసి ఈ మిశ్రమంతో ముఖాన్ని స్క్రబ్ చేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లటి నీళ్లతో ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాస్తే సరి. మృతకణాలు తొలగి చర్మం తాజాగా, ఆరోగ్యంగా కనిసిస్తుంది. మేకప్ వేస్తే నిండుగా ఉంటుంది.

✦ ముఖంపై ప్యాచులూ, గీతలూ, మచ్చలూ కనిపించకూడదంటే పౌడర్ ఆధారిత కీన్సలర్లు, మ్యాటిఫైయింగ్ సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండండి. బదులుగా ద్రవరూపంలో ఉన్నవాటిని మాత్రమే వాడండి. కన్సీలర్, ప్రైమర్‌లని వాడేందుకు తడి స్పాంజిని వినియోగించడం వల్ల సరిగ్గా పరచుకుంటాయి.

✦ నీటి ఆధారిత మస్కారా, కాజల్ వంటివి వాడటం వల్ల అవి ఎక్కువ సేపు పాడవకుండా



ఉంటాయి. ఐషాడో కోసం వీడియం కలర్స్‌నే వాడండి. అవి మీకు కొత్త లుక్‌ని తెచ్చిపెడతాయి.

✦ ఈ కాలంలో పెదాలు పొడిబారి పగులుతుంటాయి. ఆ ఇబ్బంది లేకుండా తరచూ లిప్‌బామ్ రాసుకోవాలి. పంచదార, తేనె కలిపి రుద్దితే మృతచర్మం పోతుంది. ఆపై వేసే లిప్‌స్టిక్. మీ అందాన్ని రెట్టింపు చేస్తుంది.

# స్క్రాచ్ బుక్ చిన్నారి సృజనకు..

బుజ్జాయిల కలల ప్రపంచాన్నంతా కళ్ల ముందు ఆవిష్కరించేలా చేస్తుందీ 'స్క్రాచ్ బుక్' ఇందులో పేజీపై పాపాయి గీసే ప్రతి గీత రంగుల వారివిల్లుగా ఆరిపోతుంది. కళాప్రపంచాన్ని వారెదుట ప్రత్యక్షమయ్యేలా చేసే ఈ బుల్ల పుస్తకం గురించి తెలుసుకుందాం..

ఆర్ట్.. చిన్నా, పెద్ద సైజుల్లో మార్కెట్‌లో లభ్యమయ్యే 'ఆర్ట్ స్క్రాచ్ బుక్‌లోవన్నీ నల్లని పేజీలే. ఈ




డ్రాయింగ్ బుక్‌పై చెక్క. పెన్సిల్‌నే ఉపయోగిం చాలి. కందేలు, ఏనుగు, ప్రకృతిదృశ్యం, సూర్య చంద్రులు, అంతరిక్ష మంటూ మనసు కు నచ్చిన వాటిని పెన్సిల్‌తో ఈ పేజీలపై గీస్తే చాలు. రంగురంగుల బొమ్మలు ప్రత్యక్షమవుతూయి. చిన్నారుల సృజనాత్మకతను వెలికి తీస్తాయి. పిల్లలు గీసే ఈ చిత్రలేఖనాలను జ్ఞాపకాలుగా ఫ్రేమ్స్ చేసివారి గదికి అలంకరణగా మార్చితే చాలు. వారి కళ్లల్లో ఆనందం ఇంటినంతటినీ కళకళలాడేలా చేస్తుంది. ప్రేమగా.. స్క్రాచ్ పేపర్‌నోట్ బుక్‌లో తమ మనసులోని మాటకు పిల్లలు రంగులద్దొచ్చు. ప్రత్యేక రోజుల్లో అమ్మానాన్నలకు, స్నేహితులకు ప్రేమగా ఈ పేజీలపై రంగురంగుల అక్షరాలతో శుభాకాంక్షలు రాయొచ్చు. ఆరి మనసులో భావాలను అందంగా తీర్చిదిద్ది మరీ కానుకగా అందించొచున.వీటిని తల్లిదండ్రులు ఫ్రేమ్‌లుగా మార్చి ఇంటి అలంకరణలోనూ భాగం చేసుకోవచ్చు. ఇంట్లోనే స్వయంగా.. చిన్నారుల ఆలోచనలను రంగులుగా మార్చే స్క్రాచ్ బుక్‌ను ఇంట్లోనూ తయారుచేసుకోవచ్చు. ముందుగా దళసరి షీట్‌ను సిద్ధం చేసుకొని దానిపై రంగురంగుల క్రేయాన్స్‌తో పేజి మొత్తంగా గీయాలి. రెండు చెంచాల సబ్బు నీటిలో నలుపు రంగు అక్రిలిక్ పెయింట్ గంటలు అరనిస్తేచాలు. ఆర్ట్ స్క్రాచ్ పేజీ సిద్ధమైనట్టే.

# ఇంటి బడ్జెట్‌కు ప్రణాళిక

**ప్రభుత్వ బడ్జెట్ సంగతెలా ఉన్నా.. మన ఇంటి పద్దు మాత్రం మనమే రాసుకోవాలి. సంపాదనకు తగ్గట్లు ఖర్చులకు కత్తెర వేసుకోవాలి. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల భారాన్నీ, నిత్యావసరాల ధరా ఘాతాన్నీ భరించాలి. ఆపదలూ, అవసరాల్ని సమన్వయం చేసుకుంటూ..** ఆ సెగ ఇంటిల్లిపాదికీ తగలకుండా చూసుకోవాలి. ఇంటి పద్దులు వేసే ఇల్లాళ్లకు ఆర్థిక క్రమశిక్షణ సూత్రాలివి..

**పొదుపు చేయాలి :** ఎంతసేపూ ఖర్చులేనా? ఏ నెల జీతం అప్పుడే ఖర్చయిపోతే భవిష్యత్తు ఎలా? అందుకే.. ఖర్చులు తగ్గించుకుంటూ కొంత పొదుపులకూ కేటాయించుకోవాలి. అలాగని నెలకు



ఎంతో కొంత మొత్తాన్ని తీసి పొదుపు చేస్తే చాలు. అదే ఆర్థిక ప్రణాళిక అనుకుంటారు చాలామంది కానీ, కాదు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాల జాబితాను సిద్ధం చేసుకోవాలి. వచ్చే ఆదాయంలో కనీసం ముప్పై శాతమైనా పొదుపు కోసం కేటాయించు కోవాలి. మీ స్థాయికి తగ్గట్లు రూ.500 నుంచే క్రమానుగత పెట్టుబడులు పెట్టొచ్చు. ఏ యేటికేడు దీన్ని పెంచుకంటూ వెళ్లడం వల్ల ఆర్థిక స్థిరత్వమూ సాధ్యమవుతుంది. ఇలాకాకుండా అప్పు చేసి మదుపు చేయడం, అవసరానికి మించి ఖరీదైన వస్తువులు కొనడం వంటివి మీ జీవితాన్ని కల్లోలం చేస్తాయి. దాన్ని గుర్తించి లెక్కలు వేయండి.

లెక్క తెలియాల్సిందే : చాలామందికి డబ్బు లెక్కలు పెద్దగా పట్టవు. ఆదాయం, ఖర్చుల వివరాలు రాయడం అసలే ఇష్టం ఉండదు. విలాసాలు, అవసరాలకు మధ్య తేడానూ గుర్తించరు. ఇలాంటప్పుడే చిక్కుల్లో పడేది. మీ ఇంట్లోనూ అలాంటివారున్నారా? అయితే, ఆదాయం, వ్యయాల మధ్య సమతూకం కుదరాలంటే.. ప్రతీ ఖర్చు వివరమూ పద్దులో ఉండాలి.

**అవసరాలు-లక్ష్యాలు :** నేటి అవసరాలను తీర్చుకుంటూనే భవిష్యత్ వ్యయాలనూ అంచనా వేయాలి. ఉదాహరణకు ఇంట్లోకి కావాల్సిన వస్తువులు కొనడం స్వల్పకాలిక అవసరాలు. సొంతిల్లు, కారు కొనాలనుకోవడం మధ్యకాలిక లక్ష్యాలు. పదవీ విరమణ, పిల్లల వివాహం దీర్ఘకాలిక వ్యూహాలు. మీ ఇంటి పరిస్థితులకు అనుగుణంగా వాటిని మీరే నిర్ణయించుకోవాలి. వీటిపై స్పష్టత వస్తేనే.. మన దగ్గర ఉన్న వనరుల్ని ఎలా వినియోగించుకోవాలో తెలుస్తుంది. వాటిని ప్రతి రెండు నెలలకోసారి సమీక్షించుకోవాలి. ఖర్చుల నియంత్రణ సూత్రాన్ని ఇంట్లోని ప్రతి ఒక్కరూ పాటించేలా చూసుకోవాలి.



**అత్యవసర నిధి :....** ప్రణాళిబద్ధంగా పెట్టుబడులు పెట్టే క్రమంలో మధ్యలో ఏదో చిన్న కష్టమొచ్చిందని వాటిని వెనక్కి తీసుకుంటారు చాలామంది. అలా చేయొద్దు. ఈ తీరు మీ ఆర్థిక క్రమశిక్షణను దెబ్బతీస్తుంది. బదులుగా ఇలాంటి పరిస్థితుల్ని ముందుగానే ఊహించుకోవడం అలవాటు చేసుకోండి. వీటిని దాటేయడానికి కొంత అత్యవసర నిధిని ఏర్పరుచుకోండి. మీ కుటుంబ బడ్జెట్‌లో దీనికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వండి. దాన్ని ఆపత్కాలంలో ఆరునెలల పాటు రోజువారీ జీవితాన్ని గడపడానికీ, వాయిదాల చెల్లింపులకు ఉపయోగపడేలా సిద్ధం చేసుకోండి. అప్పుడే మీ లెక్క తప్పదు.

**ఖర్చుల నియంత్రణ :..** ఏ వస్తువు కొన్నా ఆచితూచి కొనడం మహిళలకు అలవాటే. కానీ, ఈ మధ్య ఆన్‌లైన్ షాపింగ్.. మనల్ని గాడి తప్పేలా చేస్తోంది. అవసరం లేకున్నా వస్తువుల్నీ దుస్తుల్నీ కొనేస్తున్నాం, ఇందుకు ఆకర్షణీయమైన చిత్రాలూ, ప్రకటనలూ, రాయితీలు వంటివి ఏవైనా కావొచ్చు. ఈ-వ్యాలెట్లలో డబ్బులు నింపి ఉంచడం, ఆయా షాపింగ్ వెబ్‌సైట్లలో కార్డుల వివరాలు నమోదు చేయడం ఆటోమేటిక్ డెబిట్ ఆప్షన్లు తీసుకోవడం వంటి సదుపాయం వల్ల కూడా త్వరపడి కొనేస్తుంటాం. వాటికి దూరంగా ఉండండి. ఒకవేళ ఏదైనా కొనాలనుకున్నా వాయిదాలు చెల్లించేలా కాకుండా పొదుపు చేసి కొనడానికి ప్రయత్నించండి. ఇవన్నీ మీ బడ్జెట్ పద్దుల్ని తలకిందులు కానివ్వవు.

# కాల్షియం అందించే ద్రాక్ష

సీజన్‌తో సంబంధం లేకుండా దొరికే పండ్లలో ద్రాక్ష ఒకటి! పండైనా, ఎండినదైనా ఇది మనకు అందించే పోషకాలెన్నో! శారీరకంగానే కాదు.. మానసికంగానూ ఆరోగ్య ప్రయోజనాలు అందించే దీని గురించి తెలుసుకుందాం..




1. 30 దాటాక కొందరు మహిళల్లో ఎముక బలం తగ్గుతుంది. ద్రాక్షను తరచూ తీసుకోండి. దీనిలో క్యాల్షియం పొటాషియం, మెగ్నీసియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండి, ఎముకలను దృఢంగా చేయడంలో సాయపడ తాయి. పాలిఫినాల్ రక్తంలోని చెడుకొవ్వులనుకరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. వ. ద్రాక్షలోని మెలటోనిన్ ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. దీనిలోని పోషకాలు అల్జీమర్స్‌నీ దరి చేరనీయవు.వ యాంటీఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్, ఎండవల్ల జరిగే నష్టం నుంచి కాపాడతాయి. విటమిన్ సి చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా తయారయ్యేలా చేయడమే కాదు. రోగనిరోధకతనూ అందిస్తుంది. వ కెలోరీలు తక్కువ, నీటి శాతం ఎక్కువ. అధికచ మోతాదులో ఉండే ఫైబర్ బరువు తగ్గించటంలో సాయపడు తుంది. లుటిన్ కళ్ల ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది.

# 'రసబలీ' స్వీట్

ఒడియా ప్రసిద్ధ పిండివంటల్లో 'రసబలీ' మిఠాయి ఒకటి. దీన్నెలా చేయాలంటే.. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో రెండు కప్పుల పాటు పోసి, కాస్త కుంకుమ పువ్వు వేయాలి. సన్న సెగ మీద పాలు సగం అయ్యేవరకూ మరిగించాలి. అందులో అర కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరో పాత్రలో కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరోపాత్రలో కప్పు



తురిమిన పనీర్. చెంచా చొప్పున ఉప్మా రవ్వ, గోధుమ పిండి వేసి బాగా కలిపితే.. మెత్తటి పిండిలా తయారవుతుంది. దాన్ని నిమ్మకాయంత భాగాలుగా చేసి, టిక్కీలుగా ఒత్తుకవోఆలి. సైజు, మందం అన్నీ సమానంగా ఉండేట్లు చేసి, కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటిని టిష్యూ పేపర్ మీదికి తీస్తే.. అదనంగా ఉన్న నూనె పీల్చేసుకుంటాయి. ఈ టిక్కీస్‌ను మరిగించిన పాలలో వేయాలి. అరగంట నానితే సరి. తియ్యటి రసబలీ మిఠాయి సిద్ధమైపోతుంది. సులువైన ఈ స్వీటు సూపర్ టేస్టీగా ఉంటుంది. తిని ఆనందించడమే తరువాయి.




# దూసుకుపోతున్న రెజ్లర్ సెహ్రావత్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ పురుషుల రెజ్లింగ్ విభాగంలో భారత్ దూసుకుపోతోంది. పురుషుల 57 కేజీ ఫ్రీస్టయిల్ విభాగంలో భారత్ రెజ్లర్ అమన్ సెహ్రావత్ సెమీఫైనల్‌కు చేరాడు. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో సెహ్రావత్ అల్బేనియాకు చెందిన జెలీమ్ ఖాన్ అబాకరోవ్‌పై 12’0 తేడాతో విజయం సాధించాడు. గురువారం అర్థరాత్రి దాటిన తర్వాత జరిగే సెమీ ఫైనల్‌లో సెహ్రావత్ జపాన్‌కు చెందిన రె హిగుచితో తలపడనున్నాడు. ఈ బౌట్‌లో సెహ్రావత్ గెలిస్తే భారత్‌కు మరో పతకం ఖాయమవు తుంది. అంతకు ముందు గురువారం మధ్యాహ్నం జరిగిన ప్రీ క్వార్టర్స్ ఫైనల్లో సెహ్రావత్ ఉత్తర మాసదోనియాకు చెందిన వ్లాదిమిర్ ఎగొరొవ్‌పై 10-0 తేడాతో గెలుపుసాధించాడు. ఏకపక్షంగా సాగిన ఈ బౌట్‌లో సెహ్రావత్ ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం చలాయించాడు. ఈ నేపథ్యంలో సాయంత్రం జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో సెహ్రావత్ జొలీఖాన్ అబాకరవ్‌తో తలపడి సెమీస్‌కు చేరాడు.

**లిఫ్టింగ్‌లో తృటిలో చేజారిన కాంస్యం**

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో పతకం తృటిలో చేజారింది. మహిళల 49 కిలోల విభాగంలో బరిలోకి దిగిన భారత్ స్టార్ లిఫ్టర్ మీరాబాయిచాను కిలో తేడాతో కాంస్య పతకాన్ని కోల్పోయింది. ఆద్యాంతం ఆసక్తి కరంగా సాగిన పోరులో మణిపూర్ మణిపూస మీరాబాయి 199 కిలోలతో నాలుగో స్థానంలో నిలిచింది. స్నాచ్‌లో 88 కిలోలు ఎత్తిన మీరా క్లీన్ అండ్ జర్క్‌లో 111 కిలోలతో మొత్తంగా 199 కిలోల బరువును ఎత్తింది. గత టోక్యో ఒలిపిక్స్‌లో రజత పతకంతో మెరిసిన మీరాబాయి ఈ సారి నిరాశ పరిచింది. క్లీన్ అండ్ జర్క్ తొలి ప్రయత్నంలో 111 కిలోలు ఎత్తడంలో విఫమైన మీరా, రెండో ప్రయత్నంలో సఫలమైంది. అయితే మూడో ప్రయత్నంలో 114 కిలోలు ఎత్తడంలో విఫలమై పతక అవకాశాన్ని చేజార్చుకుంది. ఇదే పోటీలో చైనాకు చెందిన డిఫెండింగ్ ఛాంపియన్ హౌ జిహుయి 206 కిలోలు ఎత్తి ఒలింపిక్ రికార్డుతో పసిడి పతకంతో మెరిసింది. రొమేనియాకు చెందిన మిహేల్ వాలెంటీనా 205 కిలోలు, థాయ్‌లాండ్‌కు చెందిన సురోచనా 200 కిలోలు ఎత్తి వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. మొత్తంగా భారత్‌కు మరోమారు నాలుగో స్థానంతో మరో పతకాన్ని కోల్పోయింది.

## పతకంపైనే భారీ ఆశలు

### లిఫ్టర్ మీరాబాయి ఓటమితో కాంస్యం మిస్

### ప్రిక్వార్టర్స్‌లో నిరాశ పరిచిన అంశు మాలిక్


**ప్రికార్వర్టర్స్‌లో అంశు మాలిక్ పరాజయం**

మహిళల 57 కేజీల ప్రిక్వార్టర్ర్స్‌లో అంశు మాలిక్ నిరాశపర్చింది, 2-7 తేడాతో అమెరికాకు చెందిన హెలెన్ లూయిస్ చేతిలో ఓటమి చవిచూసింది. తొలి రౌండ్‌లో అమెరికా రెజ్లర్ రెండు పాయింట్లు సాధించింది. రెండో రౌండ్‌లో ఆమె మరింత జోరు పెంచింది. మాలిక్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వ లేదు. అంశును రెండు సార్లు కిందపడగొట్టి నాలుగు పాయింట్లు సాధించి భారీ ఆధిక్యత సాధించింది. భారత్ రెజ్లర్ చివర్లో రెండు పాయింట్లు రాబట్టినా ఫలితం లేకుండా పోయింది. అయితే హెలెన్ ఫైనల్‌కు చేరితే మాలిక్ రెపిచేజ్ రౌండ్ ద్వారా కాంస్య పతకం కోసం పోరాడేందుకు అవకాశం ఉంది.

# భారత్ రెజ్లర్‌పై మూడేళ్ల నిషేధం



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడినందుకు గాను భారత్ రెజ్లర్ అంతిమ్ పంఘాల్‌పై వేటు పడింది. అంతిమ్‌పై మూడేళ్ల పాటు నిషేధం విధిస్తున్నట్లు భారత్ ఒలింపిక్ సంఘం (ఐఒఎ) ప్రకటించింది. పంగల్‌తో పాటు, ఆమె సహాయక సిబ్బంది మొత్తాన్ని తక్షణమే స్వదేశానికి రావాల్సిందిగా ఆదేశించింది. కాగా భారత్‌కు చెందిన మరో రెజర్లపై చర్యలు తీసుకుంది. అంతిమ్ పంఘాల్‌అక్రిడేషన్‌ను రద్దు చేసింది. రెజ్లర్ అంతిమ్ పంగల్‌తో పాటు, ఆమె బృందాన్ని పారిస్ ఒలింపిక్స్ నుండి వెనక్కిపంపిస్తూ గురువారం నిర్ణయం తీసుకుంది. ఒలింపిక్స్ గేమ్స్ విలేజ్‌లోకి ప్రవేశించేందుకు అంతిమ్ సోదరి భారతీయ రెజ్లింగ్ ఫెడరేషన్ అక్రిడేషన్ వాడినట్లు ఆరోపణలు వచ్చాయి. గేమ్ విజేల్‌లో అంతిమ్ సోదరిని పట్టుకున్న పోలీసులు ఆమెను విచారించిన తదుపరి ఆమెను విడిచిపెట్టారు. ఈ నేపథ్యంలో పంఘాల్‌బృందాన్ని డిపోర్ట్ చేయాలని అధికారులు తేల్చారు. ఈ సంఘటన తర్వాత పంఘాల్‌అక్రిడేషన్‌ను కూడా రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇక 53 కేజీల కేటగిరీలో టర్నీ ప్లేయర్ యోటిజిల్ జెన్‌యప్ చేతిలో 0-10 తేడాతో పంఘాల్‌ఓడి పోయింది క్రమశిక్షణా చర్యల కింద పంగల్‌తో పాటు, ఆమె సపోర్ట్ సిబ్బందిని వెనక్కి పంపాలని భారత్ ఒలింపిక్ సంఘం నిర్ణయం తీసుకుంది. దీనిపై గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా మ్యాచ్ ముగిసిన తర్వాత పంఘాల్‌హోటల్ గదికి వెళ్లింది. అక్కడే కోచ్ భగత్ సింగ్, వికాస్ ఉన్నారు. గేమ్స్ విలేజ్‌కు వెళ్లి తమకు సంబంధించిన వస్తువులను తీసుకురావాలని పంఘాల్‌తన సోదరిని పంపించడం, అక్కడ లోనికి వెళ్లి తిరిగి వచ్చే సమయంలో సెక్యూరిటీ అధికారులకు దొరికిపోయింది.



# నేడు వినేశ్ ఫోగట్.. నాడు సుశీల్ కుమార్



### 2009 ఛాంపియన్‌షిప్‌లోనూ భారత్ రెజ్లర్‌పై అనర్హత వేటు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ పతకాల ఆశకు పెద్ద దెబ్బ తగిలింది. నుండి వినేశ్ ఫోగట్ అనర్హత వేటుతో దూరమైంది. 50 కిలోల మహిళల రెజ్లింగ్ ఫ్రీస్టైల్ ఫైనల్ మ్యాచ్‌కు ముందు ఆమె బరువు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. వినేశ్ స్వర్ణ పతకం కోసం అమెరికాకు చెందిన సారా హిల్డెబ్రాండ్‌తో పోటీ పడాల్సి ఉంది. అయితే ఒక భారతీయ రెజ్లర్ తన బరువు కారణంగా ఎలిమినేట్ కావడం ఇదే మొదటి సారి కాదు. అంతకు ముందుకు 2009 ఆసియన్ ఛాంపియన్‌షిప్‌లో, ఒలింపిక్స్ పతక విజేత భారత రెజ్లర్ సుశీల్ కుమార్ 450 గ్రాముల అధిక బరువు ఉన్నట్లు గుర్తించారు. దీంతో సుశీల్‌పై కఠిన చర్యలు తీసుకున్నారు. 2009లో థాయ్‌లాండ్‌లో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ కోసం భారత్ రెజ్లర్ సుశీల్ కుమార్ 66 కిలోల విభాగంలో 450 గ్రాములు అధిక బరువుతో ఉన్నాడు. దీంతో వెంటనే అతనిపై అనర్హత వేటు పడింది. ఈ వేటు పడిన తర్వాత, రెజ్లర్, అతని ఇద్దరు కోచ్‌లు జస్బీర్ సింగ్, వ్లాదిమిర్ మెస్త్వి రిష్వీలి అధిక బరువుకు వేర్వేరు కారణాలు తెలిపారు. అనంతరం స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ రాహుల్ భట్నాగర్ మాట్లాడుతూ ఇలాంటి ఘటన తొలిసారని, ఇంతటి నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం సహించబోదని హెచ్చరించారు. సుశీల్ తన బరువు తగ్గడానికి స్టీమింగ్ బాత్‌తో పాటు, సాధ్యమైన అవకాశాలను ప్రయత్నించినట్లు తమకు తెలిపాడన్నారు. కానీ వాటితో ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వం క్రీడాకారుల కోసం పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేస్తూ వారికి అత్యుత్తమ సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. వారు తమ పనిని మరింత సీరియస్‌గా తీసుకుంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇక సుశీల్ బరువు పెరగడం వెనుక అతని ఇద్దరు కోచ్‌ల వైపు నుండి కూడా నిర్లక్ష్యం ఉన్నట్లు గుర్తించారు. ఇటువంటి ఉన్నత స్థాయి ఈవెంట్‌లో అంతటి నిర్లక్ష్యం చూపడం సరికాదనే అభిప్రాయం అప్పట్లో వ్యక్తమైంది. ఇక సుశీల్ వివరణలో కూడా జర్వం వచ్చినట్లు తెలిపాడు. తనకు జ్వరం వచ్చిందని, శిక్షణ పొందలేకపోయానని పేర్కొన్నాడు. దీతో కాస్త బరువు పెరిగినట్లు అనర్హత వేటుకు గురైన సుశీల్ కుమార్ వివరణలో తెలిపాడు. ఈ విధంగా బరువు పెరగడంపై అతని ఇద్దరు కోచ్‌లు, సుశీల్ కుమార్ ఇచ్చిన వివరణలకు పొంతన లేకపోవడంతో మరోసారి ఇలా జరిగితే ఇద్దరు కోచ్‌లను బహిష్కరిస్తామని స్టీరింగ్ కమిటీ హెచ్చరించింది. ఈ ఈవెంట్‌కు ముందు సుశీల్ 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో భారత్ తరపున కాంస్య పతకాన్ని సాధించాడు. అలాగే 2012 లండన్ ఒలింపిక్స్‌లో రజత పతకం దక్కించుకున్నాడు.

**రిటైర్మెంట్ ప్రకటించిన వినేశ్ ఫోగాట్**

పారిస్ ఒలింపిక్స్‌లో అనర్హత వేటు పడిన భారత్ స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ తాజాగా రిటైర్మెంట్ ప్రకటించింది. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఆమె ఓ ఎమోషనల్ ట్వీట్తో రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికింది. 'అమ్మా కుస్తీ నాపై గెలిచింది. నేను ఓడిపోయాను క్షమించండి. మీ కల, నాధైర్యం అంతా విచ్ఛిన్నమైంది. ఇంతకు మించి బలం నాకు లేదు. కుస్తీకి వీడ్కోలు 2001-2024. మీ అందరికీ నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను. క్షమించండి' అంటూ ట్వీట్ చేసింది.

# ఆర్‌బిఐ రెపో రేట్లు యధాతథం

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** విశ్లేషకుల అంచనాలకు అను గుణంగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక రేట్లను యధాతథంగా కొనసాగిం చింది. మంగళవారం ప్రారంభమైన పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపో రేటును 6.5శాతం వద్ద కొనసాగి స్తున్నట్లు వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు దీన్ని అలాగే కొనసాగిస్తూ వస్తోంది. అయితే వడ్డీరేట్లలో మార్పు చేయకపోవడం దీంతో తొమ్మిదోసారి. మార్కెట్ అంచ నాలు, ఆర్‌బిఐ విధానాలకు మధ్య సయోధ్య కుదురుతోంది. ఏప్రిల్-మేలో స్థిరంగా ఉన్న ద్రవ్యోల్బణం జూన్‌లో మళ్లీ పెరిగింది. ఆహార పదార్థాల ధరలు పెరగడమే దీనికి కారణం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విస్తరణ అసమతుల్యంగా ఉంది. కొన్ని కేంద్ర బ్యాంకులు ఇంకా కఠిన విధానాలను కొనసాగిస్తున్నాయి. పెరుగుతున్న అప్పులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సవాల్‌గా మారాయి. భారత సేవారంగ కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. బ్యాంకు రుణాల విస్తరణ నేపథ్యంలో ప్రైవేట్ కార్పొరేట్ పెట్టు బడులు ఊపందుకుంటున్నాయి. బ్యాంకులు, కార్పొరేట్ల బ్యాలెన్స్ షీట్లు ఆరోగ్యకరంగా ఉన్నాయి. ప్రభుత్వం మూలధనం వ్యయాలపై దృష్టిసారిస్తోంది. ఈ నేప థ్యంలో పెట్టుబడి అవకాశాలు ఆశాజనకంగా ఉన్నా యి. 2024-25లో వాస్తవ జిడిపి వృద్ధిరేటు అంచనా 7.2శాతం. ఒకటి, రెండు, నాలుగో త్రైమాసికంలో 7.2శాతం, మూడవ త్రైమాసికంలో 7.3శాతంగా ఉండే అవకాశం. నైరుతి రుతుపవనాల వల్ల ఆహార ద్రవ్యోల్బణం దిగొస్తుందని ఆశాభావం. 2024-25లో ద్రవ్యోల్బణం 4.5శాతంగా అంచనా. రెండో త్రైమాసికంలో 4.4శాతం, మూడో త్రైమాసికంలో 4.7శాతం, నాలుగోత్రైమాసికంలో 4.3 శాతంగా ఉండే అవకాశం. భారత కరెన్సీ రూపాయి మారకం విలువ పరిమిత శ్రేణిలోనే కదలాడుతోంది. ఆగస్టురెండు నాటికి భారత విదేశీమారకనిల్వలు 675 బిలియన్ డాలర్ల వద్ద రికార్డు స్థాయికి చేరాయి. రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాలు పెరు గుతున్న నేపథ్యంలో బ్యాంకుల డిపాజిట్లు తగ్గుతున్నా యి. దీంతో బ్యాంకులు క్రెడిట్ డిమాండ్‌ను అందుకోవ డంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కుటుంబాల పొదుపులను ఆకర్షించడంపై బ్యాంకులు దృష్టిసారించా లి. వ్యక్తిగత రుణ వితరణలో గణనీయ వృద్ధి. దీన్ని జాగ్రత్తగా పర్యవేక్షించాల్సి న అవస రం ఉంది.



# ఇక గంటల్లోనే చెక్కు క్లియరెన్స్..


**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** డిజిటల్ యుగంలోనూ బ్యాంకింగ్ సేవల్లో ఏదైనా ఆలస్యం అవుతోందీ అంటే అది చెక్కుల క్లియరెన్సే. ఎవరైనా తమ పేరు మీద చెక్కు ఇస్తే దాన్ని నగదు రూపంలో మార్చుకోవడానికి ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడుతోంది. ఇతర మార్గాల్లో సత్వరమే నగదు లభిస్తున్న ఈ రోజుల్లో చెక్కులు మాత్రం రోజుల గడువు తీసుకుంటున్న వేళ ఆర్‌బిఐ దీనిపై దృష్టిసారించింది. కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ జరిగేలా సంబంధిత ప్రక్రియలో కీకల మార్పును ప్రకటించింది. ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా చెక్కులకు సంబంధించి ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ ప్రకటన చేశారు. చెక్కుల క్లియరెన్స్‌కు ప్రస్తుతం టీప్లస్1 విధానం అమలవుతోందని చెప్పారు. దీన్ని కొన్ని గంటలకు తగ్గించాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ప్రస్తుతం అవలంబిస్తున్న చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (సిటిఎస్) విధానంలో మార్పులు చేయనున్నారు.



బ్యాచ్‌ల వారీగా ప్రాసెసింగ్ కాకుండా, ఇకపై 'ఆన్ రియలైజేషన్ సెటిల్‌మెంట్' విధానాన్ని అవలంబించనున్నట్లు చెప్పారు. బ్యాంకు పని గంటల్లో చెక్కును స్కాన్ చేసి, ప్రజెంట్ చేసి, కొన్ని గంటల్లోనే పాస్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. దీని వల్ల కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ పూర్తవుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలను త్వరలో జారీ చేయనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడించారు. వినియోగదారుల బ్యాంకింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

# యుపిఐ చెల్లింపుల్లో మార్పులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ఆర్‌బిఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన నిర్ణయాల వెల్లడి సందర్భంగా గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం కీలక ప్రకటనలు చేశారు. యుపిఐ లావాదేవీల విషయంలో ముఖ్యమైన ప్రతిపాదనలు వెల్లడించారు. యుపిఐ ద్వారా చేసే పన్ను చెల్లింపుల పరిమితిని పెంచనున్నట్లు దాస్ ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న రూ.లక్షను రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు వెల్లడించారు. ఫలితంగా వ్యక్తిగత ఆదాయపు పన్ను, ఆస్తి పన్ను, ముందస్తు పన్ను చెల్లింపులు చేసే వారు ఒక లావాదేవీలో రూ.5 లక్షల వరకు చెల్లించే అవకాశం ఉంది. యుపిఐ చెల్లింపుల పరిమితిని సవరించడం కొత్తేమీ కాదు. 2023 డిసెంబరులోనే వైద్య ఖర్చులు, విద్యా సంస్థల్లో ఫీజులను యుపిఐ ద్వారా రూ.5 లక్షల వరకు చెల్లించే అవకాశాన్ని కల్పించింది. అంతకుముందు కేపిటల్ మార్కెట్లు, బీమా, విదేశాల నుంచి వచ్చే రెమిటెన్స్‌ల చెల్లింపుల పరిమితిని కూడా రూ.2లక్షలు చేసింది. మరో వైపు ఐపిఒల్లో పెట్టుబడి, రిటైల్ డైరెక్ట్ స్కీముల్లోనూ ఒక్క లావాదేవీకి యుపిఐ ద్వారా రూ.5 లక్షల వరకు చెల్లించే అవకాశం ఇచ్చింది. ఇప్పటి వరకు రూ.లక్షలకు మించి పన్ను చెల్లించాల్సి వచ్చినవారు క్రెడిట్, డెబిట్ కార్డులను వాడేవారు. లేదా బ్యాంకుకు వెళ్లి చేసేవారు. కార్డుల ద్వారా అయితే సివివి, ఎక్స్‌పైరీ తేదీ సహా ఇతర వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. అనంతరం ఒటిపితో ధ్రువీకరించాలి. పైగా కార్డులపై ఉన్న నిబంధనల ప్రకారం కొన్ని రకాల రుసుములు కూడా చెల్లించాల్సి వచ్చేది. యుపిఐ చెల్లింపుల వల్ల అలాంటి ఇబ్బందులేవీ ఉండవు. కేవలం పిన్ ఎంటర్ చేసి పన్ను కట్టేయొచ్చు. యుపిఐలో డెలిగేటెడ్ చెల్లింపుల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. ఈ సదుపాయం వల్ల ఒక వ్యక్తి తన బ్యాంకు ఖాతా నుంచి నిర్దేశిత పరిమితి వరకు యుపిఐ లావాదేవీ చేసేందుకు మరొక వ్యక్తికి అనుమతి ఇవ్వొచ్చు. సెకండరీ యూజర్‌కు యుపిఐకి అనుసంధానించిన బ్యాంకు ఖాతా ఉండాల్సిన అవసరం కూడా లేదు. కుటుంబసభ్యులను దృష్టిలో ఉంచుకొని దీన్ని తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఒకరు తమ బ్యాంకు ఖాతా నుంచి యుపిఐ లావాదేవీ చేసేందుకు మరో కుటుంబసభ్యుడికి అనుమతి ఇచ్చే అవకాశం లభిస్తుంది. దీనిపై కొంత పరిమితి విధిస్తే సరిపోతుంది. ఫలితంగా డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ మరింత విస్తరించే అవకాశం ఉంది.



## డిపాజిట్ల వృద్ధిపై ఫోకస్ పెట్టండి: ఆర్‌బిఐ

**ముంబై, ఆగస్టు 8:** కుటుంబాలు చేసే పొదుపు ప్రత్యామ్నాయ పెట్టుబడి సాధనాల్లోకి వెళ్తున్నాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ తెలిపారు. అవి ఆకర్షణీయంగా కనిపించడమేఅందుకు కారణమని వివరించారు. దీనివల్ల బ్యాంకుల్లో డిపాజిట్లవృద్ధి తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రిటైల్ డిపాజిట్లను ఆకర్షించేందుకు వినూత్న ఉత్పత్తులతో ముందుకు రావాలని బ్యాంకులకు దాస్ సూచిం చారు. లేదంటే డిపాజిట్ల తగ్గుదల వల్ల ద్రవ్యలభ్యత విషయం లో సవాళ్లు ఎదుర్కోవాల్సి రావొచ్చని హెచ్చరించారు. క్రెడిట్ డిమాండ్‌ను అధిగమించేందుకు బ్యాంకుల స్వలనప కాల రిటైల్‌యేతర డిపాజిట్లు, ఇతర సాధనాలపై ఆధారపడుతు న్నాయని దాస్ గుర్తుచేశారు. దీని వల్ల బ్యాంకులు వ్యవస్థాగత ద్రవ్యలభ్యత సవాళ్లను ఎదుర్కొం టాయని హెచ్చరించారు. దీన్ని నివారించేందుకు వినూత్న ఉత్పత్తులు, నాణ్యమైన సర్వీసు ద్వారా కుటుంబాల పొదుపు ఆదాయాన్ని డిపాజిట్లలోకి రాబట్టే ప్రయత్నం చేయాలన్నారు.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.